ప్రజా కలం
Digital Editions
http://prajakalam.com
epaper.prajakalam.com
paperboy.com
www.magzter.com

epaper.prajakalam.in
www.prajakalam.in
PRGI No.TELTEL/2010/33275

# ప్రజా కలం

PRAJA KALAM Telugu Daily తెలుగు దినపత్రిక

ప్రజా కలం
PRAJA KALAM Telugu Daily
Classifieds
&
Public Notice
Advertising
5 Lines Rs.250 only
క్లాసిఫైడ్స్ సంప్రదించండి
9010972526

మంగళవారం | 31-03- 2026 సంపుటి: 16, సంచిక: 356 పేజీలు : 12, వెల : 3/- ◆ ఎడిటర్: కలకొండ రామకృష్ణ ◆



## హర్మూజ్ ఉద్రిక్తత

### ఇరాన్‌కు ట్రంప్ తుది హెచ్చరిక..!

- “తెరవకపోతే నేలమట్టం” అంటూ తీవ్ర వ్యాఖ్యలు
- చమురు రవాణాపై ప్రపంచవ్యాప్తంగా ఆందోళన
- అమెరికా సైనిక చర్యలపై చర్చలు వేగం
- శాంతి చర్చల మధ్య యుద్ధ వాతావరణం
- అంతర్జాతీయ మార్కెట్లలో అస్థిరత పెరుగుదల

వాషింగ్టన్: మధ్యప్రాచ్య ప్రాంతంలో ఉద్రిక్త పరిస్థితులు రోజురోజుకు ముదురుతున్న నేపథ్యంలో, అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇరాన్‌పై మరింత కఠినమైన వైఖరిని ప్రదర్శించారు. ప్రపంచ చమురు రవాణాకు అత్యంత కీలకమైన హర్మూజ్ జలసంధిని వెంటనే తెరవాలని, లేనిపక్షంలో ఇరాన్‌ను “నేలమట్టం చేస్తాం” అంటూ ఘాటైన హెచ్చరిక జారీ చేయడం అంతర్జాతీయంగా సంచలనంగా మారింది. హర్మూజ్ జలసంధి ప్రాధాన్యం దృష్ట్యా ఈ వివాదం మరింత ప్రాముఖ్యత సంతరించుకుంది. ప్రపంచ చమురు సరఫరాలో సుమారు ఐదో వంతు ఈ మార్గం ద్వారానే జరుగుతుండటంతో, ఇరాన్ ఆ మార్గాన్ని నియంత్రించడం గ్లోబల్ ఎకానమీపై తీవ్ర ప్రభావం చూపుతోంది. ఇటీవల నెలకొన్న ఉద్రిక్తతల కారణంగా ఈ మార్గంలో

తరువాయి 2వ పేజీలో...

## కేసీఆర్ వల్లే
# నాకు గుర్తింపు

### రావణుడు లేకపోతే రాముడికి గుర్తింపు లేదు
### శకుని లేకుంటే కృష్ణుడికి గుర్తింపు వచ్చేదా..
### అట్లనే కేసీఆర్ లేకపోతే నాకు ఐడెంటిటీ లేదు : సీఎం రేవంత్

**హైదరాబాద్, మార్చి 30 (ప్రజాకలం) :** రాష్ట్ర రాజకీయాల్లో మరోసారి మాటల మంటలు రేపారు సీఎం రేవంత్ రెడ్డి. సాధారణ చిట్‌చాట్‌గా మొదలైన సంభాషణ, చివరికి ప్రత్యర్థిపై ఘాటైన వ్యంగ్య వ్యాఖ్యలతో ముగిసింది. కేసీఆర్ లేకపోతే తన పనులకు గుర్తింపు వచ్చేది కాదని చెప్పిన సీఎం, రాజకీయాల్లో ప్రత్యర్థి అవసరం ఎంత ముఖ్యమో తనదైన శైలిలో వెల్లడించారు. రామాయణాన్ని ఉదాహరణగా తీసుకుంటూ “రావణుడి చెడు వల్లే రాముడి గొప్పతనం వెలుగులోకి వచ్చింది” అని వ్యాఖ్యానించడం ద్వారా తన మాటలకు మరింత పదును పెట్టారు. ఈ పోలికతో రాజకీయ వర్గాల్లో విభిన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. అంతేకాదు, “కేసీఆర్ ఉండడం వల్లే నాకు గుర్తింపు వచ్చింది” అని చెప్పడం ద్వారా ప్రత్యర్థి పాత్రను అంగీకరించినట్టే కనిపించినా, అదే సమయంలో వ్యంగ్యాన్ని

- “రెస్ట్” వెనుక నిజమేంటి?
- గృహ నిర్బంధం అనుమానంతో సంచలనం
- రాజకీయాల్లో మాటల యుద్ధం.. మళ్లీ వేడి
- ముమ్మాటికి హరీష్ రావు
- కేటీఆర్ ల పనే !




కూడా చొప్పించారు. రాజకీయాల్లో శత్రువు కూడా అవసరమే అన్న సందేశాన్ని స్పష్టంగా ఇచ్చారు. కేసీఆర్ ప్రస్తుతం ప్రజల్లో కనిపించకపో వడంపై స్పందించిన సీఎం, ఆయన విశ్రాంతి తీసుకుంటు న్నారన్న ప్రచారాన్ని ప్రస్తావించారు. అయితే అదే సమయంలో “నా అనుమానం ప్రకారం కేసీఆర్ గృహనిర్బంధంలో ఉండొచ్చు” అని వ్యాఖ్యానించడం సంచలనంగా మారింది.

తరువాయి 2వ పేజీలో...


## ముఖ్యమంత్రి ఆలోచన
# అమోఘం

- మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్
- వృద్ధ తల్లిదండ్రుల సంరక్షణ చట్టబద్ధత బిల్లు ఆమోదం పొందడం పట్ల మంత్రిగా గర్విస్తున్న
- బిల్లు ఆమోదం దేశంలోనే ఒక గొప్ప ప్రయత్నమన్న సీనియర్ సిటిజన్స్ నాయకులు



ఎండపల్లి, ధర్మపురి మార్చి 30 : ( ప్రజా కలం ప్రతినిధి ) వృద్ధ తల్లిదండ్రుల సంరక్షణను చట్టబద్ధం చేస్తూ ఉద్యోగుల జీతాల నుంచే పోషణ ఖర్చు కట్ చేసే బిల్లును రాష్ట్ర ప్రభుత్వం అమలు దిశగా తీసుకెళ్లడం విశేష స్పందన తెచ్చుకుంది. ముఖ్య మంత్రి దూరదృష్టి నిర్ణయం పై సీనియర్ సిటిజన్స్ సంఘాలు ప్రశంసల వర్షం కురిపించాయి.వృద్ధ తల్లిదండ్రుల సంక్షేమాన్ని కాపాడే దిశగా రాష్ట్ర ప్రభుత్వం

తరువాయి 2వ పేజీలో...



## సహజీవన జంటలకు
# కుటుంబ హోదా

### - కేంద్రం కీలక నిర్ణయం

న్యూఢిల్లీ: దేశవ్యాప్తంగా ఏప్రిల్ 1 నుంచి జనగణన- 2047 ప్రక్రియ ప్రారంభం కానుంది. మొదటి దశలో భాగంగా ఇళ్ల గణన చేపట్టనున్నారు. జనగణన ప్రక్రియ నిబంధనల్లో కేంద్రం ప్రభుత్వం కీలక మార్పులు చేసింది. సహజీవన జంటలకు కేంద్రం కుటుంబ హోదా ఇవ్వనుంది. చాలా కాలంగా కలిసి ఉంటున్న వారికి ఇకపై ఒకే కుటుంబంగా గుర్తించాలని నిర్ణయం తీసుకుంది. మొబైల్ యాప్ ద్వారా అధికారులు ఇంటింటికీ వెళ్లి ఇళ్ల వివరాలు సేకరించనున్నారు. తొలిసారిగా స్వయంగా వివరాల నమోదుకు అవకాశం కల్పించారు. రిజిస్ట్రార్ జనరల్ ఆఫ్ ఇండియా 33 ప్రశ్నలతో ప్రశ్నావళిని తయారు చేసింది. జనగణన ప్రక్రియ వివరాలను రిజిస్ట్రార్ జనరల్ మృత్యుంజయ్ కుమార్ నారాయణ్ వెల్లడించారు. ఏప్రిల్ 16 నుంచి నెలరోజుల్లో ఏపీలో గృహ గణన పూర్తి చేయాలని రిజిస్ట్రార్ జనరల్ వెల్లడించారు. గృహ గణన సమయంలో 33 అంశాలపై

తరువాయి 2వ పేజీలో...

# భూ కబ్జా గేమ్!

### వట్టినాగులపల్లి భూములపై భారీ వివాదం




- మంత్రి పొంగులేటి, కుమారుడిపై కేటీఆర్ ఆరోపణలు
- కోట్ల విలువైన భూములపై కబ్జా యత్నాలంటూ విమర్శలు
- కోర్టు తీర్పులను పట్టించుకోకుండా అక్రమాలంటూ ఆరోపణ
- గవర్నర్‌కు ఆధారాలతో బీఆర్ఎస్ ఫిర్యాదు!
- ప్రశ్నిస్తే అణచివేతలు, సస్పెన్షన్లంటూ మండిపాటు

**హైదరాబాద్, మార్చి 30 (ప్రజాకలం) :** రాష్ట్రంలో భూ దందా, మైనింగ్ అక్రమాలపై రాజకీయ వేడి మరింత పెరిగింది. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర ఆరోపణలు చేస్తూ సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి లక్ష్యంగా విమర్శలు గుప్పించారు. వట్టినాగులపల్లి గ్రామంలో గత 60 సంవత్సరాలుగా సతీష్ షా కుటుంబం నివసిస్తున్న భూములపై, ప్రాంతం అభివృద్ధి చెందడంతో కోట్ల రూపాయల విలువ పెరిగిం దని, ఆ భూములపై మంత్రి పొంగులేటి, ఆయన కుమారుడు హర్ష కన్నేశారని కేటీఆర్ ఆరోపించారు. ఇది కేవలం ఒక ఉదాహరణ మాత్రమేనని, రాష్ట్రవ్యాప్తంగా అక్రమ భూదందాలు కొనసాగుతున్నాయని తెలిపారు. రేవంత్ రెడ్డి, పొంగులేటి మధ్య అక్రమ వ్యాపారాల కారణంగానే ఈ చర్యలు జరుగుతున్నాయని విమర్శించిన కేటీఆర్, కోటి ఎకరాల నిషేధిత భూముల విషయంలో కూడా కోర్టు

తరువాయి 2వ పేజీలో...

## కలం కౌంటర్



## నేలకొండపల్లి బౌద్ధ స్తూపం అభివృద్ధికి
# కేంద్రం దృష్టి సారించాలి



- జాతీయ బౌద్ధ పర్యాటక సర్క్యూట్ లో ఈ ప్రాంతాన్ని చేర్చాలి
- లోక్‌సభలో 377 నిబంధన ద్వారా ప్రస్తావించిన ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి


ఖమ్మం మార్చి 30(ప్రజా కలం న్యూస్ ) నేలకొండపల్లి మండల కేంద్రంలోని బౌద్ధ స్తూపాన్ని అభివృద్ధి చేసి, జాతీయ బౌద్ధ పర్యాటక సర్క్యూట్ లో చేర్చాలని కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చారు ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి. సోమవారం లోక్‌సభలో 377 నిబంధన కింద ఈ అంశాన్ని ప్రస్తావిస్తూ, ఈ ప్రాచీన వారసత్వ కట్టడాన్ని

తరువాయి 2వ పేజీలో...

## విజయశాంతి ఆగ్రహం!

### శాసనమండలిలో ప్రభుత్వంపై నిలదీత

### ప్రజా సమస్యలపై గళమెత్తిన కాంగ్రెస్ ఎమ్మెల్సీ



- ఉద్యమకారులను గుర్తించాలని డిమాండ్
- పాలనలో పారదర్శకత కోరిన విజయశాంతి
- రాజకీయ నేతల వైఖరిపై ఆగ్రహం
- 250 గజాల ఇళ్ల స్థలాలు ఎక్కడ?
- సభలో హాట్ కామెంట్స్‌తో చర్చ

# కేసీఆర్ వల్లే నాకు గుర్తింపు

మొదటి పేజీ తరువాయి...

ఈ వ్యాఖ్యలతో రాష్ట్ర రాజకీయాల్లో మళ్లీ చర్చలు ముదిరాయి. ఒకవైపు వ్యంగ్యం, మరోవైపు విమర్శలు, ఇలా రెండు కోణాల్లోనూ సీఎం మాటలు ప్రభావం చూపిస్తున్నాయి. ఇక ఈ వ్యాఖ్యలకు ప్రత్యర్థి శిబిరం నుంచి ఎలా స్పందన వస్తుందో అన్నదే ఇప్పుడు ఆసక్తికరంగా మారింది.

**ఇక కల్తీ మాఫియా ఖేల్ ఖతం..**

తెలంగాణలో ఆహార కల్తీని అరికట్టేందుకు, కల్తీ మాఫియాకు అడ్డుకట్ట వేసేందుకు ఈగల్ , హైడ్రా తరహాలో ఒక అత్యాధునిక అత్యంత కఠినమైన వ్యవస్థను తీసుకురానున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఇవాళ మీడియాతో జరిపిన చిట్‌చాట్‌లో ఆయన ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. దేశంలోని వివిధ రాష్ట్రాల్లో అమలులో ఉన్న ఆహార భద్రతా చట్టాలను, వ్యవస్థలను క్షుణ్ణంగా అధ్యయనం చేస్తున్నామని సీఎం తెలిపారు. అధ్యయనం అనంతరం, పకడ్బందీ వ్యవస్థను ఏర్పాటు చేసి, ప్రజా ఆరోగ్యంతో చెలగాటమాడే కల్తీ మాఫియాకు గట్టి బుద్ధి చెబుతామని హెచ్చరించారు. ఈగల్, హైడ్రా తరహాలోనే ఈ కొత్త వ్యవస్థకు కూడా విస్తృత అధికారాలు సాంకేతిక పరిజ్ఞానాన్ని కల్పించనున్నట్లు సమాచారం.రైతుల సమస్యలపైనా సీఎం స్పందించారు. పంటలకు ధర నిర్ణయించే అవకాశం రైతులకు లేకపోవడం దురదృష్టకరమని ఆయన అన్నారు. రైతుల అవసరాలను ఆసరగా చేసుకుని దళారులు దోపిడీ చేస్తున్నారని సీఎం మండిపడ్డారు. ఈ దళారీ వ్యవస్థకు చరమగీతం పాడి, రైతులకు సరైన న్యాయం చేసేందుకే తాము కనీస మద్దతు ధర చట్టాన్ని తీసుకువచ్చామని గుర్తు చేశారు. ఈ చట్టం రైతు హక్కులను కాపాడుతుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు.నిత్యావసర వస్తువులను అక్రమంగా నిల్వ ఉంచడంపై కూడా సీఎం రేవంత్ రెడ్డి తీవ్రంగా స్పందించారు. నిత్యావసరాలను అక్రమంగా నిల్వ ఉంచడం హత్యానేరం కంటే పెద్ద నేరమని ఆయన వ్యాఖ్యానించారు. అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని, సామాన్య ప్రజలకు ఇబ్బంది కలిగించే అక్రమ నిల్వదారులను వదిలిపెట్టబోమని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

**సన్నబియ్యం పథకం అందుకే..**

అసెంబ్లీ వేదికగా సన్నబియ్యం పథకం ప్రస్థానాన్ని, దాని విజయాలను వివరిస్తూ సీఎం రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. గతంలో విజయభాస్కర్ రెడ్డి హయాంలో ప్రారంభమై, ఎన్టీఆర్ కాలంలో విస్తృతంగా ప్రజల్లోకి వెళ్లిన కిలో బియ్యం పథకం దశాబ్దాలుగా దొడ్డు బియ్యం పంపిణీతోనే కొనసాగిందని ఆయన గుర్తు చేశారు. అయితే, ఆ బియ్యాన్ని ప్రజలు తినలేకపోవడం వల్ల అవి మాఫియా చేతుల్లోకి వెళ్తున్నాయని గ్రహించి, పేదలకు నాణ్యమైన ఆహారం అందించాలనే లక్ష్యంతో తమ ప్రభుత్వం 'సన్నబియ్యం' పథకాన్ని ప్రారంభించిందని తెలిపారు.

ఇందుకోసం రైతులకు క్వింటాకు రూ.500 బోనస్ ఇచ్చి సన్నవడ్ల సాగును ప్రోత్సహించామని, తద్వారా రాష్ట్రంలోని 86 శాతం మంది ప్రజలకు సుమారు 3.39 కోట్లు మందికి లబ్ధి చేకూరుతోందని వెల్లడించారు. ఈ పథకం పంపిణీ నేటితో ఏడాది పూర్తి చేసుకున్న సందర్భాన్ని పురస్కరించుకుని, బ్లాక్ మార్కెట్ మాఫియాకు అడ్డుకట్ట పడిందని హర్షం వ్యక్తం చేశారు.

భవిష్యత్తులో విద్యార్థులకు పౌష్టికాహారం అందించడమే తమ తదుపరి లక్ష్యమని, అందుకే రైతులకు పంట మార్పిడి, వాణిజ్య పంటలపై అవగాహన కల్పిస్తూ వారిని ఆర్థికంగా బలోపేతం చేస్తామని సీఎం స్పష్టం చేశారు.

**వరి ఒక్కటే కాదు. ఇతర పంటలను ప్రోత్సహిస్తున్నాం**

ఎక్కడైనా ఉత్పత్తిదారుడే వస్తువు ధరను నిర్ణయిస్తారు. కానీ ఒక రైతు పండించిన పంటకు మాత్రం ఆ అవకాశం లేదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. సోమవారం అయన మీడియాతో మాట్లాడారు.

సీఎం మాట్లాడుతూ రైతుల అవసరాలను ఆసరాగా చేసుకుని దళారులు దోపిడీకి పాల్పడుతున్నారు. రైతుల హక్కులను కాపాడేందుకు దేశంలో కాంగ్రెస్ పార్టీ కనీస మద్దతు ధర చట్టం తెచ్చింది. నిత్యావసరాలను అక్రమంగా నిల్వ ఉంచడం హత్యానేరం కంటే ఎక్కువ. ప్రజల ఆకలిని సొమ్ము చేసుకునే వాళ్ళను నియంత్రించడానికి ఆనాడు కాంగ్రెస్ పకడ్బందీ చట్టం తీసుకొచ్చింది . రూపాయి కిలో బియ్యం పథకం విజయభాస్కర్ రెడ్డి హయాంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రారంభించింది. కాకపోతే అది అంతగా ప్రజల్లోకి వెళ్లలేదు. ఆ తరువాత ఎన్టీరామారావు ఈ పథకాన్ని ముందుకు తీసుకెళ్లారు . అది విస్తృతంగా ప్రజల్లోకి వెళ్లింది. రేషన్ బియ్యం పంపిణీపై ప్రజల్లో మంచి స్పందన వచ్చింది. నలభై ఏళ్లుగా ఇదే పథకం కొనసాగుతోంది.. ఆనాటి నుంచి దొడ్డు బియ్యమే ఇస్తూ వచ్చారు. దొడ్డు బియ్యం తినేవారు లేక ఆ బియ్యాన్ని సన్నబియ్యంగా మార్చే మాఫియా పెరిగిపోయింది. దొడ్డు బియ్యం ఇవ్వడం ప్రభుత్వానికి ఖర్చు తప్ప, పేదలకు ఉపయోగపడటం లేదని గ్రహించాం. అందుకే పేదలకు తినగలిగే సన్న బియ్యం ఇవ్వాలని నిర్ణయించి సన్నబియ్యం పథకం ప్రారంభించాం. ఇందుకోసం రైతులకు క్వింటాకు రూ.500 బోనస్ అందించి సన్నవడ్లు పండించాలని ప్రోత్సహించాం. 3 కోట్ల 39 లక్షలు అంటే 86 శాతం తెలంగాణ ప్రజలు సన్నబియ్యం పథకం ద్వారా లబ్ధి పొందుతున్నారు. భవిష్యత్ లో ఇది 90 శాతం కూడా కావచ్చు. అడిగిన ప్రతి వారికి రేషన్ కార్డు అందించామని అన్నారు.

రైతులకు లాభం చేకూర్చడమే కాదు.. పేదల ఆకలి తీరుస్తున్నాం. సన్నబియ్యం పంపిణీతో బ్లాక్ మార్కెట్ మాఫియా తగ్గింది. పౌరసరఫరాల మంత్రి, శాఖ సిబ్బంది నిరంతర పర్యవేక్షణతోనే ఇది సాధ్యమైంది. నేటితో సన్నబియ్యం పంపిణీకి ఏడాది పూర్తయింది. మా నెక్స్ట్ టార్గెట్ విద్యార్థులకు నాణ్యమైన విద్య, పౌష్టిక ఆహారం అందించడం. అందుకే వరి ఒక్కటే కాదు. ఇతర పంటలను ప్రోత్సహిస్తున్నాం. వాణిజ్య పంటల వైపు రైతులను ప్రోత్సహిస్తున్నాం. పంట మార్పిడి విధానంపై రైతులకు అవగాహన కల్పించాలని అన్నారు.

# భూ కబ్జా గేమ్!

మొదటి పేజీ తరువాయి...

తీర్పులను పట్టించుకోకుండా అక్రమాలు కొనసాగుతున్నాయని అన్నారు. ఈ అంశాల న్నింటినీ ప్రజల ముందుకు తీసుకువస్తామని స్పష్టం చేశారు. ఇక వందల కోట్ల ప్రజా సంపదను కాంగ్రెస్ నాయకులు కొల్లగొడుతున్నారంటూ ఆధారాలతో సహా గవర్నర్‌కు బీఆర్ఎస్ శాసనసభా పక్షం ఫిర్యాదు చేసినట్లు వెల్లడించారు. మంత్రి పొంగులేటి కుమారుడిపై భూకబ్జా కేసు నమోదు చేసిన పోలీస్ ఇన్‌స్పెక్టర్‌ను బదిలీ చేయడం, అక్రమ మైనింగ్‌పై అసెంబ్లీలో ప్రశ్నించిన బీఆర్ఎస్ సభ్యులను సస్పెండ్ చేయడం వంటి ఘటనలను కూడా ఆయన ప్రస్తావించారు. ప్రశ్నిస్తే అణచివేతలు, అవినీతి బయటపెడితే నిర్బంధాలు జరుగుతున్నాయంటూ కేటీఆర్ మండిపడ్డారు. రైట్ టూ ఇన్ఫర్మేషన్‌ను "రూట్ టూ ఇన్‌కం"గా మార్చుకున్నారని సీఎం రేవంత్ రెడ్డిపై విమర్శలు చేశారు.రాబోయే రెండేళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం వస్తుందని, కాంగ్రెస్ నాయకుల అక్రమాలకు సహకరించిన అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రాష్ట్రంలో అవినీతి, అరాచక పాలన కొనసాగుతోందని ఆరోపిస్తూ రాజకీయంగా తీవ్ర విమర్శలు చేశారు.

# విజయశాంతి ఆగ్రహాం!

## శాసనమండలిలో ప్రభుత్వంపై నిలదీత



### ప్రజా సమస్యలపై గళమెత్తిన కాంగ్రెస్ ఎమ్మెల్సీ

- ఉద్యమకారులను గుర్తించాలని డిమాండ్
- పాలనలో పారదర్శకత కోరిన విజయశాంతి
- రాజకీయ నేతల వైఖరిపై ఆగ్రహం
- 250 గజాల ఇళ్ల స్థలాలు ఎక్కడ?
- సభలో హాట్ కామెంట్స్‌తో చర్చ

**హైదరాబాద్, మార్చి 30 (ప్రజాకలం) :** తెలంగాణ శాసనమండలిలో కాంగ్రెస్ ఎమ్మెల్సీ విజయశాంతి చేసిన వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి. సభలో మాట్లాడిన ఆమె, ప్రభుత్వ పనితీరుపై తీవ్ర విమర్శలు గుప్పిస్తూ ప్రజా సమస్యలను ప్రస్తావించారు. ఉద్యమకారులు లేకపోతే మంత్రులు, ముఖ్యమంత్రులు ఉండేవారా ఘాటుగా ప్రశ్నించారు. ప్రస్తుత పరిస్థితుల్లో ప్రజల సమస్యలు పక్కనపడి రాజకీయ విమర్శలకే ప్రాధాన్యం పెరుగుతోందని విజయశాంతి మండిపడ్డారు. ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను గుర్తించి వాటి పరిష్కారానికి ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని ఆమె డిమాండ్ చేశారు. ప్రజల పట్ల బాధ్యతతో వ్యవహరించాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. అదే సమయంలో తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలక పాత్ర పోషించిన ఉద్యమకారులను గుర్తించడం అత్యవసరమని ఆమె సభ దృష్టికి తీసుకువచ్చారు. వారి త్యాగాలను గౌరవించి, సముచిత గుర్తింపు ఇవ్వడం ప్రభుత్వ బాధ్యత అని పేర్కొన్నారు. ఉద్యమ స్ఫూర్తిని నిలబెట్టాలంటే ఉద్యమకారులకు ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు. ఇక పాలనలో పారదర్శకత, జవాబుదారీతనం అవసరమని విజయశాంతి స్పష్టం చేశారు. ప్రభుత్వంపై వస్తున్న ఆరోపణలపై స్పష్టత ఇవ్వాలని, ప్రజల్లో నమ్మకం పెంచే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. రాజకీయ నేతలు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఆమె పేర్కొన్నారు. ప్రజల తరఫున ప్రశ్నించడం తమ కర్తవ్యమని, అవసరమైతే మరింత గట్టిగా స్వరం వినిపిస్తామని విజయశాంతి హెచ్చరించారు. మొత్తం మీద ఆమె వ్యాఖ్యలు శాసనమండలిలో చర్చకు దారితీయగా, రాష్ట్ర రాజకీయాల్లో మరింత వేడి పెరిగే సూచనలు కనిపిస్తున్నాయి.

# సహజీవన జంటలకు కుటుంబ హోదా

మొదటి పేజీ తరువాయి...

వివరాలు నమోదు చేశారు. రెండో దశలో జనగణన వివరాలు నమోదు చేయాలని పేర్కొన్నారు. రెండో దశలోనే కులగణనతో కలిపి జనగణన చేపట్టాలని మృత్యుంజయ్ కుమార్ తెలిపారు. తొలిదశ గణన కోసం 19 భాషల్లో ప్రశ్నావళి రూపొందించామన్నారు. జనగణన ప్రక్రియలో సిబ్బందికి దేశవ్యాప్తంగా శిక్షణ కొనసాగుతోందన్నారు. ఈ సారి జనగణన అంతా డిజిటల్ రూపంలో ఉంటుందని పేర్కొన్నారు. ఇందుకోసం ప్రత్యేక మొబైల్ యాప్ రూపొందించామని వెల్లడించారు. పౌరులు మొబైల్ యాప్ లో స్వయంగా వివరాలు నమోదు చేసే అవకాశం కల్పించామని పేర్కొన్నారు. మొబైల్ టాప్ 16 భాషల్లో అందుబాటులో ఉంటుందన్నారు. నమోదు చేసే సిబ్బంది తమ సొంత మొబైల్ వాడుకోవాల్సిఉంటుందని వివరించారు. ఆఫ్‌లైన్ కూడా వివరాల నమోదు చేసేలా టాప్ రూపకల్పన చేశామని స్పష్టం చేశారు. స్వయంగా వివరాల నమోదుకు ప్రత్యేక పోర్టల్ అందుబాటులోకి తీసుకొచ్చామని రిజిస్ట్రార్ జనరల్ వెల్లడించారు. మొబైల్ నెంబర్ ద్వారా ఐటీ వస్తుంది.. దాని ద్వారా వివరాలు నమోదు చేసుకోవచ్చున్నారు. డేటా లీక్ అవ్వగుండా అన్ని జాగ్రత్తలు తీసుకున్నామని ఆయన తెలిపారు.

# హార్మ్యూజ్ ఉద్రిక్తత

మొదటి పేజీ తరువాయి...

నౌకాయానానికి ఆటంకాలు ఏర్పడుతున్నాయనే నివేదికలు రావడం ఆందోళనకు గురిచేస్తోంది. ఈ పరిణామాల మధ్య ట్రంప్ చేసిన వ్యాఖ్యలు పరిస్థితిని మరింత ఉద్రిక్తం చేశాయి. ఇరాన్ తక్షణమే తన వైఖరిని మార్చి జలసంధిని తెరవకపోతే, అమెరికా కఠినమైన సైనిక చర్యలకు దిగుతుందని ఆయన హెచ్చరించారు. ముఖ్యంగా ఇరాన్‌లోని చమురు ఉత్పత్తి కేంద్రాలు, పోర్టులు, వ్యూహాత్మక మౌలిక వసతులు లక్ష్యంగా మారవచ్చని సంకేతాలు ఇచ్చారు. అయితే మరోవైపు అమెరికా–ఇరాన్ మధ్య పరోక్ష చర్చలు కొనసాగుతున్నాయని సమాచారం. ఈ చర్చల ద్వారా సమస్యకు శాంతియుత పరిష్కారం కనుగొనే ప్రయత్నాలు జరుగుతున్నప్పటికీ, ఇరువైపులా పరస్పర ఆరోపణలు కొనసాగుతూనే ఉన్నాయి. ఇరాన్ ప్రభుత్వం అమెరికా బెదిరింపులను ఖండిస్తూ, తమ సార్వభౌమాధికారాన్ని కాపాడుకుంటామని స్పష్టం చేసింది. ఇదిలా ఉంటే, ఈ ఉద్రిక్త పరిస్థితుల ప్రభావం ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై స్పష్టంగా కనిపిస్తోంది. అంతర్జాతీయ మార్కెట్లలో చమురు ధరలు పెరుగుతూ ఉండటంతో అనేక దేశాలు ఇంధన వ్యయ భారం ఎదుర్కొంటున్నాయి. సరఫరా అంతరాయం ఏర్పడే అవకాశంతో దిగుమతులపై ఆధారపడే దేశాలు ప్రత్యేక ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. అంతేకాకుండా, అమెరికా ఈ ప్రాంతంలో తన సైనిక ఉనికిని పెంచే దిశగా అడుగులు వేస్తోందన్న వార్తలు కూడా వెలువడుతున్నాయి. యుద్ధ నౌకలు, విమాన వాహక నౌకలను సమీప ప్రాంతాలకు తరలించే అవకాశాలపై చర్చలు జరుగుతున్నాయి. దీనితో ప్రాంతీయ భద్రతా పరిస్థితులు మరింత సంక్లిష్టంగా మారుతున్నాయి. ప్రస్తుతం ఒకవైపు శాంతి చర్చలు కొనసాగుతుండగా, మరోవైపు యుద్ధ హెచ్చరికలు వినిపించడం వల్ల పరిస్థితి అత్యంత సున్నితంగా మారింది.

చిన్న తప్పిదం కూడా పెద్ద సంఘర్షణకు దారితీసే ప్రమాదం ఉందని అంతర్జాతీయ నిపుణులు హెచ్చరిస్తున్నారు. మొత్తంగా, హార్మ్యూజ్ జలసంధి వివాదం కేవలం ప్రాంతీయ సమస్యగానే కాకుండా ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక, భద్రతా రంగాలపై ప్రభావం చూపే అంశంగా మారింది. ఈ ఉద్రిక్తతలు ఎటువైపు మలుపుతిప్పుతాయో అన్నదే ఇప్పుడు ప్రపంచ దేశాల దృష్టి ఆకర్షిస్తోంది.

## నేలకొండపల్లి బౌద్ధ స్తూపం అభివృద్ధికి

# కేంద్రం దృష్టి సారించాలి

మొదటి పేజీ తరువాయి...

సంరక్షించేందుకు తక్షణ చర్యలు అవసరమని ఆయన పేర్కొన్నారు.

**చారిత్రక ప్రాముఖ్యత ఉన్న స్తూపం**

నేలకొండవల్లి బౌద్ధ స్తూపం దక్షిణ భారతదేశంలో ముఖ్యమైన బౌద్ధ వారసత్వ క్షేత్రంగా నిలిచింది. శాతవాహన, ఇక్ష్వాకు రాజవంశాల కాలంలో (క్రీ.శ. 3–4 శతాబ్దాలు) ఇది వికాసం సాధించినట్లు పురావస్తు పరిశోధనలు తెలియజేస్తున్నాయి. తవ్వకాలలో మహాస్తూపాలు, విహారాలు, ఇటుక నిర్మాణాలు, బుద్ధ విగ్రహాలు, రోమన్–భారతీయ నాణేలు వెలుగులోకి రావడం దీని ప్రాధాన్యతను మరింత స్పష్టంచేస్తోంది.

**సదుపాయాల కల్పన అవసరం**

ఇంత ప్రాముఖ్యత ఉన్నప్పటికీ ఈ స్థలం ఇప్పటికీ నిర్లక్ష్యానికి గురవుతోందని ఎంపీ ఆవేదన వ్యక్తం చేశారు. సరైన రహదారులు, సూచిక బోర్డులు, పారిశుధ్యం, భద్రత వంటి మౌలిక సదుపాయాలు లేవని, సంరక్షణ లోపంతో నిర్మాణాలు దెబ్బతింటున్నాయని కూడా సూచించారు. జాతీయ బౌద్ధ పర్యాటక వలయంలో నేలకొండపల్లిని చేర్చాలి

పురావస్తు సర్వే ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో సమగ్ర సంరక్షణ చేపట్టాలని, స్థలంలో మ్యూజియం మరియు ఇంటర్‌ప్రిటేషన్ సెంటర్ ఏర్పాటు చేయాలని కేంద్రాన్ని కోరారు. అలాగే జాతీయ బౌద్ధ పర్యాటక వలయంలో నేలకొండవల్లిని చేర్చితే దేశ, విదేశీ పర్యాటకులను ఆకర్షించడంతో పాటు స్థానికంగా ఉపాధి అవకాశాలు పెరుగుతాయని అభిప్రాయపడ్డారు.

ఈ వారసత్వ కట్టడాన్ని పరిరక్షిస్తూ, తెలంగాణలో సాంస్కృతిక పర్యాటకాన్ని అభివృద్ధి చేయడానికి తక్షణ చర్యలు తీసుకోవాలని ఆయన కేంద్రాన్ని విజ్ఞప్తి చేశారు.

# ముఖ్యమంత్రి ఆలోచన అమోఘం

మొదటి పేజీ తరువాయి...

తీసుకున్న నిర్ణయం చారిత్రాత్మక మని సీనియర్ సిటిజన్స్ సంఘా లు అభివర్ణించాయి. ఉద్యోగ స్తులు తమ తల్లిదండ్రుల బాధ్య తలను విస్మరిస్తే వారి జీతాల లో 15 శాతం వరకు కోత విధించే బిల్లును శాసనసభ లో ప్రవేశపెట్టి అనంతరం మండలి లోనూ ఆమోదం పొందేలా చర్యలు తీసుకోవడం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచనను అంకిత భావాన్ని గురించి సీనియర్ సిటిజన్ల లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి వెల కట్టలేనిదని అభివర్ణించారు ఈ సందర్భంగా షెడ్యూల్డ్ కులాలు, గిరిజన సంక్షేమం, వయోవృద్ధుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ వృద్ధుల సంక్షేమానికి ఇంత గొప్ప చట్టాన్ని తీసుకురావడం పట్ల తాను సీనియర్ సిటిజన్స్ మంత్రిగా గర్విస్తున్నానని ఆయన పేర్కొన్నారు. కుటుంబ విలు వలను కాపాడే దిశగా ఇది ఒక సంచలనాత్మక అడుగని మంత్రి తెలిపారు. సోమవారం అసెంబ్లీ లో ఈ బిల్లుకు చట్టబద్ధత లభించిన నేపథ్యంలో వివిధ సీనియర్ సిటిజన్స్ సంఘాల ప్రతినిధులు మంత్రిని కలిసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ చరిత్రలోనే అరుదైన ఆలోచనగా ఈ నిర్ణయాన్ని కొనియాడారు. వృద్ధ తల్లిదండ్రుల సమస్యలను లోతుగా అర్థం చేసుకుని వాటికి శాశ్వత పరి ష్కారం చూపేలా ముఖ్యమంత్రి తీసుకున్న ఈ నిర్ణయం ఆదర్శ ప్రాయమని మంత్రి అడ్లూరి పేర్కొన్నారు. ముఖ్యంగా వృద్ధులు ఎదుర్కొంటున్న నిర్లక్ష్యం, ఆర్థిక ఇబ్బందులు, ఒంటరితనం వంటి సమస్యలకు ఈ చట్టం సమగ్ర పరిష్కారంగా నిలుస్తుందని వారు అభిప్రాయపడ్డారు. పిల్లల పై నైతిక బాధ్యతతో పాటు చట్టబద్ధ బాధ్యతను కూడా నిర్దేశించడం ద్వారా కుటుంబ వ్యవస్థ మరింత బలపడుతుందని ఆయన అన్నారు. ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లా డుతూ ఈ బిల్లును సమర్థంగా ముందుకు తీసుకెళ్లడం లో అధి కారులు కీలక పాత్ర పోషించారని అలాగే సీనియర్ సిటిజన్స్ కూడా ఈ బిల్లు అమలు విషయం లో పూర్తి సహకారం అందించాలని కోరారు.

వృద్ధుల సంక్షేమం పై సీఎం రేవంత్ రెడ్డి గా ఆయన చూపుతున్న కట్టుబాటు అభినందనీయమని మంత్రి కొనియాడారు. ఈ బిల్లుకు గవర్నర్ ఆమోదం పొందిన తర్వాత చట్టరూపం దాల్చ నుందని మంత్రి తెలిపారు. అనంతరం వయోవృద్ధుల ఆధ్వర్యం లో రవీంద్రభారతి లో ముఖ్యమంత్రికి ఘన సన్మానం నిర్వహించాలని సీనియర్ సిటిజన్స్ ప్రతినిధులు ప్రతి పాదించగా, మంత్రి స్వాగతించారు. ఈ సందర్భంగా ఆల్ ఇండియా సీనియర్ సిటిజన్స్ కాన్ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు వి రామచంద్రయ్య, ఆర్గనైజేషన్ సెక్రటరీ, ఐఆర్ఎస్ రిటైర్డ్ అధికారి డి పార్థసారథి, సీనియర్ సిటిజన్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు తదితరులు మంత్రిని శాలువా తో సత్కరించారు. వృద్ధుల సమస్య లను ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారం సాధించడంలో ఇది ఒక మైలురాయిగా నిలుస్తుందని వారు పేర్కొన్నారు. అలాగే మహిళా, శిశు సంక్షేమం, సీనియర్ సిటిజన్స్ విభాగాల కార్యదర్శి అనితా రామచంద్రన్, డైరెక్టర్ శైలజల సేవలను మంత్రి ప్రత్యేకంగా అభినందించారు. ఈ చట్టం అమలులోకి వస్తే వృద్ధ తల్లిదండ్రులు గౌరవంతో, భద్రత తో జీవించే అవకాశం కలుగు తుందని కుటుంబ బంధాలు మరింత బలపడతాయని సీనియర్ సిటిజన్స్ సంఘాలు విశ్వాసం వ్యక్తం చేశాయి. ప్రభుత్వానికి తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని వారు స్పష్టం చేశారు. వృద్ధుల సంక్షేమాన్ని కేంద్రంగా చేసుకుని తీసుకున్న ఈ నిర్ణయం మార్గదర్శకంగా నిలుస్తుందని సీనియర్ సిటిజన్స్ అభిప్రాయం వ్యక్తం చేశారు. వృద్ధ తల్లిదండ్రుల సంరక్షణ చట్టబద్ధత బిల్లు ఆమోదం పొందడం పట్ల తెలంగాణ రాష్ట్రానికే కాకుండా దేశానికి మార్గదర్శకంగా నిలు స్తుందని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అభిప్రాయం వ్యక్తం చేశారు.

# హేట్ స్పీచ్ బిల్లు వాయిదా

హైదరాబాద్ : తెలంగాణ రాజకీయాల్లో హేట్ స్పీచ్ బిల్లు హాట్ టాపిక్‌గా మారింది. హేట్ స్పీచ్ పేరుతో వాక్ స్వేచ్ఛపై హక్కుపై కత్తిని పెడుతోందని విపక్షాలు విమర్శిస్తుండగా మానవ హక్కులను హరించే అంశాలు ఈ బిల్లులో లేవని ప్రభుత్వం చెబుతోంది. ఈ బిల్లులోని నిబంధనలు, శిక్షలు, పౌరహక్కులపై సభ్యుల మధ్య భిన్నాభిప్రాయాలు వ్యక్తం అయ్యాయి. దీంతో ప్రభుత్వం ఈ బిల్లును సెలెక్ట్ కమిటీకి సిఫార్సు చేసింది. మరో వైపు శాంతిభద్రతల పేరుతో సోషల్ మీడియాపై నియంత్రణ చేసేలా ప్రభుత్వం బిల్లును తీసుకువస్తోందని సోషల్ మీడియాలో చర్చ జరుగుతోంది. దీంతో ఈ బిల్లులో ప్రభుత్వం, ప్రతిపక్ష వాదనలేంటో ఓ లుక్కేద్దాం.

**వాట్సాప్ గ్రూప్ సభ్యులందరిపై చర్యలు తీసుకునేలా ఉంది: బీజేపీ**

శాంతిభద్రతల పేరుతో తీసుకువస్తున్న హేట్ స్పీచ్ బిల్లును తాము పూర్తిగా వ్యతిరేకిస్తున్నామని, ఈ బిల్లు ప్రజాస్వామ్యానికి హానికరం అని బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి అన్నారు. ఈ బిల్లులోని శిక్షలకు ముందస్తు బెయిల్ ఉండదని, రాజకీయ ప్రత్యర్థులను నియంత్రించేందుకు తీసుకువస్తున్న ఈ బిల్లు ఇవాళ మీకు బాగానే అనిపించవచ్చు. కానీ అధికారం ఎప్పుడూ శాశ్వతం కాదని మీరు ప్రతిపక్షంలోకి రాగానే ఈ బిల్లును వ్యతిరేకించే అవకాశం ఉందన్నారు. బతికున్నవారిమీదనే భరోసా లేని ఈ సమాజంలో చనిపోయిన వ్యక్తుల మీదనో, నిజాంపాలకుల మీదనో, మరెవరో రచయితల మీదనో మాట్లాడినా కూడా కేసులు పెట్టేలా నిబంధనలు ఇందులో ఉన్నాయన్నారు. ఇలాంటి చట్టాలు చేసే ముందు ఆలోచించుకోవాలన్నారు. ఇందులోని సెక్షన్ 4 ప్రజాస్వామ్యానికి డెత్ వారెంట్ లాంటిదన్నారు. ఏదైనా వాట్సాప్ గ్రూప్ లో అడ్మిన్ వేసే పోస్టుకు గ్రూప్ లోని సభ్యులందరిపై చర్యలు తీసుకునే అవకాశం ఉంది. దీనిపై ఎలాంటి క్లారిటీ లేదన్నారు.

**బ్రిటిషన్ కాలంలో ఇలాంటి చట్టాలు: సీపీఐ**

ఈ హేట్ స్పీచ్ బిల్లును తాను వ్యతిరేకిస్తున్నానని సీపీఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. ఇది రాజకీయాలతో సంబంధించినదని కాదని భావ స్వేచ్ఛ, భాషా, కవులు, కళాకారులు, సాంస్కృతిక రంగాలపై అన్ని రకాలుగా దాడులు చేయడానికి ఉపయోగపడుతుందన్నారు. బ్రిటీష్ కాలంలో ఇటువంటి బిల్లులు ఉండేవని ఈ బిల్లులో సరైన స్పష్టం తేలదన్నారు. ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం చేతిలో ప్రజాస్వామ్యం బంధిగా ఉందని దీనికి తోడు ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వం కూడా తోడైతే ఇక చెప్పుకోవడానికి ఏమీ ఉండదన్నారు. ఉపా చట్టం కింద ఎవరినైనా ఎప్పుడైనా లోపల పెడుతున్నారు. ఎన్ఐఏ ఎవరినైనా అరెస్టు చేస్తున్నారు.

**ఫ్రీడమ్ ఆఫ్ స్పీచ్‌కు ఎలాంటి భంగం లేదు: పొన్నం**

సమాజంలో విద్వేషాలను రెచ్చగొట్టేలా సాగుతున్న విద్వేషపూరిత ప్రసంగాలను అరికట్టేందుకు ప్రతిపాదించిన ఈ బిల్లుపై ఇవాళ సభలో చర్చ జరిగింది. ఈ సందర్భంగా సభ్యుల నుంచి వ్యక్తం అయిన సందేహాలపై మంత్రి పొన్నం ప్రభాకర్ వివరణ ఇచ్చారు. మానవ హక్కులను హరించే విషయాలు ఈ బిల్లులో లేవని స్పష్టం చేశారు. కక్ష సాధింపుకోసమే, ఎవరికో అన్యాయం చేసే ఉద్దేశం లేదన్నారు. ప్రజాస్వామ్యంలో విలువలు ఉండాలన్న ఉద్దేశంతోనే ఈ బిల్లును తీసుకువచ్చామన్నారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 19 కు సంబంధించిన ఫ్రీడమ్ ఆఫ్ స్పీచ్ కు ఎలాంటి భంగం కలిగించదన్నారు. ఈ బిల్లు విషయంలో విపక్ష సభ్యుల ఆలోచనలో పొరపాటు ఉందన్నారు. అధికారంలో ఉన్నప్పుడు ఒకలా ప్రతిపక్షంలో ఉన్నప్పుడు మరోలా వ్యవహరించడం చాలా తప్పు అన్నారు. ఈ బిల్లులోని అంశాలు అందరికీ వర్తిస్తాయన్నారు.

## నిరుపేద యువతి వివాహానికి

# దాతల సహకారం



రుద్రంగి, మార్చి 30, (ప్రజాకలం ప్రతినిధి) రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండలం గైదిగుట్ట తండా కు చెందిన నిరుపేద యువతి వివాహానికి గ్రామస్తులు ఆర్థిక సహకారం చేసి వివాహం జరిపించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ కిషన్ మాట్లాడుతూ.. రెక్కాడితే గాని డొక్కాడని నిరుపేద కుటుంబమైన జటోత్ ఉమ్లా, అర్నా దంపతులు తమ కూతురు రాజ్జి వివాహం చేయడానికి ఆర్థిక స్థోమత లేక ఇబ్బంది పడుతున్న తరుణంలో విషయం తెలుసుకున్న గైది గుట్ట, అడ్డబోర్, వీరునితండా, చింతామణి తండా, రూపులనాయక్ గ్రామాల సర్పంచులు పది వేల రూపాయలు ఆర్థిక సహాయం చేయగా రమేష్ యువసేనా వారు అన్నదానం ఏర్పాటు చేశారు. రాజు యువజన సభ్యులు ఇతర ఖర్చులు భరించుకొని వివాహ కార్యక్రమాన్ని పూర్తి చేసారు. నిరుపేద యువతి వివాహానికి సకహరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.

## మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి



జగిత్యాల ప్రతినిధి మార్చి 30 (ప్రజా కలం) మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు కోసం భారతీయ కిసాన్ సంగ్ ఆధ్వర్యంలో వెల్లుల్ల రైతులు జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం సమర్పించారు. పది రోజుల క్రితం కొనుగోలు ఏర్పాటు చేస్తామని చేయనందున రబీ మొక్క జొన్నలు బహిరంగ మార్కెట్లో కనీస మద్దతు ధర కన్న చాలం తక్కువ ధరల క్వింటాలు (1600-1900) కొనుగోలు చేస్తున్నారు. ఎంతో కష్టపడి పండిచిన మొక్కజొన్నకు. ఈ విధంగాను మార్కెట్ ధర లాభాసాటి కాదన్నారు. కనీస మద్దతు ధర 2,400 కు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని కోరారు. అది తొంద విదంగా వీలైనంత త్వరగా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి మొక్కజొన్న రైతును ఆదుకోవాలని కోరారు

## మజ్జిగ, మంచినీటి పంపిణీ

మెట్ పల్లి:(కోరుట్ల) ప్రతినిధి మార్చి 30 (ప్రజా కలం) వీర హనుమాన్ విజయ యాత్రలో భాగంగా మెట్ పల్లి పట్టణంలో వాసవి క్లబ్ గ్రేటర్ మెట్ పల్లి ఆధ్వర్యంలో మజ్జిగ, మంచినీటి పంపిణీ ని కార్యక్రమాన్ని మెట్ పల్లి మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి ప్రారంభించారు ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ ఓంకారి నవీన్ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు మైలారపు రాంబాబు ఇందులో భాగంగా 100 లీటర్ల మజ్జిగను, మంచినీటిని అందించడం జరిగింది వాసవి క్లబ్ గ్రేటర్ మెట్ పల్లి అధ్యక్షులు కొండూరి రాజేశ్, కార్యదర్శి గుండ శివకుమార్, కోశాధికారి కోటగిరి సంతోశ్, మాజీ అధ్యక్షులు కోట కిరణ్ కుమార్, కౌన్సిలర్లు పందిరి రమేశ్, అజయ్ పాల్గొన్నారు.



## ప్రజావాణి ఫిర్యాదులను త్వరగా పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ - ప్రజావాణి ఫిర్యాదుల సంఖ్య 74

జగిత్యాల ప్రతినిధి మార్చి 30 (ప్రజా కలం)

ప్రజావాణి అర్జీల పై సమగ్ర విచారణ జరిపి సమస్యలను త్వరగా పరిష్కరించాలని అధికారులను జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ అదేశించారు. సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులను అదనపుకలెక్టర్ ఆర్డీఓలతో కలిసి స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ పలు సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని పలు మండలాల నుండి ప్రజలు సమస్యలు విన్నవించుకోడానికి ప్రజావాణికి వస్తారని,అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పై సమగ్ర విచారణ చేపట్టి పరిష్కారానికి చొరవ చూపాలని అన్నారు. అర్జీలను ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.

కాగా ఈరోజు నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి



మొత్తం 74 ఫిర్యాదులు, వినతులు వచ్చాయని, వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ బి.ఎస్.లత,స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి.రాజ గౌడ్, జగిత్యాల, కోరుట్ల,మెట్ పెల్లి ఆర్డీవోలు మధు సూదన్, జీవాకర్రెడ్డి, నరసింహారావు,వివిధ శాఖల జిల్లా అధికారులు, తహసీల్దార్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కొండగట్టు శ్రీ చిన్న హనుమాన్ జయంతి

# ఉత్సవాలకు పకడ్బందీ ఏర్పాట్లు

### - ఏర్పాట్లు పరిశీలించిన జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్



జగిత్యాల ప్రతినిధి మార్చి 30 (ప్రజా కలం)

జగిత్యాల జిల్లా కొండగట్టు శ్రీ చిన్న హనుమాన్ జయంతి ఉత్సవాలు ఏప్రిల్ 1నుండి 3 వరకు జరగనున్న సందర్భంగా భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ తెలిపారు. సోమవారం రోజున కొండగట్టు ఆలయ పరిసరాల్లో నిర్వహించనున్న జయంతి ఉత్సవాల ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్, ఎస్పీ అశోక్ కుమార్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా భక్తుల సౌకర్యార్థం చేపడుతున్న ఏర్పాట్లను ప్రత్యక్షంగా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ ఉత్సవాలకు భారీ సంఖ్యలో భక్తులు హాజరవుతారని భావించి ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. దేవాలయం పరిసర ప్రాంతాల్లో 64 సీసీ కెమెరాలతో భద్రతా ఏర్పాట్లు కట్టుదిట్టంగా ఉండేలా పోలీస్ శాఖ ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు. హెల్ప్ సెంటర్, ప్రత్యేక ఆరోగ్య కేంద్రాలు 6 ప్రదేశాల్లో ఏర్పాటు, ప్రత్యేక స్థలాల్లో భక్తుల సౌకర్యార్థం తాత్కాలిక టెంట్ ల ఏర్పాటు, మెట్ల దారి మార్గంలో లైటింగ్ ఏర్పాట్లు చేయనున్నట్లు తెలిపారు. దీక్ష విరమణ, ప్రసాదాల కౌంటర్ ల వద్ద క్యూ లైన్ల వద్ద బందోబస్త్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.అదేవిధంగా, పార్కింగ్ సదుపాయాలు సరిపడా ఉండేలా చూడాలని, ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక ప్రణాళిక అమలు చేయాలని అధికారులకు సూచించారు. భక్తులకు తాగునీరు (చలి వేంద్రాలు), మరుగుదొడ్లు వంటి మౌలిక సదుపాయాలు సమృద్ధిగా అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు.కొండ పైన వైద్య సిబ్బందిని నియమించి ప్రత్యేక వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి అత్యవసర పరిస్థితులకు సిద్ధంగా ఉండాలని, వడదెబ్బ నివారణకు గాను ఓ. ఆర్. ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచుతూ, 108 అంబులెన్స్ సేవలు అందుబాటులో ఉంచాలని ఆరోగ్య శాఖ అధికారులకు ఆదేశించామని తెలిపారు. జయంతి ఉత్సవ రోజుల్లో నిరంతరంగా 24 గంటల విద్యుత్ ఏర్పాట్లు చేయనున్నట్లు తెలిపారు. కోనేరు యందు ఎప్పటికప్పుడు నీరు నింపుటకు ప్రత్యేక ఏర్పాట్లు చేయనున్నట్లు తెలిపారు. భక్తులు మరియు దీక్ష స్వాముల సౌకర్యార్థం వేములవాడ జగిత్యాల, కరీంనగర్ నుండి ప్రత్యేకంగా బస్సుల నడుపనున్నట్లు తెలిపారు. దేవస్థానం పరిధిలో గుట్ట కింద గల వీధులలో పారిశుధ్య సిబ్బందిని అవసరం మేరకు కేటాయించి నిరంతరం శానిటేషన్ చేయనున్నట్లు తెలిపారు.ఆయా విధులు కేటాయించిన అధికారులకు వసతులు కల్పించిన చోటే బస చేసి అప్పగించిన విధులను భాద్యతగా నిర్వర్తించి జయంతి ఉత్సవాలు ఘనంగా భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా చూడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. రాజ గౌడ్, జగిత్యాల ఆర్డీవో మధుసూదన్, డిపివో మదన్ మోహన్, ఆలయ ఏవో అంజనా రెడ్డి, ఎమ్మార్వోలు, ఎంపిడివోలు, సంబంధిత శాఖల అధికారులు ఉన్నారు.



## శ్రీపాద లింబాద్రి కి జాతీయ ఉగాది పురస్కారం

ఇబ్రహీంపట్నం మార్చి 30 (ప్రజా కలం ప్రతినిధి ) కరీంనగర్ నగరంలో ఫిలిం భవనం వేదికగా తెలుగు వెలుగు జాతీయ ఉగాది సాంస్కృతిక ఉత్సవాలు 2026 అత్యంత వైభవంగా నిర్వహించబడ్డాయి తెలుగు వెలుగు సాహితీ వేదిక తెలుగు ఇండియన్ కల్చరల్ బుక్ ఆఫ్ రికార్డ్స్ మరియు కాళోజి తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ సంయుక్తంగా ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యాప్తంగా వివిధ రంగంలో విశేష సేవలు అందిస్తున్న ప్రముఖులకు పురస్కారాలు అందజేశారు.జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రానికి చెందినశ్రీపాద.లింబాద్రి ఉగాది జాతీయ నంది అవార్డు వరించింది ప్రపంచ పఖ్యాత గిన్నిస్ వరల్డ్ రికార్డ్ గ్రహీత విశ్వ కళా విరాట్ డాక్టర్ శాంతి వంగల కృష్ణ ఆచార్యులు,ప్రముఖ హాస్య నటుడు నంద,సహజనటి గుంటుక రాధిక, జాతీయయువజన అవార్డు గ్రహీత కిరణ్ కుమార్,తెలుగు వెలుగు సాహితి వేదిక జాతీయ చైర్మన్ పోలోజు రాజ్ కుమార్ చేతుల మీదుగా శ్రీపాద లింబాద్రి అందుకున్నారు.



### పలు గ్రామాలలో పశువులకు ఉచితంగా

## గాలికుంటు నివారణ టీకాలు



ఎండపల్లి, వెల్గటూర్ మార్చి 30 : ( ప్రజా కలం ప్రతినిధి ) జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గం వెల్గటూర్ మండలం పాశిగామ గ్రామం లో పశువులకు ఉచితంగా గాలికుంటు నివారణ టీకాలు వేయడం జరిగింది. పశువులు 33 (ఆవులు. ఎడ్లు), 56 గేదెలకు ఉచితంగా గాలికుంటు నివారణ టీకాలను పశు వులకు వేయడం జరిగింది. ఈ సందర్భంగా పాల్గొన్న పాశిగామ సర్పంచ్ కాంద్రాపు శిరీష, ఉప సర్పంచ్ కొత్తూరీ భూమయ్య, రైతులు కంటేం సిద్దు, సంజీవ్ లు పాల్గొన్నారు అలాగే ఎండపల్లి మండలం మారేడుపల్లి గ్రామం లో సోమవారం రోజున 117 ఆవులు ఎద్దులు 151 గేదెలకు ఉచితంగా గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు పశువులకు వేయడం జరిగింది. ఈ సందర్భంగా బాలసాని శారద-మల్లేశం గౌడ్, ఉపసర్పంచ్ చీమల శ్రీనివాస్, రైతులు పాల్గొన్నారు, ఈ కార్య క్రమం లో పశు వైద్యాధికారిణి డాక్టర్ పి శ్రీ ప్రియ, సిబ్బంది కే సంధ్య, ఎస్ రాజేందర్, ఆకుల నాగరాజు, ఏ నారాయణ, ఎం చంద్రయ్య, ఎస్ అంజి, జి నవీన్, కే కుమార్, పులి లక్ష్మి, ఎల్లయ్య, గోపాల మిత్ర సీపెల్లి రమణ చారి, జిలాని లు పాల్గొన్నట్లు మండల పశు వైద్యాధికారిని డాక్టర్ పి శ్రీ ప్రియ తెలిపారు.

## రాజారాంపల్లి పశువుల కూరగాయల వేలం పాటను దక్కించుకున్న సంఘ రాములు

ఎండపల్లి, మార్చి 30 : ( ప్రజా కలం ప్రతినిధి )

జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గం ఎండపల్లి మండలం రాజారాంపల్లి గ్రామం లో గ్రామ పంచాయతీ కార్యాల యం ఆవరణ లో సోమవారం రోజున గ్రామ సర్పంచు సంఘ రవేష్ యాదవ్ అధ్యక్షతన డి ఎల్ పి ఓ విమల, ఎంపీడీవో దొండ కృపాకర్ సమక్షం లో 2026-27 సంవత్సరం నకు పశు వుల, కూరగాయల వారసంతకు వేలంపాట నిర్ణయించారు. ఈ వేలం పాట లో 37 మంది సభ్యులు పాల్గొనగా అందులో సంఘ రాములు యాదవ్ తండ్రి రాయలింగు వేలం పాటలు అత్య ధికంగా వేలం పాట పాడి 60 లక్షల 75 వేల రూపాయలకు వేలంపాటను చేజిక్కించు కోవడం జరిగిందని. గ్రామపంచాయతీ కార్యదర్శి దాసరి మల్లేశం తెలిపారు.



# సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చడం డ్రైవర్ల ప్రధాన బాధ్యత

## జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ - వాహనాలకు రేడియం స్టిక్కర్లు తప్పనిసరి







జగిత్యాల ప్రతినిధి మార్చి 30 (ప్రజా కలం)

రోడ్డు భద్రతపై విస్తృత అవగాహన కల్పించేందుకు తెలంగాణ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అరైవ్... అలైవ్ కార్యక్రమంలో భాగంగా సోమవారం కొరుట్ల పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయ ఆవరణలో కొరుట్ల, మెట్‌పల్లి ప్రాంతాలకు చెందిన లారీ, ఐచర్ మరియు ఇతర భారీ వాహనాల డ్రైవర్లు, యజమానుల కోసం ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై ట్రాఫిక్ నియమాలు, డిఫెన్సివ్ డ్రైవింగ్ ప్రాముఖ్యత, రహదారి భద్రతపై మార్గదర్శకాలు అందించారు. ఈ సందర్భంగా ఎస్పీ అశోక్ కుమార్ మాట్లాడుతూ, ప్రస్తుత కాలంలో ఇతర ప్రమాదాల కంటే రోడ్డు ప్రమాదాల వల్లనే ఎక్కువ మంది ప్రాణాలు కోల్పోతున్నారని ఈ ప్రమాదాలను గణనీయంగా తగ్గించేందుకు గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు రోడ్డు భద్రతా వ్యవస్థలను బలోపేతం చేయడం, ప్రజల్లో డిఫెన్సివ్ డ్రైవింగ్ సంస్కృతిని పెంపొందించడం కార్యక్రమం ప్రధాన లక్ష్యమని తెలిపారు.

రోడ్డు ప్రమాదాలు ఎప్పుడు, ఎలా జరుగుతాయో ముందుగా ఊహించలేమని, అందుకే నివారణ చర్యలు అత్యంత కీలకమని స్పష్టం చేశారు. చిన్న నిర్లక్ష్యాలే పెద్ద ప్రమాదాలకు దారితీస్తాయని, అలాంటి సంఘటనల వల్ల కుటుంబాలకు తీరని నష్టం కలుగుతుందని అన్నారు. ప్రతి డ్రైవర్ బాధ్యతాయుతంగా వ్యవహరించి ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించాలని సూచించారు.రాత్రి సమయంలో వాహనాలను రోడ్డు పక్కన నిలిపే సందర్భాల్లో రేడియం స్టిక్కర్లు తప్పనిసరిగా అమర్చుకోవాలని, తద్వారా ఇతర వాహనదారులకు వాహనాలు స్పష్టంగా కనిపించి ప్రమాదాలను నివారించవచ్చని తెలిపారు. అధిక ప్రకాశం ఉన్న ఎల్ఈడి లైట్లు ఎదురుగా వచ్చే వాహనదారులకు ఇబ్బందులు కలిగిస్తాయని, వాటిని నియంత్రణలో వినియోగించాలని సూచించారు. అలాగే అధిక లోడ్‌తో లారీలు, ఐచర్ వాహనాలు నడపడం ప్రమాదకరమని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా ఎస్పీ స్వయంగా లారీలు, వ్యాన్ వాహనాలకు రేడియం స్టిక్కర్లను అతికించి డ్రైవర్లకు భద్రతా చర్యలపై అవగాహన కల్పించారు. అనంతరం గ్రీన్ ఇండియా ఛాలెంజ్ కార్యక్రమంలో భాగంగా జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, మెట్‌పల్లి డీఎస్పీ అడ్డూరి రాములు, కొరుట్ల సీఐ సురేష్ బాబు, ఎస్సై చిరంజీవి, మున్సిపల్ చైర్‌పర్సన్ తిరుమల వసంత గంగాధర్, ఎంవిఐ శ్రీనివాస్ తదితరులు మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు తమ వంతు సహకారం అందించారు. ఈ కార్యక్రమంలో మెట్‌పల్లి డీఎస్పీ అడ్డూరి రాములు, రవాణా శాఖ అధికారి శ్రీనివాస్, మున్సిపల్ చైర్‌పర్సన్ తిరుమల వసంత గంగాధర్, స్థానిక ప్రజాప్రతినిధులు, కొరుట్ల సీఐ సురేష్ బాబు, మెట్‌పల్లి సీఐ అనిల్ కుమార్, కొరుట్ల ఎస్సైలు చిరంజీవి, రామచంద్రం, మెట్‌పల్లి ఎస్సై కిరణ్, మేడిపల్లి ఎస్సై శ్రీధర్ రెడ్డి, కథలాపూర్ ఎస్సై రవికిరణ్, అలాగే లారీ, వ్యాన్ అసోసియేషన్ సభ్యులు, డ్రైవర్లు, యజమానులు పాల్గొన్నారు.

ప్రజా కలం

మంగళవారం, మార్చి 31, 2026

## భారత్ కు ఫుల్ ఎనర్జీ

గల్ఫ్ ఉద్రిక్తతల నేపథ్యంలో ఇంధన కొరత ప్రపంచ మార్కెట్లను అతలాకుతలం చేసింది. లక్షల కోట్ల సంపద ఆవిరైంది. చమురు, ఎల్పీజీ, ఎల్ఎన్జీ కొరత ఏర్పడింది. పాకిస్తాన్, శ్రీలంక, బంగ్లాదేశ్ తీవ్ర ఇబ్బందులు పడ్డాయి. మరోవైపు భారత్‌లో చమురు కొరత లేకపోయినా ఎల్పీజీ కొరత ఏర్పడింది. దీంతో కేంద్రం గృహ, కమర్షియల్ గ్యాస్ ధరలు పెంచింది. అయినా ఎల్పీజీ సరిపడా లేకపోవడంతో కమర్షియల్ సరఫరా నిలిపివేసింది. తాజాగా ఐదు రోజుల యుద్ధ విమరణ, భారత్ ఇరాన్‌తో జరిపిన చర్చలు, ఇరుదేశాల దౌత్య సంబంధాలతో హార్ముజ్‌లో చిక్కుకున్న భారత నౌకలు భారత్‌కు వస్తున్నాయి. ఈ క్రమంలో భయాలను పటాపంచలు చేస్తూ కేంద్ర ప్రభుత్వం కీలక ప్రకటన చేసింది. రాబోయే 60 రోజులకు దేశవ్యాప్తంగా పెట్రోల్, డీజిల్‌కు ఎలాంటి లోటు ఉండదని, వంటగ్యాస్ (ఎల్పీజీ) సరఫరా కూడా యథావిధిగా సాగుతుందని స్పష్టం చేసింది.కేంద్ర పెట్రోలియం శాఖ వెల్లడించిన వివరాల ప్రకారం.. దేశంలోని ప్రతీ పౌరుడి అవసరాలకు సరిపడా నిల్వలు ఉన్నాయి. వచ్చే 60 రోజులకు సరిపడా స్టాక్ సిద్ధంగా ఉంది. తర్వాతి రెండు నెలలకు అవసరమైన ముడిచమురు దేశానికి చేరుతోంది. హార్ముజ్ జలసంధి మూతపడినా, ఇతర మార్గాల ద్వారా 70% క్రూడాయిల్ సరఫరా కొనసాగుతోంది. అమెరికా, రష్యా, ఆస్ట్రేలియా, ఇతర దేశాల నుంచి 8 లక్షల టన్నుల ఎల్పీజీ దిగుమతికి ఏర్పాట్లు జరిగాయి. వచ్చే నెల రోజుల వరకు ఎలాంటి ఇబ్బంది ఉండదు.ఇరాన్ యుద్ధం కారణంగా హార్ముజ్ జలసంధి వద్ద ప్రతికూల పరిస్థితులు ఉన్నా, భారత్ ప్రపంచవ్యాప్తంగా ఉన్న 41కి పైగా దేశాల నుంచి క్రూడాయిల్‌ను దిగుమతి చేసుకుంటోంది. ఇంతకు ముందు హార్ముజ్ ద్వారా వచ్చిన దానికంటే ఎక్కువ ముడిచమురు ఇప్పుడు ఇతర మార్గాల్లో వస్తోంది. దేశంలోని అన్ని చమురు శుద్ధి కర్మాగారాలు (రిఫైనరీలు) వంధశాతం కన్నా ఎక్కువ సామర్థ్యంతో పనిచేస్తున్నాయి.గ్యాస్ కొరత వస్తుందనే భయంతో ప్రజలు ముందే బుక్ చేసుకోవడం వల్ల తలెత్తింది. గత కొన్ని రోజులుగా డిమాండ్ ఒక్కసారిగా పెరిగింది. దీంతో కొన్ని ప్రాంతాల్లో తాత్కాలిక ఆలస్యం జరిగినా, సరఫరా వ్యవస్థ పూర్తి స్థాయిలో పనిచేస్తోంది. గృహ వినియోగదారులకు వంద శాతం ఎల్పీజీ సిలిండర్లు అందుబాటులో ఉన్నాయని ప్రభుత్వం ధ్రువీకరించిందభారత్ ఇంధన భద్రత కోసం 85 శాతం క్రూడ్ ఆయిల్ దిగుమతిని 41కిపైగా దేశాల నుంచి కొనసాగిస్తోంది. రిఫైనరీలన్నీ వందశాతానికిపైగా సామర్థ్యంతో పనిచేస్తున్నాయి. మరోవైపు 8 లక్షల టన్నుల ఎల్పీజీ అమెరికా, రష్యా, ఆస్ట్రేలియా నుంచి వస్తోంది. దీంతో పెట్రోల్ 60 రోజులకు, డీజిల్ 90 రోజులకు సరిపడా నిల్వలు ఉన్నాయి.ప్రపంచంలో ఏం జరిగినా భారత ఇంధన భద్రతకు లోటు లేదని కేంద్రం స్పష్టం చేసింది. పశ్చిమాసియా యుద్ధ కారణంగా ఇంధన సంక్షోబం ఏర్పడింది. పాకిస్తాన్, బంగ్లాదేశ్, శ్రీలంకతోపాటు భారత్ కూడా ఇబ్బంది పడుతోంది. ఎల్పీజీ, సీఎన్జీ, ఎల్ఎన్జీ ఇబ్బందలు తలెత్తాయి. ఇరాన్ హార్మూజ్ జలసంధిని మూసివేయడంతో చమురు రవాణా ఆగిపోయింది. భారత్ దిగుమతి చేసుకునే చమురులో 40 శాతం ఈ సంధి గుండానే వస్తుంది. యుద్ధం ఇంకా పెరిగి జలసంధి పూర్తిగా మూసివేస్తే చమురు రవాణా పూర్తిగా నిలిచిపోతుంది. ఈ నేపథ్యంలో భారత ప్రభుత్వం ముందస్తు చర్యలు చేపట్టింది. ప్లాన్ బి సిద్ధం చేస్తోంది.ఏప్రిల్ నెలకు 6 కోట్ల బ్యారెళ్ల ముడి చమురును రష్యా నుంచి దిగుమతి చేస్తూ భారత్ కొత్త ఒప్పందాలు ఖరారు. అమెరికా మినహాయింపుతో (30 రోజులు) తక్కువ ధరలకు సరఫరా భద్రపరుస్తోంది, ఇది దేశ ఆర్థిక భారాన్ని తగ్గిస్తుంది. దేశంలో 33 లక్షల టన్నులు పైగా చమురు, మార్కెటింగ్ కంపెనీలతో కలిపి 74 రోజుల అవసరానికి సరిపోయే స్టాక్ సిద్ధంగా ఉంది. పెట్రోల్, డీజిల్, గ్యాస్ కొరత లేదని ప్రభుత్వం స్పష్టం చేసింది33 కోట్ల కుటుంబాలకు వంటగ్యాస్ అందేలా దేశీయ ఉత్పత్తి 25 శాతం పెంచారు. హోటళ్ల మూతలు, అధిక కొనుగోళ్లకు ప్రజలు ఆందోళన చెందకుండా పర్యవేక్షణ పెంచారు. చమురు దిగుమతి చేసుకునే దేశాల సంఖ్యను కూడా 27 నుంచి 41 దేశాలకు విస్తరించింది. సౌదీ, యూఏఈ పైప్‌లైన్లు, అమెరికా మార్గాలు ప్రత్యామ్నాయాలుగా పనిచేస్తున్నాయి. పీఎన్జీ విస్తరణకు ఆదేశాలు జారీ చేసింది.ప్లాన్ బీ వల్ల ఇంధన ధరలు అదుపులో ఉంటాయి. ఆర్థిక స్థిరత్వం కాపాడుకుంటుంది. రష్యా ఆధారం పెరగడం అమెరికా సంబంధాలకు సవాల్. కానీ, దౌత్య నైపుణ్యంతో భారత్ భద్రత పటిష్టం అవుతోంది. భవిష్యత్తులో వైవిధ్యీకరణ దీర్ఘకాల రక్షణగా మారుతుంది. వ్యూహాత్మక నిల్వలు, వైవిధ్యీకృత దిగుమతి మార్గాలు, పూర్తి సామర్థ్యంతో నడుస్తున్న రిఫైనరీలు దేశాన్ని ఇంధన సంక్షోభం నుంచి కాపాడుతున్నాయి. ప్రజలు ధైర్యంగా ఉండి, పుకార్లకు భయపడకుండా సాధారణ వినియోగం కొనసాగించాలి.

### కోరుట్ల గడి బురుజుల మైసమ్మ సాక్షిగా వీటి స్థలాల రక్షణకు

# ఉద్యమాలే శరణ్యం..!

**- ఇచ్చిన విఎల్టీ పర్మిషన్లు వెంటనే రద్దు చేయాలని తీర్మానం, మున్సిపల్ ముందు ధర్నా - కోరుట్ల అఖిలపక్ష ప్రజాసంఘాలు ఐక్యవేదిక డిమాండ్**



మెట్ పల్లి:(కోరుట్ల) ప్రతినిధి మార్చి 30 (ప్రజా కలం) ఎంతో ప్రాధాన్యత కలిగిన కోరుట్ల గడి బురుజులు చారిత్రాత్మక కట్టడాలని వాటి స్థలాలను అమ్ముకోవాలని చూస్తున్న రియాల్టర్లు వారికి సహకరిస్తున్న రాజకీయ పార్టీలలోని కొందరి నాయకులకు ప్రజలు తగిన గుణపాఠం చెప్పే రోజులు దగ్గర పడ్డాయని కోరుట్ల అఖిలపక్ష ప్రజాసంఘాల నాయకులు హెచ్చరించారు. సోమవారం కోరుట్ల ముదిరాజ్ సంఘ భవనంలో జరిగిన అఖిలపక్ష ప్రజాసంఘాల ఐక్యవేదిక సమావేశానికి ముందుగా గడి బురుజుల కాలం నుండి అక్కడే పూజలు అందుకుంటున్న మైసమ్మ తల్లికి ప్రత్యేక పూజలు చేసిన నాయకులు అనంతరం సమావేశం ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో పలువురు నాయకులు పట్టణ ప్రముఖులు మాట్లాడుతూ చాళక్యుల కాలం నాటి సంపదనే ఈ గడి బురుజులు అని, కోనేరు బురుజులు శిథిలావస్థకు చేరిన వాటిని, స్థలాలను కాపాడుకోవాల్సిన బాధ్యత కోరుట్ల ప్రజలపై వుందని ఆనాటి కాలంలో పర్యవేక్షకులుగా వున్న భూస్వాములు నేడు బురుజులకు సంబంధించిన గ్రామ కంఠ, ఆబాది స్థలాలకు పట్టాదారులమని అమ్మకాలు చేస్తున్న వారి మాటలు ప్రజలు, పాలకులు నమ్మవద్దని అన్నారు.ఇంతకాలంగా గడి బురుజుల స్థలాలపై పర్మిషన్లు లేకుండా నిషేధం విధించిన ప్రభుత్వం పురావస్తు శాఖ ఇప్పుడు కొందరు బడా నాయకుల అండతో రియాల్టర్లు ఈ తతంగం చేస్తున్నారని ఆరోపించారు. దసరా ఉత్సవాలకు కోరుట్ల ప్రజలు ఎంతో పవిత్రంగా గడి స్థలాలలో జరుపుకునే విజయదశమి పండుగ సందర్భంగా ప్రత్యేకంగా మహిశసూర వధ ఇవే స్థలాలో జరుగుతాయని ఇకనైనా సంబంధిత అధికారులు, నాయకులు కండ్లు తెరవాలని ఈస్థలాలలో కూరగాయల మార్కెట్, ఆహ్లాదకరమైన పార్క్ ను ఏర్పాటు చేయాలని, ఈ స్థలాలలో ఇచ్చిన విఎల్టీలను రద్దు చేయాలని సమావేశం తీర్మానించింది.అనంతరం కోరుట్ల మున్సిపల్ కార్యాలయం వద్ద నాయకులు ధర్నాకు దిగారు. లక్షలాది రూపాయల లంచాలతో గడి స్థలాలలో విఎల్టీ వేసిన అధికారులను సస్పెండ్ చేయాలని,విఎల్టీలను వేంటనే రద్దు చేయాలని నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష ప్రజాసంఘాల నాయకులు చెన్న విశ్వనాథం, డా. పేట భాస్కర్, ఎం డి ముజాహిద్, తుమ్మలపల్లి శ్రీనివాస్, చింత భూమేశ్వర్ ప్రముఖ న్యాయవాది బోయిని సత్యం, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ముక్కెర శేఖర్, బిజేపి పట్టణ అధ్యక్షుడు, కౌన్సిలర్ కస్తూరి లక్ష్మీనారాయణ, సిపిఐ నేత సుతారి రాములు, సిపిఎం పట్టణ అధ్యక్షుడు కుంచెం శంకర్, బిఆర్ఎస్ నాయకులు భూపెల్లి నాగేశ్వరరావు, కృష్ణంరాజు, ఎన్ఎచ్ఎఫ్ అధ్యక్షుడు షాహేద్ మహ్మద్ షేక్, టిడిపి నాయకులు పోతని సత్యం వివిధ సంఘాల నాయకులు ముజబీర్ రెహమాన్, ఉప్పుగండ్ల అశోక్, పిట్టల రాజం, బెక్కెం అశోక్, రాజు, మ్యాకల గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి కేసులో కఠిన తీర్పు

**- 5 మందికి 7 ఏళ్ల జైలు శిక్ష**
**- జగిత్యాల జిల్లాలో న్యాయస్థానం తీర్పు**
**- రూ.10,000 జరిమానా విధింపు**
**- జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్**

జగిత్యాల ప్రతినిధి మార్చి 30 (ప్రజాకలం) :

గంజాయి సాగు, సరఫరా మరియు విక్రయ కార్యకలాపాలకు పాల్పడిన ఐదుగురు నిందితులకు న్యాయస్థానం కఠిన శిక్ష విధించింది. ఈ కేసులో నమోదైన సాక్ష్యాధారాలను సమగ్రంగా పరిశీలించిన గౌరవ 1వ అదనపు జిల్లా ు సెషన్స్ జడ్జి ఎన్. నారాయణ, నిందితులందరినీ దోషులుగా నిర్ధారించి ఒక్కొక్కరికి 7 సంవత్సరాల కఠిన కారాగార శిక్షతో పాటు రూ.10,000 జరిమానా విధించారు. కేసు వివరాల ప్రకారం, ప్రధాన నిందితుడు సోయాం రాజు (40), అదిలాబాద్ జిల్లా ఉట్నూర్ మండలం షాయిపూర్ గ్రామానికి చెందినవాడు. అధిక డబ్బు సంపాదించాలనే ఆశతో తన పత్తి చేనులో గంజాయి సాగు చేస్తూ, అవసరమైన వారికి ఫోన్ ద్వారా సంప్రదించి స్వయంగా సరఫరా చేసేవాడు. అతని వద్ద నుంచి పాల రాజ్ కుమార్ (22), బొమ్మిడి సాయి చంద్ (22), బాల నరేష్ (20), కొలుగురి సాయి సృజన్ (22) అనే యువకులు తరచూ గంజాయి కొనుగోలు చేస్తూ వినియోగం చేసేవారు. 2022 డిసెంబర్ 23న గంజాయి కోసం ఈ ఐదుగురు నిందితులు నూకపల్లి డబుల్ బెడ్‌రూమ్ ప్రాంతానికి వెళ్లగా, పెట్రోలింగ్ నిర్వహిస్తున్న పోలీసులు అనుమానాస్పదంగా సంచరిస్తున్న వారిని అదుపులోకి తీసుకుని తనిఖీ చేయగా, వారి వద్ద సుమారు 1.25 కిలోల ఎండు గంజాయి స్వాధీనం చేసుకున్నారు. పంచనామా నిర్వహించి గంజాయిని స్వాధీనం చేసుకున్న పోలీసులు, నిందితులపై ఎన్‌డీపీఎస్ చట్టం కింద కేసు నమోదు చేసి దర్యాప్తు పూర్తి చేసి చార్జ్‌షీట్‌ను న్యాయస్థానంలో దాఖలు చేశారు. విచారణ అనంతరం న్యాయస్థానం పై విధంగా శిక్ష విధించింది.

ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ మాట్లాడుతూ, గంజాయి వంటి మత్తు పదార్థాల సాగు, సరఫరా, రవాణా మరియు విక్రయం చట్టవిరుద్ధమేకాక సమాజానికి తీవ్రమైన హానిని కలిగిస్తాయని పేర్కొన్నారు. ఇటువంటి నేరాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని సూచించారు. ఈ కేసులో నిందితులకు శిక్ష పడేలా కృషి చేసిన మల్యాల ఎస్.ఐ చిరంజీవి, పబ్లిక్ ప్రాసిక్యూటర్ నర్సయ్య, సి.ఎం.ఎస్ ఎస్సై ఎస్. శ్రీకాంత్, కోర్ట్ కానిస్టేబుల్ హరీష్, సి.ఎం.ఎస్ కానిస్టేబుళ్లు రాజు నాయక్, కిరణ్ కుమార్‌లను జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

### ఎన్‌జీఓలు-అభివృద్ధి రంగంపై రెండు రోజుల

# శిక్షణ కార్యక్రమం విజయవంతం

జగిత్యాల ప్రతినిధి మార్చి 30 (ప్రజాకలం)

జగిత్యాల పట్టణంలోని ఎస్‌కేఎన్ఆర్ ప్రభుత్వ కళాశాలలో "స్వచ్ఛంద సంస్థలు, అభివృద్ధి రంగం" అనే అంశంపై రెండు రోజుల సమగ్ర శిక్షణ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం శాతవాహన విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో నిర్వహిస్తున్న వంద రోజుల విద్యా కార్యక్రమాలలో భాగంగా జరిగింది. విద్యార్థులలో విద్యా అవగాహన, సామాజిక చైతన్యం, నైపుణ్యాభివృద్ధి పెంపొందించడం ఈ కార్యక్రమం ముఖ్య లక్ష్యంగా నిలిచింది. కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎ. అశోక్ అధ్యక్షత వహించి ప్రసంగిస్తూ, విద్యార్థులు పాఠ్యపుస్తకాలకే పరిమితం కాకుండా ప్రాయోగిక నైపుణ్యాలను పెంపొందించుకోవాలని, సమాజ సేవలో భాగస్వాములు కావాలని సూచించారు. ప్రభుత్వ విధానాలు గ్రామీణ స్థాయికి చేరేలా చేయడంలో స్వచ్ఛంద సంస్థల పాత్ర ఎంతో కీలకమని వివరించారు. ముఖ్య అతిథి ఎస్. సుజాత మాట్లాడుతూ గ్రామీణాభివృద్ధిలో ఎదురయ్యే పేదరికం, నిరుద్యోగం, విద్యా లోపం, ఆరోగ్య అసమానతలు వంటి సమస్యలను ప్రస్తావించారు. మహిళా శక్తీకరణ సమాజ అభివృద్ధికి కీలకమని పేర్కొన్నారు. స్వచ్ఛంద సంస్థలు సంక్షేమ కార్యక్రమాల అమలు, అవగాహన కల్పన, స్థిరమైన అభివృద్ధి సాధనలో ప్రధాన పాత్ర పోషిస్తున్నాయని తెలిపారు. ప్రొఫెసర్ పద్మజ యువత ఎదుర్కొంటున్న సమస్యలపై మాట్లాడి, గ్రామీణ ప్రాంతాల్లో కెరీర్ మార్గదర్శకత లోపం, నిరుద్యోగం, వలసలు వంటి అంశాలను వివరించారు. విద్యార్థులు సామాజిక మార్పుకు దోహదపడేలా ముందుకు రావాలని సూచించారు. ఈ సందర్భంగా రెడ్ క్రాస్ సొసైటీ కార్యదర్శి ఎం. కృష్ణ మానవతా సేవలు, విపత్తు నిర్వహణలో స్వచ్ఛంద సంస్థల పాత్రను వివరించగా, జిల్లా సంక్షేమ అధికారి రాజ్‌కుమార్ ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించారు. మాజీ రోటరీ క్లబ్ చైర్మన్ టి.వి. సూర్యం సమాజ సేవలో నాయకత్వం, యువత బాధ్యతలపై తన అనుభవాలను పంచుకున్నారు. శిక్షణ తరగతుల్లో స్వచ్ఛంద సంస్థల నిర్మాణం,విధులు, ప్రాజెక్టుల అమలు, సమాజ భాగస్వామ్యం, స్థిర అభివృద్ధి అంశాలపై చర్చలు, అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. విద్యార్థులు ఈ కార్యక్రమం ద్వారా సమగ్ర అవగాహన పొందారు. ఈ కార్యక్రమాన్ని ప్రొఫెసర్ ఎ. శ్రీనివాస్, కె. శ్రీనివాస్ సమన్వయం చేయగా, ఎన్‌సీసీ అధికారి లెఫ్టినెంట్ డాక్టర్ పి.రాజు, అధ్యాపకులు ఏ. గోవర్ధన్,డా.జి.వి.ఆర్.సాయి మధుకర్ తదితరులు సహకరించారు. జిల్లాలోని పలు ప్రభుత్వ డిగ్రీ కళాశాలల నుండి విద్యార్థులు, అధ్యాపకులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఎన్‌సీసీ, ఎన్ఎస్ఎస్ సేవకులు క్రమశిక్షణతో కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ముగింపు సమావేశంలో స్వచ్ఛంద సంస్థల పాత్ర, గ్రామీణాభివృద్ధి, సామాజిక మార్పు, దేశ నిర్మాణంలో యువత బాధ్యతలపై దృష్టి సారించారు. ఈ కార్యక్రమం ద్వారా తమ అవగాహన పెరిగిందని విద్యార్థులు అభిప్రాయపడ్డారు.





### మెట్ పల్లి బార్ అసోసియేషన్

# అధ్యక్షుడిగా ఏలేటి రామ్ రెడ్డి



మెట్ పల్లి:(కోరుట్ల) ప్రతినిధి మార్చి 30 (ప్రజా కలం) మెట్ పల్లి బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా ఏలేటి రామ్ రెడ్డి విజయం సాధించినట్టు ఎన్నికల అధికారులు జిల్లా వెంకటేశ్వర్లు, ఏలేటి శ్రీనివాస్ రెడ్డి, పుప్పాల భానుమూర్తి లు తెలిపారు. సోమవారం జరిగిన ఎన్నికల్లో బార్ అసోసియేషన్ లో మొత్తం 159 ఓట్లు ఉండగా, సోమవారం జరిగిన ఎన్నికల్లో 153 ఓట్లు పోలయ్యాయి. అధ్యక్ష బరిలో మొత్తం ముగ్గురు అభ్యర్థులు బరిలో ఉండగా, ఏలేటి రామ్ రెడ్డి 55 ఓట్లు సాధించి, లింబాద్రి పై ఒక్క ఓటు తేడాతో విజయం సాధించాడు. అలాల సత్యనారాయణ 44 ఓట్లతో మూడో స్థానంలో నిలిచారు. అలాగే జాయింట్ సెక్రటరీ విభాగంలో కూడా మగ్గిడి నర్సయ్య కూడా ఉడుత ప్రశాంత్ మహర్షి పై ఒక్క ఓటు తేడాతోనే గెలిపొందారు. జూనియర్ ఈసి విభాగంలో తలారి రాజశేఖర్, నత్తి రాజశేఖర్, ద్యావని సత్యనారాయణలు టాప్ 3 లో విజేతలుగా నిలిచారు. ఉపాధ్యక్షురాలిగా మెడిచెల్మెల సుమలత, జనరల్ సెక్రటరీ గా నల్లా రాజేందర్, కోశాధికారీగా బిగుల్లా శంకర్, లైబ్రరీ సెక్రటరీ గా ఆకుల మానస, కల్చరల్ సెక్రటరీ గా కాజీపేట స్రవంతి, స్పోర్ట్స్ సెక్రటరీ గా నీరటి రమణ, సీనియర్ ఈసి మెంబెర్స్ గా పోలకొండ దయాకర్ వర్మ, బోడ లక్ష్మణ్, అబ్దుల్ హఫీజ్ లు ఏకగ్రీవంగా గెలిచారు. అనంతరం విజయం సాధించిన కార్యవర్గాన్ని సీనియర్ సివిల్ జడ్జి డి. నాగేశ్వర్ రావు, జూనియర్ సివిల్ జడ్జి నారం అరుణ్ కుమార్ లు అభినందించి, శుభాకాంక్షలు తెలిపారు.

## వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న జువ్వడి నర్సింగారావు..



ఇబ్రహీంపట్నం మార్చి (30 ప్రజా కలం ప్రతినిధి ) ఇబ్రహీంపట్నం లోని గోధూర్ గ్రామంలో జరిగిన శ్రీ వేంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవ కార్యక్రమం పాల్గొని శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్న అనంతరం వేంకటేశ్వర దేవాలయానికి 32 మంది చందాలు రూపంలో డబ్బులు ఇచ్చిన వారికి సన్మానం చేసిన కోరుట్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి జువ్వాడి నర్సింగరావు వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవానికి మహోత్సవ కార్యక్రమంలో వెంకటేశ్వర స్వామి దేవాలయ కమిటీ. సర్పంచ్ మాజీ సర్పంచ్ తదితరులు పాల్గొన్నారు.

# త్యాగంలోనూ రాజీ పడని దంపతులు

**- మా గృహం మరొక నిరుపేదకే**
**- డబుల్ బెడ్ రూమ్ ఇల్లు అప్పగింత:**
**- జిల్లా కలెక్టర్ అభినందనలు**




పెద్దపల్లి,మార్చి 30:(ప్రజాకలం జిల్లాప్రతినిధి) పెద్దపల్లి జిల్లాకు చెందిన శ్రీమతి వరహగిరి శైలజ,వెంకటరావు దంపతులు సోమవారం కలెక్టరేట్ లో ప్రభుత్వంచే మంజూరైన డబుల్ బెడ్ రూమ్ గృహాన్ని స్వచ్ఛందంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష కు తిరిగి అప్పగించారు.తమ పిల్లలు సాఫ్ట్వేర్ ఉద్యోగంలో స్థిరపడిన నేపథ్యంలో తమకు ఈ గృహం అవసరం లేదని భావించి, వేరే నిరుపేద కుటుంబానికి కేటాయించాలని సోమవారం రోజున పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో గృహాన్ని తిరిగి అప్పగించినట్లు తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ అవసరం లేకపోయినా ప్రభుత్వ ఆస్తిని తిరిగి ఇచ్చిన శ్రీమతి శైలజ దంపతులు నిజాయితీకి నిదర్శనమని పేర్కొన్నారు.ఇలాంటి వ్యక్తి సమాజానికి ఆదర్శంగా నిలుస్తారని ఆయన అభినందించారు.ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు నిజంగా అవసరమైన వారికి అందేలా ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమంలో పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ వెంకటేష్,సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## 87 ఏళ్ల వృద్ధురాలి ఆవేదన.. పింఛన్ కోసం ప్రజావాణిలో వినతి



జగిత్యాల ప్రతినిధి మార్చి 30 (ప్రజాకలం) : జగిత్యాల జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఓ వృద్ధురాలు తన బాధను వ్యక్తం చేస్తూ అధికారులను ఆశ్రయించింది. మెట్‌పల్లి మున్సిపల్ పరిధిలోని 2వ వార్డు గాజులపేటకు చెందిన పానుగంటి ఆశగంగు (87) వృద్ధాప్య పింఛన్ మంజూరు చేయాలని కోరుతూ ఫిర్యాదు చేశారు. తాను వృద్ధాప్యంలో ఉన్నప్పటికీ ఇప్పటివరకు పింఛన్ మంజూరు కాలేదని, దాంతో జీవనోపాధి కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నానని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. అవసరమైన అన్ని ఆధారాలు సమర్పించినప్పటికీ పింఛన్ లభించకపోవడంతో ప్రజావాణి కార్యక్రమాన్ని ఆశ్రయించినట్లు తెలిపారు. తన దయనీయ పరిస్థితిని పరిగణనలోకి తీసుకుని వెంటనే వృద్ధాప్య పింఛన్ మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్‌ను వృద్ధురాలు వినతి చేశారు.

## శ్రమ దోపిడీని ఆపి కనీస వేతనం అమలు చేయండి

**- జిల్లా అధ్యక్షురాలు స్వప్న- ఆశా వర్కర్ల అరెస్టులు సిగ్గుచేటు:బీజేపీ,బీఆర్ఎస్ నేతల ధ్వజం**



పెద్దపల్లి,మార్చి 30:(ప్రజాకలం జిల్లా ప్రతినిధి)

తమకు ఇచ్చిన హామీ ప్రకారం రూ.18వేల ఫిక్స్‌డ్ వేతనాన్ని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ పెద్దపల్లి జిల్లాలోని ఆశా వర్కర్లు సోమవారం ఉగ్రరూపం దాల్చారు.పెద్దపల్లి బస్టాండ్ చౌరస్తా వద్ద రాజీవ్ రహదారిపై వందలాది మంది ఆశా వర్కర్లు బైఠాయించి రాస్తారోకో నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షురాలు స్వప్న మాట్లాడుతూ ప్రభుత్వం స్పష్టమైన హామీ ఇచ్చే వరకు, అలవెన్సులు అందే వరకు తమ పోరాటం ఆగే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు.ఈ ఆందోళన కార్యక్రమానికి బీజేపీ రాష్ట్ర నాయకులు నల్ల మనోహరరెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లె సదానందం మరియు బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు ఉప్పు రాజ్ కుమార్ సంఘీభావం ప్రకటించి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండున్నర ఏళ్లు గడిచినా ఆచరణ సాధ్యం కాని హామీలతో ఆశా వర్కర్లను వంచిస్తోందని,గతంలో కేసీఆర్ ప్రభుత్వం వేతనాలను రూ.10వేల వరకు పెంచగా,ప్రస్తుత ప్రభుత్వం కనీస వేతనం అమలు చేయకపోగా నిరసనకారులను అరెస్టులతో భయాందోళనకు గురిచేయడం సిగ్గుచేటని మండిపడ్డారు.కేంద్రంలోని మోదీ ప్రభుత్వం కనీస వేతన చట్టాలను అమలు చేస్తుంటే,రాష్ట్ర ప్రభుత్వం మాత్రం శ్రామికుల శ్రమను గుర్తించకుండా రాజ్యాంగ విరుద్ధంగా వ్యవహరిస్తోందని,అసెంబ్లీ ముట్టడికి వెళ్తున్న వారిని అక్రమంగా నిర్బంధించడాన్ని వారు తీవ్రంగా ఖండించారు.ఈ ఆందోళనల కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షురాలు మమత,రాజేశ్వరి,కోశాధికారి ప్రేమలతతో పాటు మనీద్ర,రజిత,జ్యోతి,రమాదేవి, అనురాధ,జ్యోత్స్న,శోభ,స్వప్న తదితర నాయకురాళ్ల తోపాటు సుమారు 400 మంది ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణతోనే మానవ మనుగడ సాధ్యం

**- డీఆర్‌డీఏ ఏపీడీ కె.సత్యనారాయణ**




పెద్దపల్లి,మార్చి30:(ప్రజాకలం జిల్లాప్రతినిధి)

పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి కనీస బాధ్యత అని,మొక్కలు నాటడమే కాకుండా వాటిని సంరక్షించేలా ప్రతి ఒక్కరూ చైతన్యవంతులు కావాలని గ్రామీణ అభివృద్ధి సంస్థ అసిస్టెంట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ కె.సత్యనారాయణ పిలుపునిచ్చారు.సోమవారం పెద్దపల్లి పట్టణంలోని హోలీఫెయిత్ పాఠశాలలో విద్యార్థులకు స్వచ్ఛభారత్–వన మహోత్సవం'పై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ప్లాంటేషన్ సూపర్ వైజర్ మధూకర్,అధికారి వెంకటేష్‌లతో కలిసి ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గాలి,నీరు,నేల కాలుష్యం వల్ల ఎదురవుతున్న ముప్పులను నివారించేందుకు మొక్కల పెంపకమే ఏకైక మార్గమని వివరించారు.పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించవచ్చని, కేవలం మొక్కలు నాటడమే కాకుండా అవి వృక్షాలుగా మారే వరకు సంరక్షించే బాధ్యతను విద్యార్థులు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల కరెస్పాండెంట్ జార్జిరెడ్డి,బొల్లోజు సత్యనారాయణ,పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## ఆర్టిజన్ల డిమాండ్లు నెరవేర్చకుంటే చీకట్లోకి రాష్ట్రం

**- యాజమాన్యానికి ఆర్టిజన్ల హెచ్చరిక**

**- ఏప్రిల్ 8 నుంచి నిరవధిక సమ్మెకు సన్నద్ధం**




పెద్దపల్లి,మార్చి30:(ప్రజాకలం జిల్లాప్రతినిధి) : తెలంగాణ రాష్ట్ర విద్యుత్ రంగంలో పనిచేస్తున్న ఆర్టిజన్లు,ఆన్ మ్యాన్ మరియు మీటర్ రీడర్ల సమస్యల పట్ల విద్యుత్ యాజమాన్యం ప్రదర్శిస్తున్న ఉదాసీన వైఖరిపై కార్మిక లోకం భగ్గుమంటూ, తెలంగాణ రాష్ట్ర విద్యుత్ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ పిలుపు మేరకు తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం పోరాటాన్ని ఉధృతం చేశారు.గత మార్చి 26న నిర్వహించిన ఒక రోజు ధర్నాకు యాజమాన్యం నుండి ఎలాంటి స్పందన రాకపోవడంతో,కార్మికులు మరోసారి భారీ నిరసన కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా ఆర్టిజన్ జిల్లా చైర్మన్ మల్ల కిషన్ రెడ్డి,ఆన్ మ్యాన్ జిల్లా అధ్యక్షులు ఇరుగురాల రమేష్ మాట్లాడుతూ యాజమాన్యం తమ డిమాండ్లను వెంటనే అంగీకరించని యెడల ఏప్రిల్ 2న రాష్ట్రవ్యాప్తంగా అన్ని సర్కిల్ కార్యాలయాల ముందు వంట–వార్పు కార్యక్రమాన్ని నిర్వహిస్తామని,అప్పటికి కూడా స్పందన లేని పక్షంలో ఏప్రిల్ 8 నుండి రాష్ట్రవ్యాప్తంగా నిరవధిక సమ్మెకు వెళ్తామని యాజమాన్యానికి అల్టిమేటం జారీ చేశారు.ప్రధానంగా ఆర్టిజన్ల స్టాండింగ్ ఆర్డర్‌ను తక్షణమే రద్దు చేసి సర్వీస్ రూల్స్‌ను అమలు చేయాలని,ఆన్ మ్యాన్ కార్మికులను ఆర్టిజన్లుగా గుర్తించి వారిని విద్యుత్ సంస్థలో విలీనం చేసుకోవాలని, అలాగే మీటర్ రీడర్లు మరియు మిగిలి ఉన్న పీస్ రేటు కార్మికులకు పూర్తి స్థాయిలో ఉద్యోగ భద్రత కల్పించాలని వారు డిమాండ్ చేశారు.ఈ ధర్నా కార్యక్రమంలో దాదాపు 100 మందికి పైగా ఆర్టిజన్లు,ఆన్ మ్యాన్, స్పాట్ బిల్లర్లు మరియు పీస్ రేటు కార్మికులు పాల్గొని నిరసన వ్యక్తం చేయగా,అన్ని యూనియన్ల నాయకులు ఈ పోరాటానికి సంఘీభావం ప్రకటించారు.తమ సమస్యలపై ప్రభుత్వం,యాజమాన్యం వెంటనే సానుకూల నిర్ణయం తీసుకోవాలని, లేనిపక్షంలో సమ్మె ద్వారా విద్యుత్ సేవలు నిలిచిపోతే దానికి యాజమాన్యమే బాధ్యత వహించాల్సి ఉంటుందని నాయకులు తీవ్రంగా హెచ్చరించారు.

### కుష్టు రహిత సమాజం కోసం

## ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

**- రాష్ట్ర పరిశీలకులు డాక్టర్ రాజు**

పెద్దపల్లి,మార్చి 30:(ప్రజాకలం జిల్లా ప్రతినిధి)

జిల్లాలో కొనసాగుతున్న ఇంటింటి కుష్టు వ్యాధి నిర్ధారణ కార్యక్రమాన్ని రాష్ట్ర పరిశీలకులు డాక్టర్ రాజు సోమవారం సందర్శించి సమీక్షించారు.ఈ నెల 23 నుంచి ఏప్రిల్ 5 వరకు నిర్వహించనున్న ఈ సర్వేలో భాగంగా,గర్రెపల్లి,రాఘవపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలోని సుగులాంపల్లి,పెద్దకల్వల గ్రామాలలో ఫీల్డ్ సిబ్బంది నిర్వహిస్తున్న తీరును ఆయన స్వయంగా పరిశీలించి తగు సూచనలు చేశారు.అనంతరం జిల్లా వైద్య మరియు ఆరోగ్య అధికారుల కార్యాలయంలో నిర్వహించిన సమీక్షా సమావేశంలో డాక్టర్ రాజు మాట్లాడుతూ కుష్టు వ్యాధిని ప్రారంభ దశలోనే గుర్తించడం ద్వారా శాశ్వత అంగవైకల్యాన్ని నివారించవచ్చని స్పష్టం చేశారు.మార్చి 31-2027 నాటికి భారతదేశం నుండి కుష్టు వ్యాధిని పూర్తిగా నిర్మూలించాలనే లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోందని,ఇందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.




జిల్లా వైద్య మరియు ఆరోగ్య అధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్ మాట్లాడుతూ శరీరంపై ఎక్కడైనా మొద్దుబారిన మచ్చలు లేదా రాగి రంగులో కనిపించే మచ్చలు ఉంటే వెంటనే ఆరోగ్య కార్యకర్తలకు తెలియజేయాలని లేదా సమీప ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యులను సంప్రదించాలని కోరారు.దీనికి సంబంధించిన చికిత్స ప్రభుత్వ ఆసుపత్రుల్లో పూర్తిగా ఉచితంగా అందించబడుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ సుధాకర్ రెడ్డి,రాష్ట్ర పరిశీలకుల బృంద సభ్యులు సకల రెడ్డి,వెంకటేశ్వర చారి, సురేందర్,డి.పి.ఎం.ఓ లు బి.దేవి సింగ్,కె.రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## సర్కారు దవాఖానాలో కార్పొరేట్ వైద్యం

**మాతా శిశు ఆసుపత్రిలో క్లిష్టమైన శస్త్రచికిత్స విజయవంతం : బ్రాహ్మణపల్లి మహిళకు పునర్జన్మ**

పెద్దపల్లి,మార్చి 30:(ప్రజాకలం జిల్లా ప్రతినిధి)

పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని మాతా శిశు ఆసుపత్రిలో వైద్యులు మరో క్లిష్టమైన శస్త్రచికిత్సను విజయవంతంగా నిర్వహించారు.పెద్దపల్లి మండలం బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన 45 సంవత్సరాల మహిళ తీవ్ర కడుపు నొప్పి మరియు అధిక రక్తస్రావంతో జిల్లా ఆసుపత్రికి రాగా,వైద్యులు ఆమెకు సమగ్ర పరీక్షలు నిర్వహించారు. ఈ పరీక్షల్లో ఆమె గర్భాశయంలో పెద్ద గడ్డ ఉన్నట్లు గుర్తించిన వైద్య బృందం,ఆధునిక వైద్య పద్ధతిలో హిస్టరెక్టమీ శస్త్రచికిత్సను నిర్వహించి ఆ గడ్డను విజయవంతంగా తొలగించారు.ఈ సర్జరీలో గైనకాలజిస్ట్ డాక్టర్ అనసూయ, అనెస్తేషియా డాక్టర్ రామం మరియు ఓటి సిబ్బంది చురుగ్గా పాల్గొన్నారు.ఈ సందర్భంగా అద్భుతమైన ప్రతిభ కనబరిచిన వైద్య బృందాన్ని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె. శ్రీధర్ ప్రత్యేకంగా అభినందించారు.అనంతరం సూపరింటెండెంట్ డాక్టర్ కె. శ్రీధర్ ఒక ప్రకటన విడుదల చేస్తూ,పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో కార్పొరేట్ స్థాయి వైద్య



సేవలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.ముఖ్యంగా నవజాత శిశు కేంద్రం సేవలు,2డి ఎకో,ఆధునిక లాప్రోస్కోపిక్ శస్త్రచికిత్సలు, యూరాలజీ మరియు రూట్ కెనాల్ వంటి సేవలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆసుపత్రిలో రోగులకు మెరుగైన సేవలందించడమే తమ ధ్యేయమని,ఈ సేవలు పొందే క్రమంలో ఏవైనా ఇబ్బందులు ఎదురైతే నేరుగా తనను కలవవచ్చని ఆయన సూచించారు. ముఖ్యంగా ఆసుపత్రిలో పారిశుధ్యం,వాష్ రూమ్ల నిర్వహణ లేదా ఇతర సేవల కోసం ఎవరైనా సిబ్బంది డబ్బులు డిమాండ్ చేస్తే వెంటనే నర్సింగ్ సూపరింటెండెంట్‌కు, ఆర్.ఎం.ఓ కు లేదా నేరుగా తనకు ఫిర్యాదు చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

ఫిర్యాదులను కంప్లైంట్ బాక్స్ ద్వారా కూడా అందజేయవచ్చని,బాధ్యులపై తక్షణ చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.ప్రభుత్వ ఆసుపత్రిలో అన్ని రకముల సేవలు పూర్తిగా ఉచితమని,ఎట్టి పరిస్థితుల్లోనూ ఎవరికీ లంచం ఇవ్వరాదని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

### సోమారం గ్రామంలో 33/11 కెవి సబ్ స్టేషన్

## స్థలం మార్చాలని కలెక్టర్‌కు గ్రామస్తుల వినతి



( వరంగల్/ పర్వతగిరి) మార్చి 30, ప్రజాకలం ప్రతినిధి.

వరంగల్ జిల్లా, పర్వతగిరి మండలంలోని సోమారం గ్రామానికి మంజూరైన 33/11 కెవి సబ్ స్టేషన్ నిర్మాణ స్థలంపై గ్రామస్తులు అభ్యంతరం వ్యక్తం చేశారు. ప్రతిపాదిత స్థలాన్ని మార్చాలని కోరుతూ గ్రామస్తులు జిల్లా కలెక్టర్‌కు ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. సోమవారం గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ వడ్లకొండ ఎల్ల గౌడ్, జంగిలి బాబు, జిల్లా కనకయ్య, జిల్లా వెంకటేశ్వర్లు తదితరులు కలెక్టర్‌ను కలిసి వినతి పత్రం సమర్పించారు. ప్రస్తుతం సబ్ స్టేషన్ నిర్మాణానికి ఎంపిక చేసిన ప్రదేశం తెలంగాణ గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమ పాఠశాల మరియు కళాశాల సమీపంలో ఉండటంతో పాటు, నీరు నిలిచే ప్రమాదం ఉన్న ప్రాంతమని వారు తెలిపారు. గతంలో ఇదే ప్రదేశంలో డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల నిర్మాణం చేపట్టలేకపోయిన కారణం కూడా నీరు నిలిచే సమస్యేనని గుర్తు చేశారు. అలాంటి ప్రాంతంలో సబ్ స్టేషన్ నిర్మిస్తే భవిష్యత్తులో సాంకేతిక సమస్యలు తలెత్తే అవకాశముందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ స్థలాన్ని ఎస్టీ హాస్టల్ క్రీడా ప్రాంగణం, నర్సరీ అభివృద్ధి వంటి అవసరాలకు వినియోగించుకోవచ్చని సూచించారు. దానికి బదులుగా గ్రామంలోని డంపింగ్ యార్డ్ పక్కన ఉన్న ఎత్తైన ప్రభుత్వ భూమి సబ్ స్టేషన్ నిర్మాణానికి అనుకూలమని పేర్కొన్నారు. అలాగే 272 సర్వే నెంబర్‌లో కూడా ప్రభుత్వ భూమి అందుబాటులో ఉందని, ఆ ప్రాంతాన్ని పరిశీలించాలని కోరారు.రెండు ప్రదేశాలు ప్రభుత్వ భూము లేనని, ప్రజల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని సరైన ప్రణాళికతో నిర్ణయం తీసుకోవాలని అధికారులను విజ్ఞప్తి చేశారు.ఈ విషయంపై జిల్లా అధికారులుసమగ్రంగా పరిశీలించి తగిన నిర్ణయం తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## విద్యార్థినిగా మారి ఆకతాయిలకు చెక్ పెట్టిన టేకుమట్ల మహిళా ఎస్సై అముల్యా

**విద్యార్థినుల భద్రత కోసం వినూత్న చర్యలు - పోలీసులపై ప్రజల్లో పెరిగిన నమ్మకం**

భూపాలపల్లి జిల్లా ,( టేకుమట్ల)

మార్చి 30 ప్రజాకలం ప్రతినిధి

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో విద్యార్థినుల భద్రత కోసం పోలీసులు తీసుకున్న వినూత్న చర్య ప్రజల్లో విశేషంగా చర్చనీయాంశమైంది. టేకుమట్ల మహిళా ఎస్సై అమూల్య, విద్యార్థిని వేషధారణలో పరీక్షా కేంద్రం వద్ద ప్రత్యక్షమై ఆకతాయిల ఆటకు చెక్ పెట్టారు.పరీక్షా కేంద్రాల వద్ద విద్యార్థినులను వేధిస్తున్నారనే సమాచారం అందుకున్న వెంటనే, పరిస్థితిని స్వయంగా తెలుసుకుని చర్యలు తీసుకోవాలని ఆమె నిర్ణయించారు. ఖాకీ యూనిఫాం వదిలి, సాధారణ విద్యార్థినిలా ఎరుపు రంగు డ్రెస్సులో చేతిలో పుస్తకాలు పట్టుకుని పరీక్షా కేంద్రానికి వెళ్లారు.విద్యార్థినుల భద్రతపై ప్రత్యేక దృష్టి సారించిన పోలీసులు, పరీక్షా కేంద్రాల వద్ద పర్యవేక్షణను మరింత కట్టుదిట్టం చేశారు. ఈ చర్యతో అక్కడి పరిసరాల్లో శాంతి నెలకొనడంతో పాటు, విద్యార్థినులు ధైర్యంగా పరీక్షలకు హాజరయ్యే పరిస్థితి ఏర్పడింది.మహిళల భద్రతకు పోలీసులు ఎంత ప్రాధాన్యత ఇస్తున్నారో ఈ ఘటన మరోసారి స్పష్టం చేసింది. అవసరమైతే ఎలాంటి పరిస్థితుల్లోనైనా ప్రజల రక్షణ కోసం పోలీసులు ముందుండి పనిచేస్తారని మహిళా ఎస్సై అమూల్య చర్య ద్వారా స్పష్టమైంది.స్థానికులు ఆమె ధైర్యాన్ని,



సమయస్ఫూర్తిని అభినందిస్తూ, ఇటువంటి చర్యలు సమాజంలో భద్రతను పెంపొందించడంలో కీలకంగా ఉంటాయని పేర్కొన్నారు. ఈ సంఘటన ఆకతాయిలకు గట్టి హెచ్చరికగా నిలిచిందని, ఇకపై ఇలాంటి వేధింపులకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని పోలీసులు హెచ్చరించారు.

### ఎక్సలెన్స్ అచీవ్ మెంట్ ఇన్ స్పోర్ట్స్ జాతీయ

## అవార్డు అందుకున్న శ్రీనివాస్

**- పంజాబ్ లోని అమృత్ సర్లో అవార్డు ప్రధానం**




జగిత్యాల ప్రతినిధి మార్చి 30 (ప్రజా కలం)

పంజాబ్ రాష్ట్రంలోని అమృత్ సర్ లో యూత్ ఒ స్పోర్ట్స్ డెవలప్మెంట్ అసోసియేషన్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించిన ఎక్సలెన్స్ అచీవ్ మెంట్ అవార్డు 2025 -26 స్పోర్ట్స్ అచీవ్ మెంట్ విభాగంలో తెలంగాణ రాష్ట్రం లోని జగిత్యాల జిల్లా కు చెందిన కరాటే మాస్టర్ మర్రిపెల్లి శ్రీనివాస్ నిర్వాహకుల చేతుల మీదుగా అందుకున్నారు. ఈ మేరకు శ్రీనివాస్ మాట్లాడుతూ జాతీయ స్థాయిలో యూత్ ఒ స్పోర్ట్స్ డెవలప్మెంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించే ఈ కార్యక్రమం లో తెలంగాణ రాష్టం నుండి ఎంపికై ఈ అవార్డు అందుకోవటం చాలా గర్వకారణం అని అన్నారు. జాతీయ స్థాయి అవార్డు అందుకున్న సందర్భంగా శ్రీనివాస్ ను జగిత్యాల డి వై ఎస్ ఓ డాక్టర్ రవి కుమార్,ఉమ్మడి జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు మహిపాల్, జనార్దన్ రెడ్డి, ఎస్ జి ఎఫ్ సెక్రటరీ చక్రధర్ రావు,పెటా జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పడాల విశ్వప్రసాద్, అశోక్,ఒకినావా మార్షల్ ఆర్ట్స్ అకాడమి డిప్యూటీ గ్రాండ్ మాస్టర్ వసంత్ కుమార్,పీడీ లు కృష్ణ ప్రసాద్, లక్ష్మి రాం నాయక్, సీనియర్ కరాటే మాస్టర్ లు మరిపెల్లి లింగయ్య, ఆనంతుల. కాంతారావు తదితరులు అభినందించారు.

## అన్నారం గ్రామంలో టిడిపి జెండా స్థలంపై అక్రమ నిర్మాణం

**టిడిపి సీనియర్ నేత లూనావత్ బిక్ష నాయక్**



( వరంగల్/ పర్వతగిరి) మార్చి 30, ప్రజాకలం ప్రతినిధి.

అన్నారం గ్రామంలో టీడీపీ జెండా స్థలంపై అక్రమ నిర్మాణాలు జరిగాయని స్థానిక టీడీపీ సీనియర్ నేత లూనవత్ బిక్షనాయక్ ఆరోపించారు. గ్రామానికి చెందిన వజినేపల్లి నారాయణ 35 సంవత్సరాల క్రితం జెండా గద్దె కోసం విరాళంగా ఇచ్చిన స్థలాన్ని కొందరు వ్యక్తులు ఆక్రమించి, గ్రామపంచాయతీ అనుమతి లేకుండా రెండు గదులు నిర్మించారని వారు తీవ్ర స్థాయిలో ఆరోపించారు. గ్రామానికి చెందిన మోటపోతుల రాములు, సురేష్, సారంగపాణి కలిసి జెండా గద్దెను తొలగించి మరిన్ని గదులు నిర్మించేందుకు కూడా ప్రయత్నిస్తున్నారని ఆయన ఆరోపించారు. విద్యుత్ శాఖ అనుమతి లేకుండానే మీటర్ ఏర్పాటు చేశారని కూడా విమర్శించారు. ఈ అంశంపై తెలుగు దేశం పార్టీ ఆధ్వర్యంలో అధికారులకు ఫిర్యాదు చేస్థామని హెచ్చరించారు, అక్రమ నిర్మాణాలను వెంటనే కూల్చివేయాలని డిమాండ్ చేశారు. అదే స్థలంలో భవిష్యత్తులో ప్రయాణికుల కోసం బస్టాండ్ షెడ్ ఏర్పాటు చేస్తామని పార్టీ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు జనగాం లక్ష్మణ్ రామసాని కృష్ణ, గొల్లపెల్లి మహేందర్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన మండల కాంగ్రెస్ అధ్యక్షులు, పర్వతగిరి సర్పంచ్.



( వరంగల్/ పర్వతగిరి) మార్చి 30, ప్రజాకలం ప్రతినిధి.పర్వతగిరి మండల కేంద్రానికి చెందిన చిన్నపెల్లి ఐలయ్య (జిపి కార్మికుడు), మొగిలి సరోజన అనారోగ్యంతో మృతిచెందగా వారి ఇంటికి వెళ్లి పార్థివ దేహానికి నివాళులర్పించి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం తెలిపి, పార్టీ పరంగా ప్రభుత్వపరంగా ఆదుకుంటామని భరోసా కల్పించిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జాటోత్ శ్రీనివాస్ నాయక్, పర్వతగిరి సర్పంచ్ చిదురు శంకర్. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ చింతకుంట్ల అనిత రమేష్, గ్రామ పార్టీ అధ్యక్షులు కుసం రామ్‌చందర్, వార్డు సభ్యులు పుల్లూరి రజనీకాంత్, జనగాం వెంకటేశ్వర్లు, నాయకులు రావుల రాజు, నీరటి వెంకన్న, నారెడ్ల సమ్మయ్య, జంగ మల్లేష్, చేదురు మల్లేష్, చీదురు తిరుపతి, బోట్ల కనకరాజు, బోట్ల వెంకన్న తధితరులు పాల్గోనారు.

## గుండెపోటుతో గవర్నమెంట్ టీచర్ మృతి



( వరంగల్/పర్వతగిరి) మార్చి 30, ప్రజాకలం ప్రతినిధి. విధులు నిర్వహిస్తూనే గుండెపోటుతో ప్రభుత్వ ఉపాధ్యాయుడు మృతి చెందిన ఘటన వరంగల్ జిల్లా పర్వతగిరి మండలంలోని టూక్యా నగర్ ప్రాథమిక పాఠశాలలో జరిగింది. గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో టీచర్ గా పనిచేస్తున్న చంద్రశేఖర్ (46) సోమవారం ఉదయం పాఠశాలకు హాజరయ్యాడు. ఈ క్రమంలో తరగతిగదిలో గుండెపోటుతో కుప్పకూలాడు. గమనించిన స్థానికులు నెక్కొండలోని ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు ధృవీకరించారు.

## మల్హర్ లారీ టిప్పర్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక

### - అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికైన లకావత్ సవేందర్



మల్హార్, మార్చి 30 ప్రజాకలం ప్రతినిధి : మల్హార్ రావు మండల టిప్పర్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక ఆదివారం మండలంలోని కొయ్యూర్ గ్రామంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా లకావత్ సవేందర్, ఉపాధ్యక్షులుగా శనిగరం రమేష్, ప్రదాన కార్యదర్శిగా అజ్మీర రవి నాయక్, కార్యదర్శిగా అవిర్నేని రమేష్ రావు, కోశాధికారిగా శనిగరం బాపు, గౌరవ అధ్యక్షులుగా ఎండి తాజోద్దీన్, అవిర్నేని పురుషోత్తం రావు, వేముల రాజమల్లు, ముఖ్య సలహాదారులుగా అయిత సంపత్ రెడ్డి, పోటు రమేష్ ఎన్నికయ్యారు.

## స్వయం సంఘాలకు ఉల్లాస్ పరిక్షలు



మల్హార్, మార్చి 30 ప్రజాకలం ప్రతినిధి

మండలంలోని తాడిచర్ల, రుద్రారం గ్రామంలో ఆదివారం డిఆర్డిఏ సెర్ఫ్ ఆద్వర్యంలో స్వయం సహాయక సంఘ సభ్యులకు ఉల్లాస్ పరిక్షలు నిర్వహించారు. నిరక్షరాస్యులైన స్వయం సహాయక సభ్యులకు చదవడం, రాయడం ఇతరులపై ఆధారపడకుండా తమ సంతకం తామే పెట్టుకునేలా, బస్సు బోర్డులు చదివేలా మరియు చిన్న చిన్న లెక్కలు చేసుకునేలా స్వయం సహాయక సంఘ సభ్యులను తీర్చిదిద్దడమే ఉల్లాస్ పరిక్ష ఉద్దేశం అని డిఆర్డీఏ సెర్ఫ్ అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు బండి స్వామి, చంద్రగిరి సంపత్, డిఆర్డీఏ సెర్ఫ్, ర హెచ్ఎంలు, వివోఏలు సిసిలు పాల్గోన్నారు.

## తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం జిల్లా నాయకుల అరెస్టు...




మల్హార్, మార్చి 30 ప్రజాకలం ప్రతినిధి. తెలంగాణ రాష్ట్ర ఉద్యమ కారుల ఫోరం భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు యాదండ్ల గట్టయ్య యాదవ్, ప్రదాన కార్యదర్శి ముడితనపెల్లి ప్రభాకర్ ను సోమవారం కొయ్యూరు పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు మానిఫేస్టోలో పెట్టిన హామీలు నెరవేర్చాలని ఉద్యమ కారులను గుర్తించేందుకు వెంటనే సబ్ కమిటీ ఏర్పాటు చేయాలని కోరారు. ఉద్యమ కారులకు పెన్షన్లు, 250 గజాల ఇంటి స్థలం, సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి ట్రైన్, బస్ పాస్ ఇచ్చి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ఉద్యమ కారుల అరెస్టు ను తీవ్రంగా ఖండించారు. తెలంగాణ ఉద్యమ కారుల పట్ల ప్రభుత్వం నిర్బంధాలు మానుకొని సానుకులంగా స్పందించి ఉద్యమకారులకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

## అవార్డులు అధికారుల కృషికి కొలమాని

### రాష్ట్ర ప్రొహిబిషన్ ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు




నిర్మల్ మార్చి30 (ప్రజా కలం జిల్లా ప్రతినిధి) ఇటీవలే నిర్మల్ జిల్లాకు రెండు స్కోచ్ అవార్డులు లభించినందున, జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, రాష్ట్ర ప్రొహిబిషన్, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావును హైదరాబాదులో ఖానాపూర్ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ తో కలిసి మర్యాదపూర్వకంగా కలిశారు జిల్లాకు రెండు విభాగాల్లో స్కోచ్ అవార్డులు లభించడం ఎంతో గర్వకారణం అని అవార్డులు అధికారుల కృషికి కొలమానలనిరాష్ట్ర ప్రొహిబిషన్ ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రశంసించారు. పొనికివనం, ఏర్పాటు అమ్మ రక్షిత కార్యక్రమం అమలు విజయవంతంగా కొనసాగిస్తున్నందుకు అధికారులను మెచ్చుకున్నారు. మున్ముందు ఇదే స్ఫూర్తితో పనిచేసి జిల్లాకు మరింత పేరు తీసుకురావాలని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, జిల్లాలో వినూత్న కార్యక్రమాలు అమలుపరిచేందుకు ప్రోత్సాహం అందిస్తూ, మార్గ నిర్దేశం చేసిన ముఖ్యమంత్రికి, మంత్రి జూపల్లి, సీతక్క, దామోదర రాజనరసింహ లకు కృతజ్ఞతలు తెలియజేశారు. మంత్రిని కలిసిన వారిలో డి ఆర్ డి ఓ విజయలక్ష్మి, జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి రాజేందర్, తదితరులు ఉన్నారు.

# ధాన్యం కొనుగోలు పక్కాగా నిర్వహించేందుకు అవసరమైన చర్యలు

### - స్థానిక ప్రజాప్రతినిధుల చేతుల మీదుగా ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభం
### - ధాన్యం కొనుగోలుపై నిర్వహించిన సన్నాహక సమావేశంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

ఖమ్మం, మార్చి 30(ప్రజా కలం న్యూస్ )

యాసంగి (రబీ) 2025-26 ధాన్యం కొనుగోలు పక్కాగా నిర్వహించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు.కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన యాసంగి (రబీ) 2025-26 సీజన్ ధాన్యం కొనుగోలు సన్నాహక సమావేశంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి తో కలిసి పాల్గొన్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ప్రస్తుత యాసంగి సీజన్ నుంచి ధాన్యం కొనుగోలు వివరాలతో పాటు రైతులకు జరిగే చెల్లింపులను కూడా రెగ్యులర్ గా మానిటర్ చేయడం జరుగుతుందని, రైతులకు చెల్లింపు జరిగినప్పుడే మన బాధ్యత పూర్తవుతుందని అన్నారు. ఐకేపి ద్వారా ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో రైతులకు చెల్లింపులు ఆలస్యం అవుతున్నాయని, దీనిని ఇంప్రూవ్ చేసుకోవాలని కలెక్టర్ సూచించారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చే నాణ్యమైన ధాన్యం వెంటనే కొనుగోలు చేసి సంబంధిత రైస్ మిల్లులకు వెంటనే తరలించి రైతులకు సకాలంలో చెల్లింపులు జరిగేలా చూడాలని అన్నారు. ఐకేపి నిర్వాహకులతో ప్రత్యేకంగా సమావేశం నిర్వహించి ప్రత్యేకంగా రివ్యూ తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

గన్ని బ్యాగులు మిల్లర్ల నుంచి పూర్తి స్థాయిలో సేకరించాలని కలెక్టర్ అన్నారు. ధాన్యం రవాణా వాహనాలు సరిగ్గా ఉండేలా చూడాలని, ప్రతి వాహనానికి జిపిఎస్ ట్రాకింగ్ ఏర్పాటు చేయాలని అన్నారు.

అకాల వర్షాల వల్ల పంట నష్టం కాకుండా కొనుగోలు కేంద్రాల వద్ద టార్పాలిన్ కవర్లను అందుబాటులో పెట్టుకోవాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన తేమ యంత్రాలు, ఇతర ఇన్ ఫ్రా అందుబాటులో ఉందో లేదో క్రాస్ చెక్ చేసుకోవాలని కలెక్టర్ సూచించారు.

రైస్ మిల్లర్లతో ప్రత్యేకంగా సమావేశం నిర్వహించి రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన



మేరా ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో పెట్టాలని అన్నారు. గత అనుభవాలు దృష్టిలో ఉంచుకుని ఇబ్బందికరమైన కేంద్రాలలో ఎటువంటి సమస్యలు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. రాబోయే వారం రోజులలో పూర్తి స్థాయిలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను స్థానిక ప్రజా ప్రతినిధుల ఆధ్వర్యంలో ప్రారంభించాలని కలెక్టర్ ఆదేశించారు.

అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాలకు కేటాయించిన టార్పాలిన్ ఎత్తు ప్రాంతంలో పెట్టాలని అన్నారు. వేసవి ఉష్ణోగ్రత పెరుగుతున్న నేపథ్యంలో కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు నీడ ఉండే విధంగా టెంట్ ఏర్పాటు చేయాలని, రైతులు ఎవరికీ వడదెబ్బ తగలకుండా అవసరమైన జాగ్రత్తలు పాటించాలని అదనపు కలెక్టర్ సూచించారు.

ప్రతి కోనుగోలు కేంద్రం వద్ద నోటీస్ బోర్డు ఏర్పాటు చేసి అందుబాటులో ఉన్న గన్ని సంచులు, టార్పాలిన్ కవర్లు, కొనుగోలు చేసిన ధాన్యం వివరాలు ఎప్పటికప్పుడు అప్ డేట్ చేయాలని అన్నారు. కొనుగోలు కేంద్రాలకు వచ్చే రైతులకు టోకెన్ జారీ చేయాలని, గన్ని బ్యాగుల వివరాలను ఎప్పటికప్పుడు రిజిస్టర్ లో నమోదు చేయాలని అన్నారు.

ఈ సమావేశంలో జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి చందన్ కుమార్, జిల్లా పౌర సరఫరాల సంస్థ మేనేజర్ శ్రీలత, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి డి. పుల్లయ్య, డిసిఓ గంగాధర్, జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారి ఎం.ఏ. అలీం, మండల ప్రత్యేక అధికారులు, కొనుగోలు కేంద్రాల ఇంచార్జులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## బుగ్గోనిగూడలో ఇందిరమ్మ ఇల్లు ప్రారంభించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

### - పాల్గొన్న మాజీ ఎంపీపీ ఎం శివశంకర్ గౌడ్



నందిగామ మార్చ్ 30 (ప్రజా కలం):ప్రతినిధి

నందిగామ మండల పరిధిలోని బుగ్గోనిగూడ గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు నూతన గృహప్రవేశం ఘనంగా జరిగింది. గ్రామ సర్పంచ్ బుగ్గ సాలయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన షాద్నగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ నూతన గృహప్రవేశాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే శెంకర్ మాట్లాడుతూ పేదల సొంతయింటి కలను నిజం చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. ఇలాంటి గృహ పథకాల ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో ప్రజల జీవన స్థాయి మెరుగుపడుతుందని పేర్కొన్నారు.

గ్రామ అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్, మండల పార్టీ అధ్యక్షుడు నరసింహ యాదవ్, ఉప సర్పంచ్ బుగ్గ బేబీ అనిల్, గ్రామ వార్డు సభ్యులు గ్రామ పెద్దలు మరియు శ్రీశైలం, గొల్లపల్లి అశోక్, మాజీ సర్పంచ్ బియ్యని రజినిత వీరేందర్ గౌడ్, మాజీ ఎంపీటీసీ దేపల్లె కుమార్ స్వామి గౌడ్, చేగురు ఉపసర్పంచ్ ఆవుల శివశంకర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పసుల బుచ్చయ్య, గుండాల సాములయ్య, బుగ్గ నరసింహ, బుగ్గ శ్రావణ్, బుగ్గ భాస్కర్, గుల్ల రామచంద్ర, బుగ్గ కుమార్, వార్డు సభ్యులు బుగ్గ నవనీత నరసింహ, బుగ్గ భాస్కర్, బుగ్గ ప్రభాకర్, బుగ్గ మాదేవి, బుగ్గ రమేష్, బండోనీగూడ గ్రామ కమిటీ అధ్యక్షుడు జాలగూడెం రాజు, ఉపాధ్యక్షుడు యాదయ్య, ఎం భాస్కర్ గౌడ్, టీచర్ పాండు, పాల్గొని, కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. గ్రామ ప్రజలు, నాయకులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## బాధితుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా గ్రీవెన్స్ డే కార్యక్రమం

### - గ్రీవెన్స్ డే ద్వారా ప్రజా సమస్యలకు పారదర్శకంగా తక్షణ పరిష్కారం
### - జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రజా ఫిర్యాదులు స్వీకరించిన జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల

నిర్మల్ మార్చి30 (ప్రజా కలం జిల్లా ప్రతినిధి) జిల్లా పోలీసు ముఖ్య కార్యాలయంలో సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమానికి నిర్మల్ డివిజన్ పరిధిలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి ఫిర్యాదులు స్వీకరించి వెంటనే పిర్యాదు దారుల ముందే సంబంధిత పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ల ద్వారా బాధితులకు చట్టపరంగా అందాల్సిన సహాయాన్ని అందిస్తూ వారి సమస్యలను పరిష్కరించాలని జిల్లా ఎస్పీ ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువ చేయడమే లక్ష్యంగా, ప్రజా సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేయడం జరుగుతుందని, పోలీస్ అధికారులు, సిబ్బంది పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా ప్రవర్తించి, వినతులు, ఫిర్యాదులు స్వీకరించి, అవసరమైతే క్షేత్ర స్థాయిలో పరిశీలించి చట్ట ప్రకారం బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలన్నారు.తద్వారా ఫిర్యాదుదారునికి పోలీస్ శాఖపై భరోసా, నమ్మకం కలుగుతుందన్నారు. గ్రీవెన్స్ డే లో వచ్చిన ఫిర్యాదులు ఆన్ లైన్ లో పొందుపరుస్తూ ఏ మేరకు పరిష్కారం అయ్యాయో అని ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ ప్రజలకు మరింత సమర్థవంతంగా సేవలందించడం జరుగుతుందని అన్నారు.గ్రీవెన్స్ డే ద్వారా ప్రజలు నేరుగా వారి సమస్యలను



మా దృష్టికి తీసుకురావడం ద్వారా సాధ్యమైనంత త్వరగా వాటిని పరిష్కరించేలా చూస్తామని ఎస్పీ తెలిపారు.గ్రీవెన్స్ డేలో వచ్చిన ప్రతి ఫిర్యాదు పైన సంబంధిత పోలీసు స్టేషన్ అధికారులకు వెంటనే ఆదేశాలు జారీ చేసి, ఫాలోఅప్ చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.సమస్యల పరిష్కారంలో ఆలస్యం జరగకుండా పర్యవేక్షణ చేస్తామని హామీ ఇచ్చారు.

బాధితులకు సత్వర న్యాయం జరిగేలా పారదర్శక విధానంలో చర్యలు తీసుకోవడమే మా ప్రధాన లక్ష్యం అని పేర్కొన్నారు.

## అగ్నివీర్ లో నియామకాలు

### అర్హత కలిగిన యువకులు సద్వినియోగం చేసుకోవాలి జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ ఐపిఎస్

భూపాలపల్లి జిల్లా, మార్చి 30 ప్రజాకలం ప్రతినిధి

ఇండియాన్ అర్మీ అగ్నివీర్ నియామకాలు 2027 కోసం ఆన్లైన్ లో



ధరఖాస్తులు ప్రారంభమైనట్లు భూపాలపల్లి జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ ఐపిఎస్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. దేశ రక్షణలో బాగస్వాములు కావాలనుకునే యువత ఇండియన్ ఆర్మీలో చేరాలని అన్నారు. ఆసక్తి కలిగిన యువత ఇండియన్ ఆర్మీ అధికారిక వెబ్సైట్ జాయిన్ ఇండియన్ ఆర్మీ పోర్టల్ ద్వారా ఫిబ్రవరి 2026 నుండి 01 ఏప్రిల్ 2026 వరకు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవచ్చు అని అభ్యర్థులు దరఖాస్తు చేసుకునే ముందు అధికారిక నోటిఫికేషన్ను పూర్తిగా చదవాలని, అవసరమైన పత్రాలు సిద్ధం చేసుకోవాలని సూచించారు. అలాగే, ఎంపిక ప్రక్రియలో రాత పరీక్ష, శారీరక సామర్థ్య పరీక్షలు, వైద్య పరీక్షలు వంటి దశలు ఉంటాయని తెలిపారు. అర్హత కలిగిన యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని, దేశసేవలో భాగస్వాములు కావాలని సూచించారు. యువత శారీరక దారుఢ్యంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, నిత్య వ్యాయామం, పరుగు, ఆరోగ్యకరమైన ఆహారం అలవాటు చేసుకోవాలని సూచించారు. దరఖాస్తు విధానం, ఎంపిక ప్రక్రియ, పరీక్షల తేదీలు మరియు ఇతర పూర్తి వివరాల కోసం పై అధికారిక వెబ్సైట్ను సందర్శించగలరని జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ పేర్కొన్నారు.

## తాడిచెర్ల పిహెచ్ సి లో వైద్య శిబిరం




మల్హార్, మార్చి 30 ప్రజాకలం ప్రతినిధి మండల కేంద్రమైన తాడిచెర్ల లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల ప్రణాళికలో బాగంగా జిల్లా వైద్య ఆరోగ్య ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు సోమవారం వైద్యధికారి వినయ్ భాస్కర్ ఆధ్వర్యంలో స్పెషలిస్ట్ వైద్యాధికారులతో ప్రత్యేక వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వివిధ వ్యాధులతో బాధపడుతున్న 164 మంది రోగులకు ప్రత్యేక పరిక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేసినట్లు వైద్యాధికారి డాక్టర్ వినయ్ భాస్కర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో స్పెషలిస్ట్ వైద్యాధికారులతో పాటు ఏఎన్ఎం లు ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలి

### - జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు



నిర్మల్ మార్చి 30 (ప్రజా కలం జిల్లా ప్రతినిధి)

ప్రజావాణి దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ ఉండాలని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు అధికారులను ఆదేశించారు.

సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్ తో కలిసి పాల్గొన్నారు. ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను వారు స్వయంగా స్వీకరించారు.

ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి, తక్షణమే స్పందించాలని అధికారులకు సూచించారు. మండలాల వారీగా పెండింగ్ లో ఉన్న ప్రజావాణి దరఖాస్తులకు సంబంధించి సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. ప్రజల సమస్యలను సంబంధిత శాఖలు సమన్వయంతో పరిష్కరించేలా పనిచేయాలని సూచించారు.

ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా, ప్రజలు విద్య, వైద్యం, ఇందిరమ్మ ఇండ్లు, పింఛన్లు, భూ సమస్యలకు సంబంధించి దరఖాస్తులను అదనపు కలెక్టర్లకు సమర్పించారు. ఈప్రజావాణి కార్యక్రమంలో ఆర్డీఓ రత్నకళ్యాణి, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్మీ ఉచిత కోచింగ్ సెంటర్ లో పేర్లు నమోదు చేసుకోండి :ఎక్స్ ఆర్మీ మహేష్

వనపర్తి : వనపర్తి డిస్టిక్ లో జై జవాన్ జై కిసాన్ ఫ్రీ డిఫెన్స్ అకాడమీ మొదలవుతుంది అకాడమీ కోచ్ సెల్ నెంబర్ 7093980623పేదింటి రైతన్న బిడ్డల కలలను, ఆశయాలను, తీర్చేందుకు ఫ్రీ ఫిజికల్ ట్రైనింగ్, ఫ్రీ ఎడ్యుకేషన్, హాస్టల్ వసతి కల్పించబడుతుంది, అగ్ని వీర్ ఆర్మీ భారత సైన్యంలో అగ్ని వీర్ నియామకాలు 25000+ ఖాళీలు ఉన్నాయి ఫిబ్రవరి 13 నుండి మొదలుకొని ఏప్రిల్ 1వ తేదీ ముగియనున్నాయి, కాబట్టి 10వ తరగతి, ఇంటర్ పాసైన విద్యార్థులు, వయసు 17, 1/2 నుండి 22 ఏండ్ల మధ్య ఉండాలి (01 జులై 2005- 01 జూలై 2009 మధ్య జన్మించి ఉండాలి, ఇందుట్లో గాను పోస్టులు జనరల్ డ్యూటీ, టెక్నికల్, క్లర్క్, ట్రేడ్స్ మెన్, నర్సింగ్, నర్సింగ్ అసిస్టెంట్ ,ఉమెన్ మిలట్రీ పోలీస్, ఒక వ్యక్తి రెండు పోస్టులకు అప్లికేషన్ చేసుకోవచ్చు టెన్త్ క్లాస్ ఉన్నవాళ్లు జనరల్ డ్యూటీ, ట్రేడ్స్ మాన్, కు అప్లై చేసుకోవచ్చు. ఇంటర్ ఎంపీసీ ఉన్నవాళ్లు టెక్నికల్, బైపిసి ఉన్నవాళ్లు నర్సింగ్ అసిస్టెంట్, నర్సింగ్, క్లర్క్, అండ్ జనరల్ డ్యూటీకి కూడా అప్లికేషన్ చేసుకోవచ్చు, (నర్సింగ్ అసిస్టెంట్, నర్సింగ్) పర్మనెంట్డ్యూటీ అగ్ని వీర్ఆర్మీ లాస్ట్ డేట్ ఏప్రిల్1లోగా ముగియబోతుంది, కాబట్టి ప్రతి ఒక్కరు హరహత ఉన్న అభ్యర్థులు ఆన్లైన్ అప్లికేషన్ చేసుకోగలరు

# వార్ ఎఫెక్ట్ : పీఎన్జీకి పెరుగుతున్న డిమాండ్



హైదరాబాద్ : ఇరాన్ యుద్ధం మొదలై మూడూ వారాలు దాటిపోయింది. మనంసిలెండర్ గ్యాస్ సిలిండర్లు బుక్ చేసుకుని వాటి కోసం ఎదురు చూస్తూ.. రెండు వారాలు దాటిపోతోంది. అయినా కొన్ని చోట్ల సిలిండర్లు డెలివరీ అవ్వలేదు. యుద్ధం పుణ్యమా అని ముందు ముందు పరిస్థితి ఎలా ఉండబోతోందో కూడా తెలీడం లేదు. ప్రభుత్వం కూడా నెమ్మదిగా అసలు విషయాన్ని చెబుతోంది. రాబోయే రోజుల్లో సిలెండర్ సరఫరాకు ఇబ్బంది అవుతుందని ప్రజలు ప్రత్యామ్నాయాల వైపు వెళ్లాలంటోంది.. అందులో భాగంగా పైపుల ద్వారా సరఫరా చేసే సహజవాయివు ఉపయోగించాలని సూచిస్తోంది. ఇంతకీ హైదరాబాద్‌లో పైప్ నేచురల్డ్ గ్యాస్ కనెక్షన్ ఎలా పొందాలి... ఈ తరుణంలో సగటు మధ్యతరగతి యజమానికి వచ్చే ప్రధాన సందేహం ఒక్కటే.. "అసలు ఈ పైప్ గ్యాస్ కనెక్షన్ తీసుకోవడం వల్ల మనకేమైనా పైసా ఆదా అవుతుందా? లేక ఉన్న సిలిండరే బెటరా?'' భాగ్యనగరంలో ఇప్పుడు అక్కడక్కడా రోడ్ల వక్కన వసుపు రంగు పైవులు కనిపిస్తున్నాయి. ఇళ్ల ముందర మీటర్లు బిగిస్తున్నారు. అవును.. నగరంలో పైప్డ్ నేచురల్ గ్యాస్ నెమ్మదిగా విస్తరిస్తోంది. హైదారబాద్‌లో పీఎన్జీ కనెక్షన్లు పొందాలంటే ... ఉన్న ఒకే ఒక్క ఆప్షన్ భాగ్యనగర్ గ్యాస్ లిమిటెడ్. ఇది గెయిల్ హెచ్‌పీసీఎల్ సంయుక్త సంస్థ. పైప్డ్ గ్యాస్ కనెక్షన్ పొందడానికి ముందు మనం చూసుకోవాలసింది. ఆ ప్రాంతంలో సహజవాయి పైప్‌లైన్లు ఉన్నాయా? లేదా..? అని.. మీ ప్రాంతంలో పైపులైన్ ఉన్నట్లైతే భాగ్యనగర్ గ్యాస్ లిమిటెడ్‌లో అప్లై చేయాలి. కనెక్షన్ మొత్తానికి సరిపడా డిపాజిట్ చెల్లిస్తే.. ఇన్‌స్టేషన్ పూర్తయ్యాక.. గ్యాస్ కనెక్షన్ యాక్టివ్ అవుతుంది. మీరు అపార్ట్‌మెంట్‌లో నివసించేట్లైతే.. దానికి ఆ అపార్ట్‌మెంట్ అసోసియేషన్ పర్మిషన్ కావాలి.

కొన్ని సందర్భాల్లో ఇంటి లోపల పైప్‌లైన్ వేసే పని ఉంటే అదనంగా 5,000 10,000 వరకు ఖర్చు కావచ్చు.

అయితే, ఇప్పటికీ సిటీలో ఒఖఉ సిలిండర్లే ఎక్కువ ఉన్నాయి. మొత్తం గ్యాస్ కనెక్షన్‌లలో ఉన్నవి కేవలం 9-10శాతం మాత్రమే. నగరంలో 33లక్షల ఒఖఉ సిలిండర్లు ఉంటే.. కనెక్షన్లు సంఖ్య ఓ 3లక్షల వరకూ ఉంది. అయితే ఇప్పుడే నెమ్మదిగా ఇది విస్తరిస్తోంది.

**సిలెండర్ వర్సెస్ పీఎన్జీ రెండింట్లో ఏది బెస్ట్..?**

ప్రస్తుతం ఉన్న యుద్ధ పరిస్థితుల కారణంగా దిగుమతులు కష్టమై.. ప్రభుత్వం అందరికీ వేగంగా సిలిండర్లు ఇవ్వలేకపోతోంది. ప్రస్తుతం ఉన్న నిల్వలు అయిపోతే.. ముందు ముందు పరిస్థితి తీవ్రం కావొచ్చు. అందుకే ప్రభుత్వం ఖఔఉ కనెక్షన్లు ప్రోత్సహిస్తోంది. ఎల్పీజీతో పోల్చితే దానిపై ఒత్తిడి తక్కువ. ప్రభుత్వం సరఫరా కష్టాలను తప్పించుకోవడానికి జనాలను ఖఔఉ తీసుకోమని చెబుతోంది. మరి అది తీసుకోవడం వల్ల ఏంటి లాభం. అది ఏమైనా ఒఖఉ కన్నా తక్కువుకు వస్తుందా.. ఓ మధ్యతరగతి కుటుంబానికి ఇది భారమా..? బెస్ట్ చాయిసా.. అంటే అందుకు చాలా లెక్కలు ఉన్నాయి

**ఎల్పీజీ లెక్క:** ప్రస్తుతం హైదరాబాద్‌లో ఒక సిలిండర్ ధర సుమారు 1000. చిన్న కుటుంబానికి ఇది రెండు నెలలు వస్తుంది అనుకుంటే.. నెలకు అయ్యే ఖర్చు 500

**పీఎన్జీ లెక్క:** పైప్ గ్యాస్ ధర యూనిట్‌కు సుమారు 45-50 మధ్య ఉంటుంది. ఒక ఎల్పీజీ సిలిండర్ ఇచ్చే శక్తిని పొందాలంటే సుమారు 22-23 యూనిట్ల పీఎన్జీ వాడాలి. అంటే నెలకు దీని ఖర్చు కూడా 450 నుంచి 600 మధ్యలో ఉంటుంది. .మీరు రెండు ఒకే సిలిండర్ వాడే చిన్న కుటుంబం అయితే, రెండింటి మధ్య ఖర్చులో పెద్దగా తేడా ఉండదు. కానీ, వంట ఎక్కువగా చేసే పెద్ద కుటుంబాలలోకైతే ఖఔఉ వల్ల నెలకు ఒక వంద రూపాయల వరకు ఆదా అయ్యే అవకాశం ఉంది.

**డబ్బు కంటే 'సౌకర్యం' ముఖ్యం!**

ఖర్చు విషయంలో పెద్ద తేడా లేకపోయినా, పీఎన్జీ వైపు మొగ్గు చూపడానికి ప్రధాన కారణం 'కంఫర్ట్'.

**బుకింగ్ గోల లేదు:** గ్యాస్ అయిపోతుందనే టెన్షన్ ఉండదు. అయిపోయాక బుక్ చేసి, డెలివరీ బాయ్ కోసం వెయిట్ చేయాల్సిన అవసరం లేదు.

**వాడినంతే బిల్లు:** ఎలక్ట్రిసిటీ బిల్లు లాగే, మీరు ఎంత గ్యాస్ వాడితే అంతే బిల్లు వస్తుంది. ఒకేసారి వెయ్యి రూపాయలు తీసి పక్కన పెట్టక్కర్లేదు.

**భద్రత:** సిలిండర్లతో పోలిస్తే పైప్ గ్యాస్ తక్కువ ఒత్తిడితో సరఫరా అవుతుంది, కాబట్టి ప్రమాద తీవ్రత తక్కువ.

అన్నీ బాగున్నా కొన్ని మైనస్ పాయింట్లు కూడా ఉన్నాయి. పీఎన్జీ కనెక్షన్ ఒకసారి తీసుకుంటే అది ఆ ఇంటికే పరిమితం. మీరు ఇల్లు మారితే సిలిండర్‌లాగా వెంటనే పట్టుకెళ్లలేరు. అలాగే, ఇన్‌స్టాలేషన్ సమయంలో రోడ్లు తవ్వడం, అపార్ట్‌మెంట్ అసోసియేషన్ నుంచి పర్మిషన్లు తీసుకోవడం వంటివి కొంచెం విసుగు తెప్పిస్తాయి. గ్రేటర్ హైదరాబాద్ వ్యాప్తంగా ఉన్న ప్రధాన ప్రాంతాలైన శంషాబాద్, మేడ్చల్, కుత్బుల్లాపూర్, బాలానగర్, మరియు కూకట్‌పల్లి పరిసరాల్లో ఈ నెట్‌వర్క్ బలంగా ఉంది.

కేవలం ఇళ్లే కాకుండా, సుమారు 500 పైగా వాణిజ్య సంస్థలు మరియు 150 వరకు పారిశ్రామిక ( యూనిట్లు ఈ గ్యాస్‌ను వాడుతున్నాయి.

గడిచిన రెండు మూడేళ్లలో ఖఔఉ డిమాండ్‌లో గణనీయమైన మార్పు వచ్చింది.

ప్రతి ఏటా కొత్త కనెక్షన్ల కోసం వచ్చే దరఖాస్తుల సంఖ్యలో 15% నుండి 20% వృద్ధి కనిపిస్తోంది.

ఎల్పీజీ సిలిండర్ ధరలు పెరిగిన ప్రతిసారీ, ప్రత్యామ్నాయంగా ఎంక్వైరీలు పెరుగుతున్నాయి. ముఖ్యంగా కొత్తగా నిర్మిస్తున్న గేటెడ్ కమ్యూనిటీలు, హై-రైజ్ అపార్ట్‌మెంట్‌లు 100% పైప్డ్ గ్యాస్ సిస్టమ్‌నే కోరుకుంటున్నాయి.

# చెత్త.. కొత్తగా..



పలాస : చెత్త నుంచి సైతం సంపద సృష్టించేలా ప్రభుత్వం పలుచోట్ల కేంద్రాలు ఏర్పాటు చేసింది. కానీ, సిబ్బంది కొరత, చెత్త వినియోగంపై కొంతమందికి అవగాహన లేక చెత్తసంపద కేంద్రాలు ఆశించినంత ఫలితాన్ని ఇవ్వడం లేదు. ఈ నేపథ్యంలో చెత్త సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని భావించింది. ఇందులో భాగంగా స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఫ్రెష్ వేస్ట్‌ప్లాంట్ నిర్మాణానికి చర్యలు చేపడుతోంది. పోగవుతున్న చెత్తను వివిధ రూపాల్లో ఈ ప్లాంట్‌కు తరలించడానికి అంగీకారం కుదిరింది. దీంతో కార్పొరేషన్, మునిసిపాలిటీల్లో చెత్త సమస్యకు చెక్ పడనుంది.

జిల్లాలోని శ్రీకాకుళం కార్పొరేషన్‌తోపాటు పలాస-కాశీబుగ్గ, ఇచ్ఛాపురం, ఆమదాలవలస మునిపాలిటీలు ఉన్నాయి. మొత్తం అన్నీ మునిసిపాలిటీల్లో రోజూ 300 టన్నుల చెత్త సేకరించి డంపింగ్ యార్డులకు తరలిస్తున్నారు. చెత్తను వేరుచేసి సంపద సృష్టించాలని ప్రభుత్వ ఆదేశాలు ఉన్నా సిబ్బంది లేకపోవడం, వాటిని ఏ విధంగా వినియోగించాలో తెలియకపోవడంతో చెత్త నిల్వలు పేరుకుపోతున్నాయి. ఉదాహరణకు పలాస-కాశీబుగ్గ మునిసిపాలిటీలో రోజూ 35 టన్నుల వరకూ చెత్త వస్తుంది. దీన్ని డంపింగ్ యార్డులో నిల్వ చేస్తున్నారు. 11 ఎకరాల స్థలంలో డంపింగ్ యార్డు ఉన్నా అది పూర్తిగా నిండిపోవడంతో అధికారులు తలలు పట్టుకుంటున్నారు. కొద్దిరోజుల కిందట విశాఖపట్నం దగ్గరలో జిందాల్ సంస్థ.. చెత్త నుంచి వినియోగపడే వస్తువులు సేకరించి మిగిలిన మట్టిని తోటల్లో వేయడానికి చర్యలు చేపట్టింది. మంచి ఫలితాలు ఇస్తున్నా శాశ్వత పరిష్కారం మాత్రం లభించలేదు. దీంతో చెత్త కథ మళ్లీ మొదటికి వచ్చింది. ఈ క్రమంలో స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ దీనికి శాశ్వత పరిష్కారం చూపించడానికి చొరవ తీసుకుంది. రాష్ట్ర ప్రభుత్వ అనుమతితో సంస్థ ఆధ్వర్యంలో మునిసిపాలిటీల్లో ఫ్రెష్ వేస్ట్ ప్లాంట్ నిర్మాణం చేపట్టనుంది. డంపింగ్ యార్డు ప్రాంతంలో 1.6 ఎకరాల్లో నిర్మాణాలు చేపట్టి భారీ యంత్రాల ద్వారా వచ్చిన చెత్తను నేరుగా అందులో వేయనుంది. వాటి నుంచి వినియోగపడే ప్లాస్టిక్, ఐరన్ తీయడం, తడి-పొడి చెత్త నుంచి వర్మీ కంపోస్టు తయారు చేయడం, మిగిలిన వ్యర్థ పదార్థాలను పంట పొలాలకు వినియోగపడేలా తయారు చేయడానికి సంకల్పించింది. వాటిద్వారా వచ్చిన ఆదాయంలో కొంతభాగాన్ని మునిసిపాలిటీల అభివృద్ధికి కేటాయించనుంది. ప్రతి మునిసిపాలిటీలో ఉన్న డంపింగ్ యార్డు ప్రాంతంలో కనీసం 1.6 ఎకరాల స్థలాలు ఇవ్వాలని స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ నుంచి కమిషనర్లకు ఆదేశాలు అందాయి. ఈ మేరకు మునిసిపాలిటీల వారీగా స్థలాలు సేకరించే పనిలో అధికారులు ఉన్నారు. మరో మూడు నెలల్లో స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ సిబ్బంది మునిసిపాలిటీల్లో కార్యకలాపాలు ప్రారంభించడానికి సిద్ధమవుతున్నారు.

# పేరెంట్స్ ను చూసుకోకపోతే జీతం కట్



హైదరాబాద్ : కన్నవారిని కంటికి రెప్పలా చూసుకోవాల్సిన బాధ్యతను విస్మరిస్తున్న పిల్లలకు బుద్ధి చెప్పేలా తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో తెలంగాణ ఎంప్లాయీస్ అకౌంటబిలిటీ అండ్ మానిటరింగ్ ఆఫ్ పేరెంటల్ సపోర్ట్ బిల్లును రూపొందిస్తోంది. తల్లిదండ్రుల పోషణను నిర్లక్ష్యం చేసే ఉద్యోగుల వేతనాల నుంచి నేరుగా కోత విధించి, ఆ మొత్తాన్ని తల్లిదండ్రుల ఖాతాల్లో జమ చేయడమే ఈ బిల్లు ప్రధాన ఉద్దేశం. బాధ్యతను మరిచిన వారికి ఆర్థికంగా కఠిన శిక్ష విధించడం ద్వారా కుటుంబ వ్యవస్థను బలోపేతం చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. ఈ చట్టం ప్రకారం, తమ పిల్లలు తమను పట్టించుకోవడం లేదని తల్లిదండ్రులు అధికారులకు ఫిర్యాదు చేస్తే, విచారణ అనంతరం సదరు ఉద్యోగి వేతనం నుంచి 15 శాతం గరిష్టంగా రూ. 10,00 కోత విధిస్తారు. ఈ మొత్తాన్ని ఎటువంటి మధ్యవర్తులు లేకుండా నేరుగా తల్లిదండ్రుల బ్యాంకు ఖాతాల్లోనే జమ చేసేలా యంత్రాంగాన్ని ఏర్పాటు చేస్తున్నారు. దీనివల్ల వృద్ధులు కోర్టులు, కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం ఉండదు. ఒకవేళ ఒకే తల్లిదండ్రులకు ఇద్దరు ముగ్గురు సంతానం ఉండి, వారంతా ఉద్యోగులైతే.. ఆ కోత మొత్తాన్ని అందరి జీతాల నుంచి సమానంగా వసూలు చేస్తారు. తల్లిదండ్రులకు కనీస అవసరాలైన ఆహారం, వస్త్రాలు, నివాసం కల్పించకపోవడం లేదా అనారోగ్య సమయంలో వైద్య ఖర్చులు భరించకపోవడాన్ని ప్రభుత్వం నిర్లక్ష్యంగా పరిగణిస్తుంది. వేధింపులకు గురిచేసినా, ఒంటరిగా వదిలేసినా ఈ చట్టం కింద చర్యలు ఉంటాయి. అయితే, తల్లిదండ్రులకు సొంతంగా పెన్షన్, అద్దెలు లేదా ఇతర స్థిరమైన ఆదాయ మార్గాలు ఉంటే ఈ నిబంధనలు వర్తించవు. కేవలం పూర్తిస్థాయిలో పిల్లలపై ఆధారపడి ఉండి, నిరాదరణకు గురయ్యే వృద్ధులకు మాత్రమే ఇది వర్తిస్తుంది. ఈ బిల్లులోని మరో విశేషం ఏమిటంటే, ఇది కేవలం ప్రభుత్వ ఉద్యోగులకే పరిమితం కాదు. ప్రైవేటు రంగంలో పనిచేసేవారు, ఐటీ ఉద్యోగులు, చివరికి ప్రజాప్రతినిధులకు కూడా ఈ చట్టం వర్తిస్తుందని ప్రభుత్వం స్పష్టం చేసింది. సాధారణంగా ప్రభుత్వ నిబంధనలు కేవలం ప్రభుత్వ రంగంపైనే ప్రభావం చూపుతాయి, కానీ తెలంగాణ సర్కార్ సామాజిక బాధ్యత దృష్ట్యా అన్ని వర్గాల వృద్ధులకు ఆర్థిక భరోసా కల్పించాలని ఈ విస్తృత నిర్ణయం తీసుకుంది. ప్రస్తుత ఆధునిక జీవనశైలిలో, ముఖ్యంగా పట్టణీకరణ పెరిగాక వృద్ధ తల్లిదండ్రులను భారంగా భావించే ధోరణి పెరుగుతోంది. గతంలో అస్సాం వంటి రాష్ట్రాల్లో ఇలాంటి చట్టం ఉన్నప్పటికీ, తెలంగాణ ప్రభుత్వం దీనిని మరింత పటిష్టంగా అమలు చేయాలని నిర్ణయించింది. కన్నవారి త్యాగాలను మర్చిపోయి వారిని వదిలేస్తున్న వారికి ఇది ఒక గట్టి హెచ్చరిక. ఈ చట్టం కేవలం శిక్షగా మాత్రమే కాకుండా, ప్రతి ఒక్కరిలో సామాజిక మరియు నైతిక బాధ్యతను పెంచే ఒక విప్లవాత్మక అడుగుగా నిలవనుంది.

# అభివృద్ధికి ల్యాండింగ్



నరసాపురం : ఫిషింగ్ హార్బర్ నిర్మాణం దశాబ్దాల కల. ఎన్నిసార్లు శంకుస్థాపనలు జరిగినా.. పనులు ప్రారంభం కాలేదు. దీనిని నేరవేర్చాలని కూటమి ప్రభుత్వం నిర్ణయించింది. బుధవారం అమరావతిలో జరిగిన జిల్లా ప్రజా ప్రతినిధుల సమావేశంలో సీఎం చంద్రబాబు మత్స్యకారులకు ప్రయోజనం చేకూర్చే విధంగా బియ్యపుతిప్ప వద్ద ఫిషింగ్ ల్యాండింగ్ సెంటర్‌ను నిర్మిస్తామని ప్రకటించారు. ఇందుకు రూ.25 కోట్లు మంజూరు చేస్తున్నట్లు వెల్లడించారు. రాష్ట్ర విభజన తర్వాత అప్పటి కూటమి ప్రభుత్వం బియ్యపుతిప్ప వద్ద ఫిషింగ్ ల్యాండింగ్ సెంటర్‌ను నిర్మించాలని ప్రతిపాదించింది. 2019లో అప్పటి మంత్రి లోకేశ్ పనులకు శంకుస్థాపన చేశారు. పనులు ప్రారంభించారు. తర్వాత అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం దీనిని రద్దు చేసింది. ఈ స్థానంలో రూ.490 కోట్లతో ఫిషింగ్ కార్గో పోర్టును నిర్మిస్తామని ప్రకటించి 2023లో అప్పటి సీఎం జగన్ శంకుస్థాపన చేశారు. ఎన్నికల వరకు పనులు ప్రారంభానికి నోచుకోలేదు. ఇక హార్బర్ కల నేరవేరదని అంతా భావించారు. ఈ నేపథ్యంలో కూటమి అధికారంలోకి వస్తే నల్లి క్రీక్ తవ్వకంతోపాటు హార్బర్ నిర్మాణం చేపడతామని నేతలు హామీ ఇచ్చారు. దీనికనుగుణంగా క్రీక్ పనులు చేపట్టారు. తాజాగా హార్బర్‌కు బదులు 50 బోట్లు నిలిచే విధంగా ప్రాథమికంగా ల్యాండింగ్ సెంటర్‌ను నిర్మించాలని సీఎం చంద్రబాబు నిర్ణయించారు. ఈ మేరకు నిధులు కేటాయించారు.

**త్వరలో పనులు : ఎమ్మెల్యే నాయకర్**

మత్స్యకారులకు జీవనోపాధి కల్పించే చర్యల్లో భాగంగా రూ.10 కోట్లతో నల్లిక్రిక్ పనులు ప్రారంభించాం. తాజాగా బోట్లు నిలిచే విధంగా బియ్యపుతిప్ప వద్ద ల్యాండింగ్ సెంటర్‌ను నిర్మిస్తాం. దీనికి సీఎం చంద్రబాబు రూ.25 కోట్లు కేటాయించారు. త్వరలో పనులకు టెండర్లు పిలిచి పనులు ప్రారంభిస్తాం. తర్వాతల్యాండింగ్ సెంటర్‌ను హార్బర్‌గా అభివృద్ధి చేస్తాం.

**టౌన్ హాల్‌కు గ్రీన్ సిగ్నల్**

కళాకారులు ప్రదర్శనలు ఇవ్వడానికి సరైన వేదిక లేకపోవడంతో తాడేపల్లిగూడెంలో టౌన్ హాలు నిర్మించాలని సీఎం చంద్రబాబు నిర్ణయించారు. తొలి విడత రూ.10 కోట్లు అవసరమని ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ ప్రతిపాదనలకు ఆయన సానుకూలంగా స్పందించారు. దీనిపై కళాకా రులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. తాడేపల్లిగూడెం టౌన్ హాలుకు ఎంతో చరిత్ర ఉంది. మున్సిపల్ కార్యాలయానికి ఆనుకుని వున్న దీనిని అప్పటి చైర్మన్ యాలి అంజనేయులు కృషితో నిర్మించారు. దీని నిర్మాణానికి హాస్య నటుడు స్వర్గీయ రేలంగి వెంకట్రామయ్య, చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీస్, అత్తిలి వర్తక సంఘం సహకరించారు. ఇక్కడే రంగస్థల కళాకారులు, వివిధ రంగాలకు చెందిన కళాకారులు ఈ టౌన్‌హాల్లోనే ప్రదర్శనలు ఇచ్చేవారు. లలిత కళాసమితి నిర్వాహకుడు యద్దనపూడి సూర్య నారాయణమూర్తి ఆధ్వర్యంలో ఎంతో మంది కళాకారులు ప్రదర్శనలు ఇప్పించారు. ఎంఎస్ సుబ్బులక్ష్మి, మంగళంపల్లి బాలమురళీకృష్ణ, ఘంటశాల వెంకటేశ్వరరావు. శ్రీశ్రీ, మద్దాల రామారావు వంటి వారు ఇక్కడ ప్రదర్శనలు ఇచ్చినవారే. దీని మెయింటినెన్స్ సరిగా లేకపోవడంతో శి?థిలావస్థకు చేరింది కరణం అప్పారావు చైర్మన్‌గా ఉండగా కొత్త భవనాన్ని నిర్మించాలని కౌన్సిల్ తీర్మానం చేసింది. ఈతకోట తాతాజీ చైర్మన్‌గా వున్న సమయంలో దీన్ని పూర్తిగా తొలగించి నిర్మించాలని మరోసారి కౌన్సిల్ ప్రతిపాదన చేసింది. దీనికి రూ.1.20 లక్షలు అవసరం అవుతాయని ప్రతిపాదించారు. అదనంగా ఎంపీలు, ఎమ్మెల్సీలు వారి నిధులు ఇచ్చేందుకు ముందుకొ చ్చారు. టౌన్ హాల్‌ను ప్రశాంత వాతావరణంలో ఏర్పాటు చేయాలని అప్పటి ఎమ్మెల్యే యాలి వెంకట మధుసూద నరావు(నాని) ఆలోచించారు. దీని స్థల సేకరణకు కృషి చేశారు. ఇది అక్కడితో ఆగింది.

**గొల్లగూడెంలో టౌన్‌హాల్**

గొల్లగూడెంలో మూడు ఎకరాల భూమిని అప్పటి దివంగత మంత్రి పైడికొండల మాణిక్యాలరావు చదును చేయించారు. అదే ప్రాంతంలో టౌన్ హాల్ నిర్మించాలనే ఎమ్మెల్యే బొలిశెట్టి సీఎం చంద్రబాబు దృష్టికి ప్రతిపాదనల రూపంలో తీసుకెళ్లారు. సీఎం సానులకూలంగా స్పందించారు. ఇప్పటికే ఈ ప్రాంతాన్ని కలెక్టర్ నాగరాణి, జేసీలు పరిశీలించారు.

# ధాన్యం రైతును దోచేస్తున్నారు



నరసన్నపేట: నరసన్నపేట భవానీపురానికి చెందిన నేతింటి రాజేశ్వరరావు.. రబీ సీజన్‌లో ఐదు ఎకరాల్లో వరిసాగు చేశారు. పంట చేతికి వచ్చింది. ఎకరాకు 25 బస్తాల చొప్పున దిగుబడి వచ్చింది. కానీ ధాన్యం కొనేవారు లేక రోడ్లపై ఆరబెట్టాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం స్పందించి రబీ సీజన్‌లో కూడా ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని కోరుతున్నారు. నరసన్నపేట మండలం జమ్ము గ్రామానికి చెందిన రెడ్డి కృష్ణారావు, శంకరరావు, రాములు పది ఎకరాలు కౌలుకు తీసుకుని వరిసాగు చేశారు. రబీలో ఇంజన్ల సాయంతో పంటకు సాగునీటిని అందించారు. ప్రస్తుతం దిగుబడి బాగా వచ్చినా.. ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడంతో ఆందోళన చెందుతున్నారు. దళారీలు బస్తా ధాన్యం రూ.1,900 నుంచి రూ.2,100 మాత్రమే కొనుగోలు చేస్తున్నారని వాపోతున్నారు. రబీలో పండించిన ధాన్యం నిల్వలు కళ్లాల్లో పేరుకుపోతున్నాయి. చాలాచోట్ల ధాన్యం విక్రయించేందుకు రైతులు సిద్ధంగా ఉన్నా.. ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయలేదు. రైతు సేవాకేంద్రాల్లో ధాన్యం కొనుగోలుకు ఇంతవరకూ అనుమతులు రాలేదు. మరోవైపు వాతావరణం మార్పులతో ధాన్యం నిల్వ చేసేందుకు కూడా ఇబ్బందులు తప్పడం లేదు. దీంతో రైతులు దళారీలను ఆశ్రయిస్తున్నారు. ఇదే అదనుగా వ్యాపారులు, దళారీలు తక్కువ ధరకు ధాన్యాన్ని కొనుగోలు చేస్తుండడంతో రైతులు నష్టపోతున్నారు. ఈ ఏడాది రబీ సీజన్‌లో జిల్లాలోని జలుమూరు, నరసన్నపేట, సరుబుజ్జిలి, ఎల్.ఎన్.పేట, హిరమండలం, పాతపట్నం తదితర మండలాల్లో సుమారు సుమారు 20వేల ఎకరాల్లో వరిసాగు చేశారు. చాలాచోట్ల కోతలు పూర్తయి.. ధాన్యాన్ని కళ్లాల్లో ఆరబెడుతున్నారు. సుమారు 20వేల మెట్రిక్ టన్నుల దిగుబడి వచ్చిందని ప్రాథమిక అంచనా. కాగా.. ప్రభుత్వం రబీసీజన్‌లో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారు. ఆర్‌జీఎల్, షుగర్‌లెస్ వంటి సన్నాలు రకాల బియ్యానికి మార్కెట్‌లో డిమాండ్ ఉంది. 80 కేజీల ధాన్యం బస్తా రూ.2,300కు కొనుగోలు చేయాల్సి ఉండగా.. దళారీలు సిండికేట్‌గా వ్యవహరించి.. సుమారు రూ.1,900కు మాత్రమే కొనుగోలు చేస్తున్నారు. దీంతోపాటు పొల్లు, మట్టి పేరిట బస్తాకు రెండు నుంచి మూడు కేజీల మార్జిన్ తీసుకుంటున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. మరోవైపు అకాల వర్షాల కారణంగా తప్పనిసరి పరిస్థితుల్లో దళారీలకు ధాన్యం విక్రయించాల్సి వస్తోందని వాపోతున్నారు. ప్రభుత్వం స్పందించి రబీ సీజన్‌లో కూడా ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలని కోరుతున్నారు.

**బియ్యం విక్రయాల్లోనూ దోపిడీ...** జిల్లాలో రైతుల వద్ద కొనుగోలు చేసిన ధాన్యాన్ని మండపేట, సామర్లకోట తదితర ప్రాంతాలకు వ్యాపారులు ఎగుమతి చేస్తున్నారు. రోజూ సుమారు పది లారీల ధాన్యాన్ని ఎగుమతి చేస్తున్నారు.

# కాసులు గలగల!

## ఆదాయార్జనలో ఎక్సైజ్‌శాఖ ముందంజ - లక్ష్యం రూ.1,187 కోట్లు.. వసూళ్లు రూ.1,265 కోట్లు..

ఏలూరు : రాష్ట్ర ఖజానాకు ఆదాయం ఇచ్చే శాఖల్లో ప్రొహిబిషన్ ఎక్సైజ్‌శాఖ కీలకం. ఈసారి మద్యం పాలసీలో సంస్కరణ లు, షాపులకు పర్మిట్ రూమ్ కెపాసిటీ పెంచారు. దీంతో ఏలూరు జిల్లాలో ఆదాయం వసూళ్లలో ఇప్పటికే లక్ష్యం కంటే ఏడుశాతం పురోగతిని యంత్రాంగం సాధించింది. నకిలీ మద్యం నివారణకు ఏపీ సురక్ష యాప్ ద్వారా ప్రతి బాటిల్‌ను స్కాన్ విధిగా అమ్మేలా చర్యలు చేపట్టారు. క్యూఆర్ కోడ్ ముద్రణతో మద్యం బాటిళ్ల సరఫరా చేపట్టారు. ఇవన్నీ ఆదాయం పెరుగుదలకు దోహద పడ్డాయి. కూటమి ప్రభుత్వం సరికొత్తగా మద్యం పాలసీ తీసుకురావడంతో పాటు నాణ్యమైన మద్యం బ్రాండ్లను అందుబాటులోకి తీసుకొచ్చింది. వైసీపీ ప్రభుత్వంలో రకరకాల బ్రాండ్ల పేర్లతో మద్యం అమ్మకాలు సాగించడంతో పాటు పొరుగు రాష్ట్రాల బ్రాండ్‌లతో మందుబాబుల జీవితాలతో ఆడుకున్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక దీనికి చెక్ పెట్టింది. జాతీయంగా తయారవుతున్న అన్ని బ్రాండ్లను అందించడంతో పాటు ఎంఆర్‌పీ ధరలకు అమ్మకాలు సాగేలా నిరంతర పర్యవేక్షణ సాగుతోంది. జిల్లాలో 141 మద్యం దుకాణాలతో పాటు 14 గీత కార్మికులకు ఇచ్చినవి కలిపి 155 మద్యం దుకాణాల ద్వారా ఈ ఆర్థిక సంవత్సరంలో ఐఎంఎల్ డిపోల ద్వారా 14 లక్షల 60 వేల 410 కేసుల లిక్కర్, 52 లక్షల 8వేల 655 కేసుల బీరును దుకాణదారులు తరలించుకున్నారు. గతేడాది దసరా, డిసెంబరు 31, ఈ ఏడాది సంక్రాంతికి మందుబాబులు తెగ తేశారు. ఈ క్రమంలో జిల్లాకు రూ.1,187 కోట్లు ఆదాయం లక్ష్యం కాగా ఇప్పటి వరకు రూ.1,265 కోట్లు వసూళ్లు జరిగాయి. అంటే ఏడు శాతం పురోగతితో రూ.78 కోట్లు అదనపు రాబడి వచ్చింది.

**రెవెన్యూ వసూళ్లు ఇలా..**

మద్యం విక్రయాల ఆదాయంతో పాటు దరఖాస్తులు, పర్మిట్ రూమ్‌ల ఫీజుల తదితర వాటి కింద ఎక్సయిజ్ శాఖకు అదనపు ఆదాయం సమకూరింది. జిల్లాలో 141 షాపుల వివిధ ఇన్‌స్టాల్‌మెంట్‌ల ద్వారా రూ.95.31 కోట్లు, గీత షాపుల ద్వారా రూ.4.44 కోట్లు, 126 పర్మిట్ రూమ్‌ల ఫీజుల కింద రూ.4.68 కోట్లు వసూళ్లను చేపట్టారు. మరోవైపు లైసెన్సుల దరఖాస్తుల ఫీజుల కింద 20 బార్‌లకు రూ.2.80 కోట్లు, నాన్ రీఫండబుల్ ఫీజు రూ.10 వేలు చొప్పున రూ.57 లక్షలు వసూళ్లు చేశారు.

మద్యం షాపుల పరిధిలో బెల్ట్‌షాపులను చాలావరకు ఎక్సైజ్ అధికారులు నిలువరించ గలిగారు. టాస్క్‌ఫోర్స్‌తో ప్రత్యేక దాడులు చేస్తూ అక్రమ మద్యం విక్రయాలను అడ్డుకుంటున్నారు. మరోవైపు నకిలీ మద్యం జిల్లా సరిహద్దుల్లోకి రాకుండా తనిఖీలు చేస్తున్నారు. మద్యం షాపుల్లోనుక్యూఆర్ కోడ్‌ను తనిఖీ చేసుకుని ఆ తర్వాత కొనుగోలు చేసేలా అవగాహన కార్యక్రమాలతో నకిలీలకు అడ్డుకట్ట పడింది. జిల్లాలో ఏడు ఎక్సైజ్ స్టేషన్ల పరిధిలో 140 గ్రామాల్లో ఏరులై పారిన సారా తయారీని అరికట్టి సారా రహిత జిల్లాగా యంత్రాంగం ప్రకటించింది. ఈ తయారీపై ఆధార పడిన కుటుంబాలకు 'మార్పు' కార్యక్రమం 66 కుటుంబాలకు వివిధ రుణాలుగా రూ.52 లక్షలు అందించారు. వారు వివిధ వృత్తుల్లో, వ్యాపారాలను చేసేలా ఎక్సైజ్‌శాఖ అధికారులు తీర్చిదిద్దగలిగారు.

## డీ లిమిటేషన్...

# ఎవరికి లాభం..? ఎవరికి నష్టం..?




గుంటూరు : డీలిమిటేషన్. కేంద్రం ఇచ్చిన ఒకే ఒక్క స్టేట్మెంట్తో సీట్ల పెంపు ఆశలు పీక్స్కు చేరాయి. అసెంబ్లీ, పార్లమెంట్ స్థానాలు పెరగడమే కాదు..ఉమెన్ రిజర్వేషన్లు కూడా అమలయ్యే సిచ్యువేషన్ ఉండటంతో..పార్టీల ఈక్వేషన్స్ మారుతున్నాయి. లీడర్ల లెక్కలు తారుమారయ్యే పరిస్థితి ఉందినియోజకవర్గాల పెంపు పొలిటికల్ హీట్ను పెంచుతోంది. లోక్సభతో సహా అన్ని రాష్ట్రాల అసెంబ్లీ స్థానాలు పెరగనున్నాయి. ఇప్పటికే నిర్ణయం తీసుకున్న కేంద్రం.. ఈ పార్లమెంట్ సెషన్లోనే బిల్లును తీసుకొచ్చేందుకు ప్లాన్ చేస్తోంది. వచ్చే ఎన్నికల నాటికి అసెంబ్లీ, ఎంపీ సీట్లు పెరగడం ఒక ఎత్తు అయితే..మహిళా రిజర్వేషన్లు కూడా అమల్లోకి వచ్చే అవకాశం ఉంది. ఏపీలో నియోజకవర్గాల పునర్విభజనతో ప్రస్తుతమున్న 175 స్థానాలు 263కి చేరనున్నాయి. 25 లోక్సభ స్థానాలు 38 అవుతాయి. ఈ లెక్కన జిల్లాల వారీగా పెరిగే సీట్లపై లెక్కలు తెరమీదకు వస్తున్నాయ్. సామాజిక సమీకరణాలు..ఉమెన్ రిజర్వేషన్ల అమలు పవర్ను డిసైడ్ చేయటంలో కీరోల్ ప్లే చేయనున్నాయి. అధికారంలోకి రావటానికి మ్యాజిక్ ఫిగర్ 132 కానుంది. ప్రతిపక్ష హోదా దక్కాలంటే 26 స్థానాలు రావాల్సి ఉంటుంది. మంత్రివర్గ సభ్యుల సంఖ్య 39 వరకు ఉండనుంది. నియోజకవర్గాల పునర్విభజన, మహిళ కోటా ఇంప్లిమెంటేషన్..ఏపీ పొలిటికల్ సినారియోనే మార్చేయనుంది. అదనంగా నియోజకవర్గాలు పెరుగుతున్నాయన్న ఆనందం ఒకవైపు ఉంటే, మహిళా రిజర్వేషన్లు నేతలను టెన్షన్ పెడుతున్నాయట. ఏపీలో అసెంబ్లీ సీట్లు 263కి పెరిగితే, ఇందులో 80 సీట్లు మహిళలకు రిజర్వ్ అయ్యే ఛాన్స్ ఉంది. ఉమెన్ కోటా అమలులోకి వస్తే ప్రస్తుతం ఎమ్మెల్యేలుగా ఉన్న చాలామంది నేతల నియోజకవర్గాల్లో రిజర్వేషన్లు మారే అవకాశం ఉంది. దాంతో నేతలు లెక్కల్లో బిజీ అయిపోయారు. నియోజకవర్గాల్లో జనాభా లెక్కలపై ఆరా తీస్తూ..ఏయే నియోజకవర్గాల్లో మహిళల ఓట్లు అత్యధికంగా ఉన్నాయో..ఎక్కడెక్కడ రిజర్వేషన్లు మారే అవకాశం ఉందో పరిశీలిస్తూ.. ఇప్పటినుంచే అలర్ట్ అవుతున్నారట. 2011 జనాభా లెక్కల ప్రకారం కేంద్రం డీలిమిటేషన్ ప్రక్రియ చేపట్టనుంది. ఇలా చూసినా పలువురు సీనియర్లు, ముఖ్యనేతల స్థానాలు మహిళలకు రిజర్వ్ అయ్యే పరిస్థితి కనిపిస్తోందని అంటున్నారు. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి లోకేశ్, వైసీపీ అధినేత జగన్ ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గాల్లో మహిళల ఓట్లు అత్యధికంగా ఉండటం ఉత్కంఠ రేపుతోంది.ఏపీలో ఓట్లపరంగా అతిపెద్ద నియోజకవర్గం భీమిలి. ఇక్కడ దాదాపు 3 లక్షల 55 వేల ఓట్లు ఉన్నాయి. ఇందులో సగానికి పైగా అంటే దాదాపు ఒక లక్షా 80 వేల మంది మహిళా ఓటర్లు ఉన్నారు. గాజువాక, పెనమలూరు, విజయవాడ సెంట్రల్ నియోజకవర్గాలు కూడా ఓట్ల పరంగా భీమిలి తర్వాతి స్థానంలో నిలిచాయి. ఈ నియోజకవర్గాల్లో కూడా మహిళా ఓటర్లు అధికంగానే ఉన్నారని చెబుతున్నారు. డీలిమిటేషన్ తర్వాత గాజువాక, పెనమలూరు, విజయవాడ సెంట్రల్ సెగ్మెంట్లు కూడా మహిళలకు రిజర్వ్ అవుతాయా? అనేది చర్చగా ఉందఇక సీఎం చంద్రబాబు ప్రాతినిధ్యం వహిస్తున్న కుప్పం నియోజకవర్గంలో మొత్తం 2 లక్షల 30 వేల మంది ఓటర్లు ఉండగా, ఇందులో మహిళా ఓటర్లు లక్షా 17వేల మంది. ఇక డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ నియోజకవర్గం పిఠాపురంలో రెండు లక్షల 34 వేల ఓట్లు ఉంటే ఇందులో మహిళా ఓటర్లు 1.19 లక్షల మంది. మంత్రి నారా లోకేశ్ నియోజకవర్గం మంగళగిరిలో మొత్తం ఓటర్లు 2 లక్షల 95 వేలు. ఇందులో మహిళలు లక్షా 51 వేల మంది. ఇక మాజీ సీఎం, వైసీపీ అధినేత జగన్ నియోజకవర్గం పులివెందులలో కూడా పురుషుల కంటే మహిళలే ఎక్కువగా ఉన్నట్లు లెక్కలు చెబుతున్నాయి. పులివెందులలో 2 లక్షల 34 వేల మంది ఓటర్లు ఉంటే.. అందులో లక్షా 19వేల మంది మహిళలు ఉన్నారు.రాష్ట్రంలోని మొత్త ఓటర్లలో సగం కంటే ఎక్కువగా మహిళలే ఓటర్లుగా ఉండటంతో.. సీనియర్ లీడర్లకు రిజర్వేషన్ల జ్వరం పట్టుకున్నట్లు ఇన్సైడ్ టాక్. ఏపీలో చాలా నియోజకవర్గాల్లో మహిళా ఓటర్లు పురుషుల కంటే 2 నుంచి 4 శాతం అధికంగా ఉన్నట్లు లెక్కలు చెబుతున్నాయి. అందుకే సంక్షేమ పథకాలు, రాజకీయ సమీకరణాల్లో మహిళా ఓటు బ్యాంక్పై పార్టీలు, నేతలు ఎక్కువ ఫోకస్ చేస్తుంటారని అంటున్నారు. అయితే మహిళలు చట్ట సభలకు ప్రాతినిధ్యం వహించే అవకాశం ఏర్పడటంతో ఓవరాల్ పొలిటికల్ ఈక్వేషన్స్ మొత్తం మారిపోయే పరిస్థితి కనిపిస్తోంది.ఓ వైపు 175 అసెంబ్లీ సీట్లు 263కు పెరుగుతున్నాయన్న ఆనందం..కొత్త వారికి అవకాశం వస్తుందన్న ఆశలు..అలా ఉండగా..ఉమెన్ కోటా పార్టీలకు, లీడర్లకు టెన్షన్ పుట్టిస్తోంది. కంచుకోట లాంటి తమ నియోజకవర్గాల్లో రిజర్వేషన్లు మారితే పక్కనున్న మరో సెగ్మెంట్కు షిఫ్ట్ కావాల్సిన పరిస్థితి. అదే జరిగితే మరో నియోజకవర్గానికి మారితే గెలుపు అవకాశాలు అంత ఈజీగా ఉండకపోవచ్చు. పైగా మహిళలకు 80 సీట్లు రిజర్వ్ కానున్నాయి. 80 మంది బలమైన మహిళా నేతలను పోటీలో పెట్టి గెలిపించుకోవడం కూడా పార్టీలకు సవాల్గా మారనుంది. ఒకేసారి రెండు కీలక అంశాలు ఎన్నికల రేసును మార్చే పరిస్థితులు కనిపిస్తున్నాయి. డీలిమిటేషన్తో ఎవరి సీట్లు గల్లంతు కాబోతున్నాయో? మహిళా రిజర్వేషన్లతో ఎవరి సీటుకు ఎసరు వస్తుందో..? అటు డీలిమిటేషన్..ఇటు ఉమెన్ కోటా ఎన్నికల ఫలితాలను ఎలా డిసైడ్ చేస్తాయో చూడాలి మరి.

# పీఎన్ జీ వాడితే లాభం, ఆదాయం




## - ప్రమోషన్ ప్రారంభించిన ఏపీ సర్కార్

విజయవాడ : అమెరికా, ఇరాన్ యుద్ధం ప్రభావంతో ముడిచమురుతో పాటు ఎల్పీజీ సిలిండర్ల సరఫరాకు అవాంతరాలు తలెత్తాయి. ఈ పరిస్థితుల్లో ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఎల్పీజీ కనెక్షన్ల నుంచి పీఎన్జీ కనెక్షన్లకు మారేలా ప్రజలకు అవగాహన కల్పిస్తున్న చంద్రబాబు ప్రభుత్వం తాజాగా వారికి సబ్సిడీ బెనిఫిట్స్ అందించాలని నిర్ణయం తీసుకుంది. ఖఔఉ కనెక్షన్కు మారినప్పటికీ లబ్ధిదారులకు దీపం పథకం వర్తింపజేసి నగదు వారి ఖాతాల్లో రూ.2400 జమచేస్తామని మంత్రి నాదెండ్ల మనోహర్ ప్రకటించారు. పీఎన్జీ కనెక్షన్కు మారుతున్నందుకు కేంద్రం ఇచ్చే రూ.500 రాయితీ కూడా లభించనుంది. ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా రానున్న నెల రోజుల్లో లక్షకు పైగా పైప్డ్ నేచురల్ గ్యాస్ కనెక్షన్లు అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. వెలగపూడి సచివాలయంలో జరిగిన మీడియాతో ఆయన మాట్లాడుతూ.. విజయవాడ, గుంటూరు, నెల్లూరు, కాకినాడ, విశాఖపట్నం, తిరుపతి వంటి ప్రధాన నగరాల్లో ఎల్పీజీ సిలిండర్ల వినియోగదారులను పీఎన్జీ వైపు మళ్లించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని వివరించారు. ఈ నగరాల్లో 10 లక్షల పీఎన్జీ కనెక్షన్లు ఇవ్వాలని నిర్ణయించినట్లు తెలిపారు. అపార్ట్మెంట్లు, పారిశ్రామిక యూనిట్లు ఈ సౌకర్యాన్ని వినియోగిస్తే కేంద్ర ప్రభుత్వ ప్రోత్సాహకాలు కూడా లభిస్తాయని పేర్కొన్నారుప్రముఖ పుణ్యక్షేత్రాలైన తిరుమల తిరుపతి, విజయవాడ కనకదుర్గమ్మ ఆలయం, శ్రీకాళహస్తి, సింహాచలం, అన్నవరం దేవస్థానాలతో పాటు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్న క్యాంటీన్లకు కూడా ఖఔఉ కనెక్షన్లు మంజూరు చేయాలని నిర్ణయించినట్లు మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. సీఎం చంద్రబాబు ఆదేశాల మేరకు, దరఖాస్తు చేసుకున్న 24 గంటల్లోనే అపార్ట్మెంట్లు, హోటళ్లు, పారిశ్రామిక యూనిట్లకు కనెక్షన్లు ఇచ్చేలా చర్యలు తీసుకుంటున్నామని, అవసరమైతే ఇందుకోసం 'ఆటోమేటిక్ పర్మిషన్ సిస్టమ్'ను తీసుకువస్తామని స్పష్టం చేశారు.గత ప్రభుత్వ హయాంలో జీఎస్టీని 5 శాతం నుండి 25 శాతానికి పెంచడం వల్లే పీఎన్జీపై ప్రజలు ఆసక్తి చూపలేదని మంత్రి నాదెండ్ల మనోహర్ విమర్శించారు. ఇకపై 'దీపం' పథకం కింద ఇచ్చే సబ్సిడీని పీఎన్జీ వినియోగదారులకు కూడా వర్తింపజేస్తామని ప్రకటించారు. ఖఔఉ వినియోగదారులకు నిబంధనల మేరకు 2 నెలలకు ఒకసారి సబ్సిడీ ప్రయోజనం అందే విధంగా మార్పులు చేయనున్నట్లు వెల్లడించారు. ఏడాదికి మూడు ఉచిత సిలిండర్లకు సమానమైన రూ. 2400 నగదును పీఎన్జీ వినియోగదారుల ఖాతాల్లోకి డీబీటీ ద్వారా జమ చేస్తామని తెలిపారు. రాష్ట్రంలో సుమారు 94 లక్షల మంది దీపం పథకం లబ్ధిదారులు ఉన్నారు. సోషల్ మీడియాలో వస్తున్న గ్యాస్ కొరత వార్తలను మంత్రి తీవ్రంగా ఖండించారు.

రాష్ట్రంలో ఎక్కడా గ్యాస్ కొరత లేదని, ప్రతిరోజూ సుమారు 2.70 లక్షల నుండి 2.80 లక్షల సిలిండర్లు సరఫరా అవుతున్నాయని మంత్రి నాదెండ్ల మనోహర్ స్పష్టం చేశారు. వదంతుల కారణంగా ప్రజలు అనవసరంగా గ్యాస్ బుక్ చేయడంతో కొంత ఒత్తిడి పెరిగిందని, ప్రస్తుతం పరిస్థితి చక్కబడిందని ఆయన వివరించారు. ఎవరైనా బ్లాక్ మార్కెట్కు పాల్పడినా లేదా అధిక ధరలకు విక్రయించినా కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ఈ సమావేశంలో పౌర సరఫరాల శాఖ కమిషనర్ సౌరవ్ గౌర్ కూడా పాల్గొన్నారు.

# బంగారు తవ్వకాలు షురూ..

కర్నూలు : భారతదేశం ప్రపంచంలోనే రెండో అతిపెద్ద బంగారు వినియోగదారు అయినప్పటికీ, మన దేశీయ ఉత్పత్తి చాలా తక్కువగా ఉంది. ఈ లోటును భర్తీ చేస్తూ ఆంధ్రప్రదేశ్ వేదికగా ఒక చారిత్రాత్మక అడుగు పడబోతోంది. కర్నూలు జిల్లా తుగ్గలి మండలంలోని జొన్నగిరి, ఎర్రగుడి, పగిడిరాయి గ్రామాల్లో విస్తరించి ఉన్న ఈ గని, భారతదేశపు మొట్టమొదటి భారీ ప్రైవేట్ గోల్డ్ మైనింగ్ ప్రాజెక్టుగా అవతరించింది.ఈ ప్రాజెక్టును జియో మైసూర్ సర్వీసెస్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ చేపట్టింది. ఇందులో బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ లో లిస్టెడ్ కంపెనీ అయిన డెక్కన్ గోల్డ్ మైన్స్ లిమిటెడ్ కీలక భాగస్వామిగా ఉంది. 2025 జూన్-జూలై నాటికి అవసరమైన పర్యావరణ అనుమతులు పొందిన ఈ ప్రాజెక్టు, ఇప్పటికే ట్రయల్ రన్ ప్రారంభించింది. నవంబర్ 2025 నాటికి పూర్తిస్థాయి వాణిజ్య ఉత్పత్తి ప్రారంభించాలని లక్ష్యంగా పెట్టుకుంది.ప్రారంభ దశలో ఏటా సుమారు 750 కిలోల నుంచి 900 కిలోల శుద్ధి చేసిన బంగారాన్ని ఉత్పత్తి చేయాలని భావిస్తున్నారు. రాబోయే 2-3 ఏళ్లలో ఈ సామర్థ్యాన్ని ఏటా 1 టన్నుకు పెంచే అవకాశం ఉంది. ఈ ప్రాజెక్టు ద్వారా మొదటి ఏడాదిలోనే దాదాపు 300 నుంచి 350 కోట్ల రూపాయల ఆదాయం సమకూరవచ్చని అంచనా. ప్రస్తుతం భారత్ ఏటా కేవలం 1.5 టన్నుల బంగారాన్ని మాత్రమే ఉత్పత్తి చేస్తోంది. జొన్నగిరి గని అందుబాటులోకి వస్తే దేశీయ ఉత్పత్తి దాదాపు రెట్టింపు అవుతుంది.ఈ ప్రాజెక్టు సక్సెస్ వెనుక ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ వేగవంతమైన అనుమతులు , మౌలిక సదుపాయాల కల్పన ప్రధాన పాత్ర పోషించాయి. ఓపెన్ పిట్ మైనింగ్ ద్ధతిలో అత్యాధునిక సాంకేతికతను వాడుతూ, పర్యావరణ నియమాలను పాటిస్తూ ఈ తవ్వకాలు జరుగుతున్నాయి. ఈ గని సుమారు 15 ఏళ్ల పాటు నిరంతరంగా బంగారాన్ని ఉత్పత్తి చేసే సామర్థ్యం కలిగి ఉందని నిపుణులు విశ్లేషిస్తున్నారు. ఈ ప్రాజెక్టు ద్వారా స్థానికంగా సుమారు 300 మందికి ప్రత్యక్షంగా, మరో 300 మందికి పరోక్షంగా ఉపాధి లభిస్తుంది. అంతేకాకుండా, గని చుట్టుపక్కల గ్రామాల్లో మౌలిక సదుపాయాలు, విద్య, ఆరోగ్య సౌకర్యాలను అభివృద్ధి చేసేందుకు నిర్వాహక సంస్థ కృషి చేస్తోంది. అతిపెద్ద దిగుమతి వస్తువుగా ఉన్న బంగారం విషయంలో భారతదేశం స్వయం సమృద్ధి దిశగా సాగడానికి జొన్నగిరి ప్రాజెక్టు ఒక దిక్సూచిగా నిలవనుంది. కర్నూలు జిల్లా తుగ్గలి మండలం జొన్నగిరి వేదికగా భారీ ఎత్తున బంగారు గనుల తవ్వకం ప్రాజెక్టు పట్టాలెక్కుతోంది. కర్ణాటకలోని కోలార్ గోల్డ్ ఫీల్డ్స్ తరహాలో, భారతదేశపు తదుపరి అతిపెద్ద బంగారు గనిగా అవతరించబోతోంది. జియో మైసూర్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ నేతృత్వంలో సాగుతున్న ఈ ప్రాజెక్టు, అత్యాధునిక సాంకేతికతతో దేశీయంగా బంగారు ఉత్పత్తిని పెంచడమే లక్ష్యంగా పెట్టుకుంది.ఈ ప్రాజెక్టుకు సంబంధించి ప్రభుత్వం వేగంగా ఇస్తున్న అనుమతులు , పారదర్శకమైన విధానాలు పెట్టుబడిదారుల్లో నమ్మకాన్ని నింపుతున్నాయి. దశాబ్దాలుగా నత్తనడకన సాగిన ఈ గనుల తవ్వకం అంశంపై, ప్రస్తుత ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి మౌలిక సదుపాయాల కల్పన , అనుమతుల ప్రక్రియను వేగవంతం చేసింది. ఇది కేవలం ఒక మైనింగ్ ప్రాజెక్టు మాత్రమే కాకుండా .. జాతీయ ప్రాధాన్యమున్న ప్రాజెక్టుగా గుర్తిస్తున్నారు.జొన్నగిరి గోల్డ్ ప్రాజెక్టు ద్వారా ఏటా సుమారు 750 కిలోల బంగారాన్ని ఉత్పత్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ ప్రాజెక్టు పూర్తిస్థాయిలో అందుబాటులోకి వస్తే, స్థానికంగా వేలాది మందికి ఉపాధి లభించడమే కాకుండా, ఆంధ్రప్రదేశ్ ఆర్థిక వ్యవస్థకు పెద్ద ఎత్తున ఆదాయం సమకూరనుంది. అనుబంధ పరిశ్రమల ఏర్పాటుతో ఈ ప్రాంతం పారిశ్రామిక హబ్గా మారే అవకాశం ఉంది. ఈ గోల్డ్ మూమెంట్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రతిష్టను అంతర్జాతీయ స్థాయిలో పెంచుతోంది.

# భారంగా మారుతున్న రోజా




తిరుపతి : మాజీ మంత్రి ఆర్కే రోజా వంటి వారితో వైసీపీకి లాభం కంటే నష్టమే ఎక్కువగా జరుగుతుంది. ఇటీవల ఆమె చంద్రబాబు సతీమణి భువనేశ్వరి పై చేసిన వ్యాఖ్యలతో పార్టీకి నష్టమేనంటున్నారు. రోజా ఇష్టారాజ్యంగా మాట్లాడుతున్నారన్నారని, ఆమెను అదుపులో పెట్టాల్సిన పార్టీ నాయకత్వం చూసీ చూడనట్లు వ్యవహరిస్తే మరింత డ్యామేజీ కాక తప్పదని హెచ్చరిస్తున్నారు. అనవసర విషయాల్లో వేలుపెట్టడం రోజాకు అలవాటు. సినిమా డైలాగుల్లా రాజకీయనేతలు మాట్లాడితే అవి వికటిస్తాయని అంటున్నారు. పాలు పితకడం వంటి వ్యాఖ్యలతో వైసీపీకి మరింత నష్టం చేకూరిందని అంటున్నారు.వైసీపీకి మాజీ మంత్రి రోజా రోజురోజుకూ భారంగా మారుతున్నారు. నేతల అరెస్ట్ లతో కాస్తో కూస్తో వైసీపీకి సానుభూతి లభిస్తుందని భావిస్తే, రోజా తరచూ చేస్తున్న వ్యాఖ్యలతో అవి కనపడకుండా పోతున్నాయని, రోజా వ్యాఖ్యలను ఎవరూ హర్షించకపోవడమే కాకుండా ప్రజలను పార్టీకి మరింత దూరం చేసే విధంగా ఉందని అంటున్నారు. రోజా లాంటి నేతల నోళ్లను కొన్నాళ్లపాటు అదుపులో పెట్టకపోతే జగన్ కు వచ్చే ఎన్నికల్లోనూ తీరని నష్టం జరుగుతుందన్న విశ్లేషణలు కూడా వెలువడుతున్నాయి. కానీ రోజా విషయంలో జగన్ ఎలాంటి నిర్ణయం తీసుకోకపోవడంతో ఆమె మరింత రెచ్చిపోతున్నారు. ఆర్కే రోజా తొలుత తనను అరెస్ట్ చేస్తారేమోనని భయపడి కొన్నాళ్లు రాజకీయాలకు దూరంగా ఉన్నారు.కానీ తనపై ఎలాంటి కేసులు నమోదు కాకపోవడంతో పాటు కూటమి ప్రభుత్వం కూడా చూసీ చూడనట్లు వదిలేయడం వల్ల రోజా ఇష్టారాజ్యంగా చెలరేగిపోతున్నారని అంటున్నారు. అధికార పార్టీ కొద్దో గొప్పో వస్తున్న వ్యతిరేకతను రోజా లాంటి నేతలు తమ మాటలతో కప్పిపెట్టే ప్రయత్నం చేస్తున్నారన్న అభిప్రాయం వైసీపీ నేతల్లోనూ వ్యక్తమవుతుంది. ఇప్పటికైనా జగన్ రోజాను కట్టడి చేయకపోతే వైసీపీకి రానున్న కాలంలో మరింత ఇబ్బందులు తప్పవంటున్నారు.

# అరవశ్రీధర్ కు నో టిక్కెట్



కడప : రైల్వే కోడూరు జనసేన ఎమ్మెల్యే అరవ శ్రీధర్ వ్యవహారాన్ని జనసేన నాయకత్వం పక్కన పెట్టేసినట్లే కనపడుతుంది. అది పూర్తిగా వారి వ్యక్తిగత వ్యవహారంగా పరిగణించి ఇక వదిలేయాలని నిర్ణయించుకున్నట్లు కనపడుతుంది. అరవ శ్రీధర్ పై ఆరోపణలు వచ్చినప్పుడు హడావిడిగా కమిటీని నియమించిన జనసేన నాయకత్వం తర్వాత మాత్రం ఆ ఊసే ఎత్తడం లేదు. వివాహేతర సంబంధాల విషయంలో పార్టీకి ఏం సంబంధం ఉంటుందని అంటున్నారు. అందుకే చూసీ చూడనట్లు వదిలేయాలని నిర్ణయించుకుందని అందుతున్న సమాచారం మేరకు తెలుస్తోంది. ఈ వ్యవహారంపై నియమించిన కమిటీ ఇంత వరకూ పవన్ కల్యాణ్ కు నివేదిక అందించిందో లేదో తెలియదు. పవన్ కల్యాణ్ నియమించిన త్రిసభ్య కమిటీ నెలలు గడుస్తున్నా చర్యలు తీసుకోకపోవడంపై బయట నుంచి వచ్చే విమర్శలను పెద్దగా పట్టించుకోవడం లేదు. మరొకవైపు అరవ శ్రీధర్ పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉన్నప్పటికీ, ప్రభుత్వ కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. ఎమ్మెల్యేగా ప్రభుత్వ కార్యక్రమాల్లో పాల్గొనడంలో ఎటువంటి తప్పులేదని, అయితే తాము పార్టీ కార్యక్రమాలకు మాత్రం దూరంగా ఉంచుతున్నామని జనసేన నేతలు చెబుతున్నారు.అరవ శ్రీధర్ పై రోజుకొక వీడియోను ఆ యువతి విడుదల చేస్తూనే ఉంది. పార్టీకి కొంత ఇబ్బందికరంగా మారినప్పటికీ తాము పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉండాలని నిర్ణయించామని, ప్రభుత్వ కార్యక్రమాలకు ఎమ్మెల్యే హోదాలో హాజరవుతున్నారని జనసేన నేతలు వాదిస్తున్నారు. జరుగుతున్న పరిణామాలను బట్టి చూస్తుంటే అరవ శ్రీధర్ వ్యవహారాన్ని చూసీ చూడనట్లు ముగించడమే మేలన్న అభిప్రాయం పార్టీ నాయకత్వంలో కనపడుతుంది. అయితే ఈసారి మాత్రం ఎన్నికల్లో దూరంగా ఉంచేందుకు పవన్ కల్యాణ్ నిర్ణయించారని, అప్పటి వరకూ ఓపిగ్గా చూడమని రైల్వే కోడూరు జనసేన నేతలు చెబుతున్నారు.

# కంట్రోల్ తప్పుతున్న కొలికపూడి



విజయవాడ : కొలికపూడి శ్రీనివాసరావు పార్టీ కంట్రోల్ తప్పారు. ఎన్ని సార్లు హెచ్చరించినా ఆయనలో మార్పు రావడం లేదని పార్టీ నాయకత్వం భావిస్తుంది. తిరువూరులో ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు, పార్లమెంటు సభ్యుడు కేశినేని చిన్నిల మధ్య వార్ కు ఫుల్ స్టాప్ పడనట్లే కనిపిస్తుంది. తన నియోజకవర్గంలో బెల్ట్ షాపులు నడుపుతున్నారని, మద్యం దుకాణాల యజమానులు సిండికేట్ గా ఏర్పడి లిక్కర్ బాటిల్ పై ఎమ్మార్పీ కంటే ఇరవై నుంచి ముప్ఫయి రూపాయలకు మద్యం దుకాణాల్లో అమ్ముతున్నారని, బెల్ట్ షాపుల్లో క్వార్టర్ బాటిల్ యాభై రూపాయలకు పైగానే విక్రయిస్తున్నారని ట్వీట్ చేయడం మరొకసారి పార్టీలో చర్చనీయాంశంగా మారింది.ఇది ఎంపీ అనుచరులను ఉద్దేశించి చేసిన ట్వీట్ అని ప్రత్యర్థులుకూడా చెబుతున్నారు. ఎక్సైజ్ అధికారులు కూడా తిరువూరు నియోకవర్గంలో మద్యం దుకాణాల యజమానులతో కుమ్మక్కయ్యారని ఆయన ఆరోపించారు.ఒక రకంగా ప్రభుత్వ వైఫల్యాలను కొలికపూడి చేస్తున్న విమర్శలు తెలుగుదేశం పార్టీని ఇరకాటంలోకి పెడుతున్నాయి.అలాగే పార్టీ పరువును మరింతగా బజారున పడనుంది. ఎప్పటికప్పుడు తాను మారానని, తాను హైకమాండ్ చెప్పినట్లే నడుచుకుంటానని చెబుతూనే కొలికపూడి కంట్రోల్ తప్పుతుండటం మరోసారి చర్చనీయాంశమైంది.కొలికపూడి శ్రీనివాసరావు విషయంలో చంద్రబాబు ఎలాంటి నిర్ణయం తీసుకోకపోవడాన్ని కూడా కొందరు నేతలు సోషల్ మీడియా వేదికగా తప్పుపడుతున్నారు. ఎన్నిసార్లు హెచ్చరించినా అప్పటికప్పుడు తగ్గినట్లే కనపడుతూ మళ్లీ చెలరేగి పోతుండటంతో పార్టీ నాయకత్వం కూడా ఏమీ చేయలేకపోతుందన్న వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి. కొలికపూడిని ఇలా వదిలేస్తే మిగిలిన నేతలకు భయం లేకుండా పోతుందని కొందరు వ్యాఖ్యానిస్తుండగా, కొలికపూడి శ్రీనివాసరావు చేసిన కామెంట్స్ లో తప్పేముందని మరికొందరు ప్రశ్నిస్తున్నారు. జరుగుతున్న తప్పులను ప్రభుత్వం సరిదిద్దుకుంటే వచ్చే ఎన్నికల్లో విజయం లభిస్తుందని కూడా మరికొందరు సూచిస్తున్నారు. మొత్తం మీద కొలికపూడి వ్యవహారం మరోసారి టీడీపీలో హాట్ టాపిక్ గా మారింది.

# తీర్మానం సరే... నిధుల సంగతేంటీ?



అమరావతి : రాజధాని అమరావతి చట్టబద్ధత కోసం అసెంబ్లీలో తీర్మానం చేయడం హర్షణీయమని పేర్కొంటూనే, నిధుల విషయంలో కేంద్ర ప్రభుత్వం చేస్తున్న మోసంపై ఏపీ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల కూటమి ప్రభుత్వాన్ని నిలదీశారు. భవిష్యత్తులో జగన్ వంటి నేతలు వచ్చినా రాజధానిని మార్చలేని విధంగా సెక్షన్ 5 సవరణ కోరడం మంచిదేనని, అయితే విభజన చట్టంలోని సెక్షన్ 94(3) ప్రకారం కేంద్రం నుంచి రావాల్సిన నిధులపై ఎందుకు మౌనంగా ఉన్నారని ఆమె ప్రశ్నించారు. కేవలం గెజిట్తోనే అమరావతి నిర్మాణం పూర్తవుతుందా అని ఆమె ప్రశ్నించారు. విభజన చట్టం ప్రకారం ఆంధ్రప్రదేశ్ నూతన రాజధాని నిర్మాణ బాధ్యత పూర్తిగా కేంద్రానిదేనని షర్మిల గుర్తు చేశారు. సెక్షన్ 94(3డి) కింద రాజధాని కోసం కేంద్రం ఎంత నిధులైనా ఇవ్వాల్సిందేననే నిబంధన ఉందని, ఈ హక్కును వదులుకుని కేవలం అప్పుల కోసం కేంద్రం ముందు ఎందుకు రాజీపడుతున్నారని విమర్శించారు. కేంద్రం విభజన చట్టానికి తూట్లు పొడుస్తుంటే, అసెంబ్లీ వేదికగా కేంద్రానికి వ్యతిరేకంగా నిధుల కోసం తీర్మానం ఎందుకు చేయడం లేదని ఆమె నిలదీశారు. గతంలో ప్రధాని మోదీ ఇచ్చిన 'చెంబుడు నీళ్లు, తట్టెడు మట్టి'తోనే రాజధానిని సరిపెట్టుకుందామా అని షర్మిల ఘాటుగా ప్రశ్నించారు.

బీజేపీ ఇచ్చే అరకొర నిధులను గొప్ప ప్రసాదంగా భావించి సంతృప్తి చెందాలా అని ప్రశ్నిస్తూ.. అమరావతి నిర్మాణానికి అవసరమైన లక్ష కోట్ల రూపాయల భారాన్ని ప్రజల నెత్తిపై వేయడం ఎంతవరకు న్యాయమని అడిగారు. కేంద్రం ఇచ్చే ముష్టి నిధులతో కాకుండా, చట్టబద్ధంగా రావాల్సిన నిధులపై పోరాడాలని ఆమె హితవు పలికారు. కాంగ్రెస్ పార్టీ పక్షాన సంధిస్తున్న ఈ ప్రశ్నలపై కూటమి ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు అసెంబ్లీ వేదికగా సమాధానం చెప్పాలని షర్మిల డిమాండ్ చేశారు.


# ముత్యాల మధ్య మంచి ముత్యం కియరా

స్టైల్ ఐకాన్ కియారా అద్వానీ తాజాగా గ్రాజియా మ్యాగజైన్ కవర్ పేజీ కోసం ప్రత్యేకమైన డిజైనర్ లుక్ లో మెరిపిసోయింది. శరీరమంతా ముత్యాల అల్లికతో తీర్చిదిద్దిన తెలుపు రంగు డిజైనర్ దుస్తుల్లో మెరిసిపోతోంది. నిన్న జరిగిన అవార్డుల వేడుకలో తన ఫ్యాషన్ సెన్స్‌తో అందరినీ ఆశ్చర్యపరిచిన కియారా.. ఇప్పుడు ఈ సరికొత్త లుక్‌తో మరోసారి నెట్టింట సెన్సేషన్ సృష్టిస్తోంది. ప్రముఖ డిజైనర్ క్రేషా బజాజ్ రూపొందించిన ఈ ప్రత్యేకమైన వైట్ అండ్ వైట్ డ్రెస్సులో కియారా ఒక అందమైన శ్వేత వర్ణపు అప్సరసలా కనిపిస్తోంది. ఈ డిజైనర్ వేర్‌లో కియారా ధరించిన బ్రాలెట్.. రఫుల్డ్ ట్యూనిక్ బ్లౌజ్ .. పూసల అల్లికతో కూడిన ట్రౌజర్స్ తనకు ఒక రాయల్ లుక్‌ను ఇచ్చాయి. ముఖ్యంగా డ్రెస్ మొత్తం ముత్యాల వంటి పూసల అల్లికతో ఎంతో ముగ్ధమనోహరంగా ఉంది. టాప్ టు బాటమ్ వైట్ అండ్ వైట్ థీమ్‌లో కియారా తన అందంతో అభిమానుల మనసు దోచుకుంటోంది. ఈ ఫోటోషూట్‌లో కియరా మేకప్, హెయిర్ స్టైల్ కూడా ఈ డ్రెస్సుకి తగ్గట్టుగా ఎంతో పర్‌ఫెక్ట్‌గా సెట్ అయ్యాయి. కేవలం దుస్తులే కాకుండా ఆభరణాలు కూడా ఈ లుక్‌కి మరింత గ్లామర్‌ను అద్దాయి. మీరారీ జువెల్స్ నుండి ఇన్సిగ్నియా ఇయర్ రింగ్స్‌తో పాటు జాంబియన్ ఎమరాల్డ్, బ్రెజిలియన్ సిట్రిన్ కలిసిన 18 క్యారెట్ల బంగారు దుద్దులను కియారా ధరించింది. అలాగే అజ్గా బ్రాండ్‌కు చెందిన గోల్డ్ ప్లేటెడ్ రింగ్ తన వేలికి మరింత అందాన్ని తెచ్చింది. ప్రతి చిన్న విషయంలోనూ జాగ్రత్త వహించి ఈ కవర్ పేజీ షూట్‌ను ఎంతో గ్రాండ్‌గా ప్లాన్ చేయడం ఆసక్తిని కలిగించింది. ఫ్యాషన్ ప్రపంచంలో తనకంటూ ఒక ప్రత్యేక ముద్ర వేసుకున్న కియారా.. ఈ ముత్యాల అల్లిక డ్రెస్సులో మంచి ముత్యంలా మెరిసిపోతూ కుర్రకారు గుండెల్లో సెగలు పుట్టిస్తోంది. సోషల్ మీడియాలో ఈ ఫోటోలు చూసిన నెటిజన్లు కియారా స్టైల్‌కు ఫిదా అవుతున్నారు. ఒకవైపు తన నటనతో.. మరోవైపు తన అదిరిపోయే ఫ్యాషన్ ఛాయిన్‌లతో కియారా 2026లో తన జోరును కొనసాగిస్తోంది. గీతూ మోహన్ దాస్ టాక్సిక్‌లో కియారా పాత్ర: దర్శకురాలు గీతూ మోహన్ దాస్ తెరకెక్కిస్తున్న టాక్సిక్ సినిమాలో కియారా అద్వానీ నాడియా అనే పాత్రను పోషిస్తోంది. ఈ పాత్ర గురించి గీతూ మాట్లాడుతూ.. నాడియా పాత్రలో ఒకవైపు సున్నితత్వం .. మరోవైపు తీవ్రత రెండూ సమానంగా ఉంటాయని..అందుకే ఈ పాత్రకు కియారా తప్ప మరెవరూ సెట్ అవ్వరని తాను ముందే నిర్ణయించుకున్నట్లు తెలిపారు. కియారా స్క్రీన్ ప్రెజెన్స్‌లో ఒక ఘాఢమైన మానవీయ కోణం కనిపిస్తుందని.. ఆమెను ఈ పాత్ర కోసం ఎంచుకోవడం కేవలం లాజిక్ కాదని.. అది ఒక బలమైన భావోద్వేగమని గీతూ వెల్లడించారు. సినిమా విషయంలో కియరా క్రమశిక్షణ, నిబద్ధతపైనా ప్రశంసలు కురిపించారు గీతూ.. టాక్సిక్ తో పాన్ ఇండియన్ స్టార్ గా కియరా మరో స్థాయిని అందుకుంటుందని అభిమానులు అంచనా వేస్తున్నారు.



# పట్టు పరికిణిలో ఆకట్టుకుంటున్న వైష్ణవి చైతన్య!

'బేబీ' సినిమాతో ఓవర్ నైట్ స్టార్‌డమ్ తెచ్చుకున్న తెలుగు అమ్మాయి వైష్ణవి చైతన్య, ఇప్పుడు తన లేటెస్ట్ ఫోటోషూట్‌లతో సోషల్ మీడియాను షేక్ చేస్తోంది. ముఖ్యంగా పట్టు పరికిణి, లంగా ఓణి వంటి ట్రెడిషనల్ లుక్స్‌లో అచ్చమైన తెలుగు ఇంటి ఆడపిల్లలా కనిపిస్తూ అభిమానుల మనసు గెలుచుకుంటోంది. అటు మోడ్రన్ డ్రెస్సుల్లో మెరుస్తూనే, ఇటు సంప్రదాయ కట్టుబొట్టుతో తనదైన శైలిలో ట్రెండింగ్‌లో నిలుస్తోంది ఈ బ్యూటీ. ఆమె అందం, అభినయం ఇప్పుడు టాలీవుడ్‌లో హాట్ టాపిక్‌గా మారాయి. ఆ విశేషాలు చూద్దాం.. వైష్ణవి చైతన్య ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేసే ఫోటోలకు విపరీతమైన క్రేజ్ ఉంది. తాజాగా ఆమె పట్టు పరికిణి ధరించి దిగిన ఫోటోలు నెటిజన్లను కట్టిపడేస్తున్నాయి. వెండితెరపై ఎంత గ్లామరస్‌గా కనిపించినా, ఇలాంటి సంప్రదాయ దుస్తుల్లో ఆమెను చూడటం తమకు ఎంతో ఇష్టమని ఫాలోయర్స్ కామెంట్స్ చేస్తున్నారు. కేవలం ఫోటోలతోనే కాకుండా, తన కళ్ళతోనే హావభావాలను పలికిస్తూ కుర్రకారు గుండెల్లో గంటలు కొట్టిస్తోంది. ఈ ఫోటోలు చూస్తుంటే వైష్ణవి తన తదుపరి సినిమాల కోసం ఎంతగా సిద్ధమవుతుందో అర్థమవుతోంది. కెరీర్ విషయానికి వస్తే, వైష్ణవి ప్రస్తుతం వరుస సినిమాలతో ఫుల్ బిజీగా ఉంది. 'బేబీ' వంటి బ్లాక్ బస్టర్ హిట్ తర్వాత మళ్ళీ ఆనంద్ దేవరకొండతో కలిసి 'ఏ పిక్' అనే చిత్రంలో నటిస్తోంది. ఈ సినిమాకు ఆదిత్య హాసన్ దర్శకత్వం వహిస్తున్నారు. ఇప్పటికే వీరిద్దరి కాంబినేషన్‌పై ప్రేక్షకుల్లో భారీ అంచనాలు ఉన్నాయి. గత ఏడాది సిద్ధూ జొన్నలగడ్డ సరసన 'జాక్' మూవీలో నటించి మెప్పించిన ఈ భామ, ఇప్పుడు ఈ కొత్త సినిమాతో తన సక్సెస్ గ్రాఫ్‌ను మరింత పెంచుకోవాలని చూస్తోంది. వైష్ణవి క్రేజ్ కేవలం టాలీవుడ్‌కే పరిమితం కాలేదు. ఇప్పుడు పక్కనే ఉన్న కోలీవుడ్‌లోనూ ఈమె పేరు మారుమోగుతోంది. తమిళ స్టార్ హీరో ఆర్య సరసన ఒక క్రేజీ ప్రాజెక్టులో నటిస్తున్నట్లు సమాచారం. అలాగే హీరో విష్ణు విశాల్ సరసన మరో తమిళ చిత్రంలో నటించే అవకాశం వచ్చినట్లు టాక్ వినిపిస్తోంది. దీనికి సంబంధించి ఇప్పటికే చర్చలు కూడా మొదలయ్యాయని తెలుస్తోంది. ఇవే కాకుండా ఒక సస్పెన్స్ థ్రిల్లర్ మూవీలో కూడా ఆమె కీలక పాత్ర పోషిస్తోంది. ఇలా రెండు తెలుగు, రెండు తమిళ చిత్రాలతో వైష్ణవి జెట్ స్పీడ్‌లో దూసుకుపోతోంది. మొత్తానికి 'బేబీ' మూవీ ఇచ్చిన ఊపుతో వైష్ణవి చైతన్య తన కెరీర్‌ను చాలా పక్కాగా ప్లాన్ చేసుకుంటోంది. గ్లామర్ పాత్రలే కాకుండా, నటనకు ప్రాధాన్యం ఉన్న పాత్రలను ఎంచుకుంటూ తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంటోంది. ఇక అటు సంప్రదాయంలోనూ, ఇటు మోడ్రన్ లుక్‌లోనూ రాణిస్తున్న ఈ తెలుగు తేజం భవిష్యత్తులో మరిన్ని పెద్ద ప్రాజెక్టులతో ఇండస్ట్రీని ఏలుతుందనడంలో సందేహం లేదు.





# ఇప్పట్లో ఆ ఆలోచన లేదన్న సాయి పల్లవి..!

లేడీ పవర్ స్టార్ అంటూ అభిమానులు ముద్దుగా పిలుచుకునే సాయి పల్లవి మరోసారి వార్తల్లో నిలిచింది. సాధారణంగా హీరోయిన్ అనగానే స్కిన్ షో, గ్లామర్ పాత్రలు గుర్తుకు వస్తాయి. కానీ సాయి పల్లవి కెరీర్ ఆరంభించినప్పటి నుంచి ఇప్పటి వరకు స్కిన్ షో కి దూరంగా ఉంటూ వచ్చింది. గ్లామర్ పాత్రలు చేయకుండా చాలా క్లీన్‌గా కెరీర్‌ను కొనసాగిస్తూ వస్తోంది. ప్రస్తుత కాలంలో ఇలాంటి హీరోయిన్స్ చాలా అరుదుగా ఉంటారు. ముఖ్యంగా సాయి పల్లవి వంటి హీరోయిన్ మరెవ్వరూ లేరు అనేది ఆమె అభిమానుల మాట. ఇంత క్లీన్ ఇమేజ్ ఉంది కనుకే ఈమెకు రామాయణంలో సీత పాత్రలో నటించే అవకాశం దక్కింది అనేది చాలా మంది మాట. ఆ విషయం పక్కన పెడితే సాయి పల్లవి పెళ్లి గురించి ఇటీవల ప్రముఖంగా చర్చ జరుగుతోంది. ఆమె త్వరలోనే పెళ్లి పీటలు ఎక్కేందుకు రెడీ అవుతోందంటూ వచ్చిన వార్తలు ఆమె ఫ్యాన్స్‌లో చర్చనీయాంశం అయ్యాయి. తాజాగా సాయి పల్లవి పెళ్లి వార్తలపై క్లారిటీ ఇచ్చింది. సాయి పల్లవి పెళ్లి గురించి పదే పదే వార్తలు రావడానికి ప్రధాన కారణం ఆమె చెల్లి ఇప్పటికే పెళ్లి చేసుకుంది. సాయి పల్లవి చెల్లి పెళ్లి అయింది, కానీ ఇప్పటివరకు సాయి పల్లవి పెళ్లి కాలేదు, అందుకే ఆమె కుటుంబ సభ్యులు పెళ్లి విషయమై ఒత్తిడి చేస్తున్నారని, అందుకే పెళ్లికి సిద్ధం అయిందనే వార్తలు వచ్చాయి. వ్యాపారవేత్త తో పెళ్లికి ఏర్పాట్లు అంటూ కూడా పుకార్లు షికార్లు చేశాయి. దాంతో సాయి పల్లవి సన్నిహితులు అవన్నీ ఒట్టి పుకార్లే అంటూ క్లారిటీ ఇచ్చే ప్రయత్నం చేశారు. అయినా కూడా సాయి పల్లవి పెళ్లి విషయంలో పుకార్లు ఆగడం లేదు. ఎట్టకేలకు ఆమె నుంచి స్పందన రావడంతో మీడియాలో వార్తలకు చెక్ పడ్డట్లు అయింది. తాజాగా సాయి పల్లవి ఒక కార్యక్రమంలో పాల్గొన్న సందర్భంగా మాట్లాడుతూ తాను పెళ్లి చేసుకోబోతున్నట్లు వస్తున్న వార్తల్లో నిజం లేదని క్లారిటీ ఇచ్చింది. అంతే కాకుండా అవన్నీ వట్టి పుకార్లే అని చెప్పుకొచ్చింది. ప్రస్తుతం తన దృష్టి మొత్తం సినిమాలపైనే ఉందని, ఇప్పట్లో పెళ్లి చేసుకోవాలనే ఆలోచన లేదని పేర్కొంది. ప్రస్తుతం సాయి పల్లవి వయస్సు 33 ఏళ్లు మాత్రమే. ఆమె కంటే వయసులో చాలా పెద్ద వారు, ఇండస్ట్రీలో సీనియర్‌లు ఉన్నారు. అయినా కూడా సాయి పల్లవి పెళ్లి గురించి ఎందుకు పదే పదే మాట్లాడుతున్నారు అంటూ ఆమెను అభిమానించే వారు అసహనం వ్యక్తం చేస్తున్నారు. సాయి పల్లవి ఇప్పట్లో పెళ్లి ఆలోచన లేదని క్లారిటీ ఇచ్చిన తర్వాత అయినా మీడియాలో వస్తున్న వార్తలకు చెక్ పడుతుందేమో చూడాలి. ఇప్పటికే సాయి పల్లవి హీరోయిన్‌గా చాలా బిజీగా ఉంది. ఆమె ఓకే చెప్పాలే కానీ రాబోయే నాలుగు అయిదు ఏళ్లకు సరిపడా సినిమాలతో క్యాలెండర్ ఫుల్ అయ్యే అవకాశం ఉంది. అందుకే సాయి పల్లవి ఇప్పట్లో సినిమాలను మానేసి పెళ్లి పీటలు ఎక్కుతుంది అని ఆమె అభిమానులు భావించడం లేదు. కనుక ఆమె పెళ్లి వార్తలను ఆపేస్తే బెటర్ అని ఫ్యాన్స్ అంటున్నారు.





## శ్రీ మహాలక్ష్మి యాగం పోస్టర్ విడుదల

కూకట్ పల్లి, మార్చి 30, ప్రజా కలం ప్రతినిధి:

శ్రీ లక్ష్మీ అమ్మవారి తీరునక్షత్ర పుట్టినరోజు సందర్భంగా విశ్వ శ్రేయస్సు కోసం ఏప్రిల్ 1'వ తేదీ (బుధవారం) సాయంత్రం 5 గంటల నుండి రాత్రి 10 గంటల వరకు కూకట్ పల్లి శ్రీ చిత్తారమ్మ దేవస్థానంలో శ్రీ మహాలక్ష్మి యాగం భక్తి శ్రద్ధలతో నిర్వహించబడుతుంది. ఈ పవిత్ర కార్యక్రమంలో హిందూ బంధువులందరూ కుటుంబ సమేతంగా పాల్గొని శ్రీ భూ సమేత శ్రీ వేంకటేశ్వర స్వామివారి దివ్య అనుగ్రహం పొందవలసిందిగా వినయపూర్వక ఆహ్వానం తెలుపుతున్నాము అని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీ వడ్డేపల్లి రాజేశ్వరరావు మరియు శ్రీ మహాలక్ష్మి యాగం నిర్వహణ కమిటీ సభ్యులు తెలిపారు. అదేవిధంగా కార్యక్రమానికి విచ్చేసే భక్తులు వివిధ ప్రసాదములు స్వీకరించి అమ్మవారి ఆశీస్సులు పొందాలని కోరుతూ కార్యక్రమం యొక్క పాంప్లెట్ (పోస్టర్) ను విడుదల చేశారు.

## ప్రజావాణి దరఖాస్తులను సత్వరంగా పరిష్కరించాలి: కలెక్టర్ హైమావతి.

సిద్దిపేట (ప్రజాకలం) మార్చి 30.

ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా వచ్చిన దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించేందుకు సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కె.హైమావతి సూచించారు. సోమవారం



సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్‌తో కలిసి కలెక్టర్ ప్రజల వినతులను స్వీకరించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యలను వినిపించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలు తమ సమస్యలు పరిష్కారం అవుతాయని నమ్మకంతో ప్రజావాణికి వస్తారని, అందుకే అందిన ప్రతి ఫిర్యాదును క్షుణ్ణంగా పరిశీలించి అర్హతల మేరకు తక్షణమే పరిష్కరించాలని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మొత్తం 200 దరఖాస్తులు స్వీకరించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఆర్వో నాగరాజమ్మ, ఏఓ రాజ్‌కుమార్‌తో పాటు ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## ఆరోగ్యమే మహాభాగ్యం

**- ప్రజలు ఆరోగ్యం పై శ్రద్ధ వహించాలి**

**- టీజీఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి**

**- సంగారెడ్డి పట్టణం లోని 15 వ వార్డులో ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారబించిన నిర్మలా జగ్గారెడ్డి.**

సంగారెడ్డి ప్రతినిధి మార్చ్ 30 ( ప్రజాకలం):

సంగారెడ్డి పట్టణంలోని 15వ వార్డు రాజంపేట్ భవాని మందిర్ వద్ద కౌన్సిలర్ సుష్మిత ప్రశాంత్ ఆధ్వర్యంలో మహేశ్వర మెడికల్



కాలేజీ సహకారంతో ఉచిత మెగా హెల్త్ క్యాంప్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టిజిఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై క్యాంప్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలను వినియోగించుకోవాలని సూచించారు. ఈ హెల్త్ క్యాంప్‌లో వైద్యులు రోగులకు వివిధ ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన మందులు ఉచితంగా పంపిణీ చేశారు. స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని సేవలను వినియోగించుకున్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కూన వనిత సంతోష్ ,కౌన్సిలర్ లు సంగీత మహేష్, వీణా కిరణ్, వంశీ, శ్రీకాంత్ గౌడ్, సతీష్ రెడ్డి నాయకులు కూన సంతోష్ , మహేష్. ముదిరాజ్ , కసిని రాజు, రాజంపేట శ్రీను, ఆరిఫ్, శాంతి కుమార్, చిత్తరీ యాదగిరి వైద్య సిబ్బంది మరియు ప్రజలు పాల్గొన్నారు.





# కంపెనీల కోసం పేదల అసైన్మెంట్ భూములు గుంజుకుంటారా

**- పేద రైతులపై అధికారుల దౌర్జన్యం ఆపకపోతే పోరాటం తప్పదు**

**- మాందాపూర్ రైతులకు అండగా సిపిఎం ఎర్రజెండా..**

**- రైతుల నుండి బలవంతపు భూసేకరణ ఆపాలి**

**- 2013 భూ సేకరణ చట్టం ప్రకారం రైతులకు నష్టపరిహారం ఇవ్వాలి**

**- సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అతిమేల మానిక్ ప్రభుత్వానికి డిమాండ్**

సంగారెడ్డి ప్రతినిధి మార్చి 30 ( ప్రజా కలం): కొండాపూర్ మండలం మాందాపూర్ గ్రామంలోని సర్వే నంబర్ 22లో గల సుమారు 300 ఎకరాల పేద రైతుల అసైన్మెంట్ భూములను కంపెనీలకు ఇచ్చేందుకు చూస్తున్నారు. గ్రామంలో రైతులతో రెవెన్యూ అధికారులు సమావేశం నిర్వహించారు.. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అతిమేల మానిక్ గారు మాట్లాడుతూ 2006 సంవత్సరంలో సుమారు 130 ఎకరాల భూమికి అప్పటి ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ యూపీఏ ప్రభుత్వం చైర్మన్ సోనియాగాంధీ చేతుల మీదుగా పేద రైతులకు పట్టాలు పంపిణీ చేశారని అన్నారు.. ఆ భూములకు కొత్త పట్టా పాస్ పుస్తకాలు ఇవ్వలేదని, ఆన్లైన్లో ఎక్కించలేదని అన్నారు.

# ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి అవినీతి, అక్రమాల్లో హరీష్ రావుకు వాటా

**గూడెం మధుసూదన్ రెడ్డి కోట్ల మైనింగ్ అక్రమాలు చిన్న తప్పా**

**పటాన్ చెరు ప్రాంతంలోని చెట్లు గుట్టలు రాళ్లకు అడిగినా మహిపాల్ రెడ్డి ఆయన తమ్ముడి అవినీతి అక్రమాల బాగోతం చెబుతారు**



పటాన్ చేరు మార్చి 30 (ప్రజా కలం ప్రతినిధి)

పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి, ఆయన తమ్ముడు గూడెం మధుసూదన్ రెడ్డి అవినీతి, అక్రమాలు, భూకబ్జాలను మాజీ మంత్రి హరీష్ రావు వెనకేసుకొని రావడం బాధాకరం. అసెంబ్లీలో మైనింగ్ పై చర్చ జరిగిన సందర్భంలో పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తమ్ముడు గూడెం మధుసూదన్ రెడ్డి చేసిన వందల కోట్ల రూపాయల అవినీతిని చిన్న తప్పు అని ప్రస్తావించడం బాధాకరం. హరీష్ రావు నిజాయితీ పరుడైతే గూడెం మధుసూదన్ రెడ్డి మైనింగ్ అవకతవకలపై సిబి సీఐడికి ఎంక్వేయిరి, సీట్ వేయాలని కోరాలి..పటాన్ చెరు ప్రాంతంలోని చెట్లు గుట్టలు రాళ్లకు అరిగిన మహిపాల్ రెడ్డి ఆయన తమ్ముడి అవినీతి, అక్రమాల బాగోతం చెబుతారు హరీష్ రావు మంత్రిగా ఉన్నప్పుడే లక్డారంలో అక్రమ మైనింగ్ జరిగింది, అప్పటి మైనింగ్ అధికారులు క్లోజర్ లెటర్ ఇవ్వడం నిజం కాదా ? 380కోట్ల అక్రమ మైనింగ్ సంపాదన చిన్న విషయమా..మహిపాల్ రెడ్డి కబ్జాలు, అక్రమ మైనింగ్ లో హరీష్ రావుకు భాగస్వామ్యం, వాటా ఉన్నట్లు అనుమానాలు ఉన్నాయి. వందల.కోట్ల రూపాయల స్కాం జరిగితే ఏం చేశారు. ఇంద్రేశం 450 సర్వేనంబర్ లో 1.12ఎకరాల భూమి, పోచారం సర్వే నంబర్ 62లో వంద ఇళ్లు, భూ కబ్జాలతో వందల, వేల కోట్ల రూపాయల అక్రమార్జనకు పాల్పడిన ఎమ్మెల్యే, అనుచరులపై చర్యలేవి. పాటి గ్రామంలోని ఆనంద్ నగర్ లో ఎమ్మెల్యే మేనల్లుడు జంగారెడ్డి కబ్జాచేసి ప్లాట్ల ఓనర్లపై దౌర్జన్యం చేస్తే హైడ్రా కాపాడింది. ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి చేసిన అక్రమాలకు వాళ్లు ఇళ్లలో కన్నా జైళ్లలోనే ఎక్కువ రోజులు ఉండాలి. కల్వకుంట్ల కవిత 5 నెలలు జైలులో ఉంటే బాధపడని హరీశ్ రావుకు గూడెం మధుసూదన్ రెడ్డి నెల రోజుల జైలుకే బాధపడడం సిగ్గుచేటు. ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి, ఆయన తమ్ముడు మధుసూదన్ రెడ్డికి సంబంధించిన లక్ష గజాల డాక్యుమెంట్లు, కిలోల కొద్ది బంగారం, వేల కోట్ల ఆస్థుల పత్రాలను ఈడి అటాచ్ చేయడం దేశంలోనే మొదటి సారి. ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి అవినీతి, అక్రమాలు, భుజభాలపై పోరాడుతాం.

# జంగంరెడ్డిపల్లిలో దొంగల బీభత్సం

**- కిరాణా దుకాణం తాళం విరగొట్టి చోరీ - 2.5 తులాల బంగారం, రూ.13 వేల నగదు అపహరణ**

**- నలుగురు నిందితుల అరెస్ట్... బంగారం స్వాధీనం**



గజ్వేల్ నియోజకవర్గం:30 మార్చ్ 2026 ( ప్రజా కలం ప్రతినిధి )

తాళం వేసి వెళ్లిన కిరాణా షాపును లక్ష్యంగా చేసుకుని దొంగలు బీభత్సం సృష్టించారు బంగారం,నగదు అపహరించారు అని పోలీసులు తెలిపారు. గజ్వేల్ నియోజకవర్గం జగదేవపూర్ మండలం జంగంరెడ్డిపల్లి గ్రామంలో చోరీ ఘటన కలకలం రేపింది. గ్రామానికి చెందిన ధనలక్ష్మి,నాగరాజు దంపతులు తమ కిరాణా దుకాణాన్ని తాళం వేసి వెళ్లి,మూడు రోజుల తరువాత తిరిగి వచ్చి చూడగా షాపు తాళం విరగొట్టి లోపల ఉన్న సుమారు 2.5 తులాల బంగారు హారం,రూ.13 వేల నగదు దొంగిలించబడినట్లు గుర్తించారు. బాధితుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. దర్యాప్తులో భాగంగా సంఘటనా స్థలాన్ని పరిశీలించిన పోలీసులు అనుమానాస్పదంగా సంచరిస్తున్న నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని విచారించగా, వారు నేరాన్ని అంగీకరించారు. మనబ్ కాకటి (20), ఐనుల్ హాక్ (25), కల్ప జ్యోతి బోరా (22), బికాస్ దాస్ (26) అనే నిందితులు అస్సాం రాష్ట్రానికి చెందినవారని,కుకునూరుపల్లి మండలంలోని కలింగ బ్రీడింగ్ కంపెనీలో సెక్యూరిటీ గార్డులుగా పనిచేస్తున్నట్లు వెల్లడైంది.

విచారణలో భాగంగా జల్సాలకు అలవాటు పడి సులభంగా డబ్బు సంపాదించాలనే ఉద్దేశంతో మార్చి 25 రాత్రి ఈ చోరీకి పాల్పడినట్లు నిందితులు తెలిపారు. నిందితుల వద్ద నుంచి 2.5 తులాల బంగారు హారం, తాళం విరగొట్టడానికి ఉపయోగించిన ఇనుప రాడ్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. దొంగిలించిన రూ.13 వేల నగదును ఖర్చు చేసినట్లు వారు ఒప్పుకున్నారు. నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు సిఐ రవి రాజా తెలిపారు. కేసును చేధించిన జగదేవపూర్ ఎస్ఐ కృష్ణారెడ్డి, పోలీసు సిబ్బందిని అధికారులు అభినందించారు.

## పటాన్‌చెరులో ప్రభుత్వ భూమి ఆక్రమణలపై ఎంఆర్ఓకు కాంగ్రెస్ నాయకుల ఫిర్యాదు

పటాన్ చేరు మార్చి 30 (ప్రజా కాలం) ప్రతినిధి

పటాన్‌చెరు మండలం పరిధిలోని పోచారం గ్రామ సర్వే నెంబర్ 62లో జరుగుతున్న ప్రభుత్వ భూమి ఆక్రమణలపై కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు సుమారు 42 ఎకరాల



విస్తీర్ణం కలిగిన ఈ ప్రభుత్వ స్థలంలో కొందరు అక్రమంగా ఇళ్లు ఇతర నిర్మాణాలు చేపట్టారని ఆరోపిస్తూ సోమవారం నాడు కాంగ్రెస్ నాయకులు ఎంఆర్‌ఓకు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు సర్వే నెంబర్ 62తో పాటు నక్షా బాట పోచారం గ్రామం రామేశ్వరబండ ఇంద్రేశం మున్సిపాలిటీ పరిధిలోని సర్వే నెంబర్ 453 మధ్య ఉన్న పౌనదిని సమగ్రంగా సర్వే చేయాలని వారు డిమాండ్ చేశారు అక్రమ నిర్మాణాల వల్ల విలువైన ప్రభుత్వ భూమి కబ్జాకు గురవుతోందని పేర్కొంటూ, తక్షణమే అధికారులు స్పందించి హద్దులు గుర్తించి రక్షణ చర్యలు చేపట్టాలని కోరారు. ప్రభుత్వ భూములను కాపాడటంతో పాటు చట్టవిరుద్ధంగా ఆక్రమణలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ నాయకులు అధికారులను విజ్ఞప్తి చేశారు.

## ప్రతి సోమవారం మొక్కుబడిగా ప్రజలనుండి దరఖాస్తులు.

**- నత్తనడకన సమస్యల పరిష్కారం.**

**-ఎప్పటిలాగే ప్రజావాణికి 50 ఆర్జీలు**

**- సమస్యలను వెనువెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ ప్రావిణ్య.**

సంగారెడ్డి, ప్రతినిధి మార్చి 30 ( ప్రజా కలం ): సంగారెడ్డి కలెక్టర్ కార్యాలయంలో ప్రతి సోమవారం ప్రజల నుండి మొక్కుబడిగా దరఖాస్తుల స్వీకరణ. పరిష్కారానికి నోచుకొని దరఖాస్తులు. ప్రజా సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలని,ప్రజావాణి దరఖాస్తలను పెండింగ్‌లో ఉంచకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని



జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అధికారులకు ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు మాధురి,పాండు, సబ్ కలెక్టర్ ఉమా హారతితో కలిసి కలెక్టర్ జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... ప్రతి ఆర్జికి ప్రాధాన్యత నిచ్చి సంబంధిత శాఖల అధికారులు నిర్దిష్ట కాలపరిమితిలో పరిష్కారం చూపాలన్నారు. ప్రజలకు పారదర్శకంగా, జవాబుదారీతనంతో సేవలు అందించాలన్నారు. ప్రజావాణిలో రెవెన్యూ, వైద్య ఆరోగ్యం, విద్య, గ్రామీణాభివృద్ధి, పంచాయతి, వ్యవసాయ, మహిళా శిశు సంక్షేమం, బీసీ అభివృద్ధి శాఖలు, నీటి పారుదల, ట్రాన్స్పోర్ట్, అనిమల్ హస్బెండ్రి, మున్సిపాలిటీలు, ఉపాధి తదితర శాఖలకు సంబంధించి 50 ఆర్జీలు అందాయి. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది జిల్లా నలుమూలల నుండి ఎంతో ఆశతో వ్యస ప్రయాసలకు ఓర్చుకొని జిల్లా కలెక్టర్ కార్యాలయానికి చేరుకున్న ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## గజ్వేల్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు కిరణ్ సాగర్ ను సన్మానించిన కౌన్సిలర్ అత్తెల్లి శ్రీనివాస్

గజ్వేల్ :30 మార్చ్ 2026 ( ప్రజా కలం ప్రతినిధి )

గజ్వేల్ బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా ఇటీవల ఎన్నికైన కిరణ్ సాగర్ ను సోమవారం 20వ వార్డులో వార్డ్ కౌన్సిలర్ అత్తెల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ గజ్వేల్ బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా ఘన విజయం సాధించిన కిరణ్ సాగర్ కు అభినందనలు శుభాకాంక్షలు, న్యాయ వ్యవస్థలో క్రియాశీల పాత్ర పోషిస్తూ సామాన్యులకు న్యాయం జరిగే విధంగా కృషి చేస్తూ అందరి అభిమానం పొందిన కిరణ్ సాగర్ గజ్వేల్ బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా ఎన్నికవ్వడం సంతోషంగా ఉంది,తన పదవీకాలంలో న్యాయమూర్తుల సమస్యల పరిష్కారానికి,బార్ అసోసియేషన్ అభివృద్ధికి కృషి చేస్తారని, ఆశిస్తూ,రాబోయే కాలంలో మరిన్ని ఉన్నత పదవులు స్వీకరించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాం,లాయర్ గా విధులు నిర్వహిస్తూ సామాజిక సేవా కార్యక్రమాల్లో ముందు వరుసలో ఉంటూ,పలువురికి ఆదర్శంగా నిలుస్తున్న కిరణ్ సాగర్ కు మరొక్కసారి అభినందనలు శు భాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో 20 వ వార్డ్ పెద్దలు,యువకులు,వార్డ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు






## విజేతలకు విన్నర్ ప్రైజ్ మనీతో పాటు ట్రోఫీలను అందజేసిన పన్నాల కృష్ణారెడ్డి వల్లపు ప్రవీణ్ యాదవ్ ఎంపల్ల ప్రణీత్ రెడ్డి

మహేశ్వరం, మార్చ్ 30,(ప్రజా కలం)

గత కొన్ని సంవత్సరాలుగా గ్రామ యువకులచే నిర్వహిస్తున్న నాదర్గుల్ ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్‌ను ఈ సంవత్సరం కూడా విజయవంతంగా నిర్వహించారు. ఈ సీజన్‌లో విజేతలకు విన్నర్ ప్రైజ్ మనీతో పాటు ట్రోఫీలను . విన్నర్ టీమ్‌కు పన్నాల కృష్ణారెడ్డి, రన్నర్ టీమ్‌కు వల్లపు ప్రవీణ్ యాదవ్, ఎంపల్ల ప్రణీత్ రెడ్డి బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, మాజీ ప్రజా ప్రతినిధులు, వివిధ రాజకీయ పార్టీలకు చెందిన నేతలు మరియు గ్రామ యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. విన్నర్ ప్రైజ్ మనీ 55,555 వేల రూపాయలు రన్నర్ ప్రైజ్ మనీ 33,333 వేల రూపాయలు అందజేశారు.

## తెలంగాణ ఉద్యమకారుల ముందస్తు అరెస్టులు సరికాదు

### బడంగ్ పేట మాజీ బిఆర్ఎస్ అధ్యక్షుడు బి. వెంకట్రాంరెడ్డి

మహేశ్వరం, మార్చ్ 30,(ప్రజా కలం)

తెలంగాణ ఉద్యమకారుల అక్రమ అరెస్టులు సరికాదని తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ రాష్ట్ర నాయకుడు, బడంగ్ పేట మాజీ బిఆర్ఎస్ అధ్యక్షుడు బి. వెంకట్రాంరెడ్డి అన్నారు. తెలంగాణ ఉద్యమకారులకు గత ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరుతూ తెలంగాణ ఉద్యమ సంఘాలు నేడు అసెంబ్లీ ముట్టడికి పిలుపునిచ్చిన నేపథ్యంలో తెలంగాణ ఉద్యమకారులు వెంకట్రాంరెడ్డి, సంతోష్ ముదిరాజ్, రాజ్ కుమార్, యాతం బాల్ రాజ్ తదితరులను పోలీసులు ముందస్తుగా అరెస్ట్ చేసి స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా వెంకట్రాంరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారులకు గత ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు



చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఏర్పడి సుమారు రెండున్నర సంవత్సరాలు పూర్తి కావస్తున్నా నేటికీ తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను అమలు చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తూ తెలంగాణ ఉద్యమకారులు అసెంబ్లీ ముట్టడికి పిలుపునిస్తే, హామీలను అమలు చేసే ప్రక్రియపై నోరు మెదపని రాష్ట్ర ప్రభుత్వం, తెలంగాణ ఉద్యమకారులను అక్రమంగా ముందస్తు అరెస్ట్ లు చేయడం సరికాదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని,తక్షణమే చట్ట పరమైన సబ్ కమిటీ వేసి తెలంగాణ ఉద్యమకారులను గుర్తించి, ఉద్యమకారులను ప్రభుత్వం ఆదుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నవీన్,నర్సింహా తదితరులు పాల్గొన్నారు.

## తైబజార్ వేలం పాటలో మేకల సంతను కైవసం

### చేసుకున్న మిద్దింటి సిద్దు ఏపూరి ప్రభాకర్
### తైబజార్ వేలం పాటలో పాల్గొన్న గ్రామ సర్పంచ్ శ్రీ మునగపాటి నవీన్
### మహేశ్వరం మండల అభివృద్ధి అధికారి శైలజా రెడ్డి, మండల పంచాయతీ అధికారి రవీందర్ రెడ్డి

మహేశ్వరం, మార్చ్ 30,(ప్రజా కలం)

గ్రామ పంచాయతీ మహేశ్వరం నందు ప్రతి శుక్రవారం నిర్వహించే తైబజార్ మేకల సంత 2026-27 ఆర్థిక సంవత్సరానికి గాను గ్రామ సర్పంచ్ శ్రీ మునగపాటి నవీన్ అధ్యక్షతన మహేశ్వరం మండల అభివృద్ధి అధికారి శైలజా రెడ్డి, మండల పంచాయతీ అధికారి రవీందర్ రెడ్డి పాలక వర్గ సభ్యుల ఆద్వర్యంలో గ్రామ పంచాయతీ మహేశ్వరం కార్యాలయము ఆవరణలో తేదీ:30-03-2026 సోమవారం రోజున ఉదయం 10.30 గంటలకు వేలం పాట నిర్వహించగ వేలం పాటలో శ్రీ మిద్దింటి సిద్దు తండ్రి మిద్దింటి యాదయ్య గారు 7,80,000 లకు మొదటి వేలం పాటదారుగా 2026-27 ఆర్థిక సంవత్సరానికి గాను తైబజార్ మరియు మేకల సంతను కైవసం చేసుకోవడం జరిగింది. మరియు కూరగాయల మార్కెట్ ను శ్రీ ఏపూరి ప్రభాకర్ తండ్రి ఏపూరి రాములు గారు 2,00,000 లకు మొదటి వేలం పాటదారుగా సొంతం చేసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమములో ఉప సర్పంచ్ శ్రీ జొరల రమేశ్ గారు, వార్డు సభ్యులు తింగిరికారి బేబీ, పోల్కం సునీత, ఆవులకాడి కిష్టమ్మ, స్వర్ణగంటి సంజీవ, మహమ్మద్ ఆజం, కడమోని స్వాతి, వత్తుల శాలిని, కాకి పరమేష్, దిద్దెల శ్రీశైలం, ఆకుల వీరిబాబు, సున్నం స్వప్నా, జటావత్ రుకేష్, రెవెళ్ళ చంద్రమౌళి, వేలం పాటదారులు పంచాయతీ కార్యదర్శి సుజాత పాల్గొన్నారు.



## అందరి సహకారంతో పార్టీ అభివృద్ధికి కృషి చేస్తా

### -బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ కమిటీ అధ్యక్షుడుగా కటికల శ్రీహరి ముదిరాజ్





మహేశ్వరం, మార్చ్ 30,(ప్రజా కలం)

అందరి సహకారంతో బిఆర్ఎస్ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ కమిటీ అధ్యక్షుడు కటికల శ్రీహరి ముదిరాజ్ అన్నారు. మహేశ్వరం మండలం తుమ్మలూరు గ్రామ బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ కమిటీ అధ్యక్షులు కటికల శ్రీహరి ముదిరాజ్, ఉప అధ్యక్షులు. పామ్. శేఖర్ రెడ్డి ఏ శ్రీనివాస్,ప్రధాన కార్యదర్శి వొళవోజ్, సుభాష్,.జెనిగే మహేష్ యాదవ్,కోశాధికారి ఎర్రవాపు రత్నం యూత్ అధ్యక్షులు జెనిగే శేఖర్ యాదవ్,ప్రధాన కార్యదర్శి వొళవోజ్. యోగి, యూత్ ఉప అధ్యక్షులు రాజమౌని. కొండల్,బీసీ సెల్ అధ్యక్షులు సంపంగి. చిన్న రాజు,బీసీ సెల్ ఉప అధ్యక్షులు జెనిగే. కృష్ణ యాదవ్,ప్రధాన కార్యదర్శి ఏడ్ల. సురేష్ ఎస్సి సెల్ అధ్యక్షులు భయగాళ్ల దర్శన్ ప్రధాన కార్యదర్శి మంచాల కుమార్ మైనార్టీ అధ్యక్షులు షేక్ జంగీర్ మహిళా అధ్యక్షురాలు సబితా రైతు అధ్యక్షులు మెది రెడ్డి రంగారెడ్డి సోషల్ మీడియో ఏనుగు. కరుణాకర్,అడ్డెకర్. శ్రీకాంత్, జంగయ్య. రమేష్, మాజీ. ఉప సర్పంచ్ గోవర్ధన్. మంచాల రాజు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ కమిటీ అధ్యక్షుడు కటికల శ్రీహరి ముదిరాజ్ మాట్లాడుతూ పార్టీ అభివృద్ధి కోసం అందరితో కలిసి పార్టీలు ముందుకు తీసుకెళ్తారని ఆయన అన్నారు. నన్ను గ్రామ శాఖ అధ్యక్షులుగా ఎన్నుకున్నందుకు సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## ప్రగతి ఉన్నత పాఠశాల పై చర్యలు తీసుకోవాలి

### కడ్తాల్ నగర కార్యదర్శి నేనావత్ పవన్

కడ్తాల్, మార్చ్ 30, (ప్రజా కలం)

అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ కడ్తాల్ శాఖ ఆధ్వర్యంలో ప్రగతి ఉన్నత పాఠశాలలో 5 వ తరగతి చదువుతున్న విద్యార్థి పై ఉపాధ్యాయుడు విచక్షణ కోల్పోయి దాడి చెయ్యడం పై నిరసిస్తూ విద్యార్థులను చిత్రహింసలకు గురిచేస్తున్న ప్రగతి పాఠశాల పై చర్యలు తీసుకోవాలని ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కడ్తాల్ నగర కార్యదర్శి నేనావత్ పవన్ మాట్లాడుతూ పసికందు విద్యార్థి పై ఉపాధ్యాయుడు విచక్షణ కోల్పోయి చర్మం ఊడేటట్టు కొట్టడం చాలా బాధాకరం అని అన్నారు. అర్హత లేని ఉపాధ్యాయులతో విద్యాబోధన






చేయిస్తూ తక్కువ జీతం తో పని చేస్తారని మానసికంగా సరిగ్గా లేనివారిని ఉపాధ్యాయులుగా నియమించుకుంటూ విద్యార్థులను వేధిస్తూ తల్లిదండ్రులను మరియు సమాజాన్ని మోసం చేస్తున్న ప్రగతి ఉన్నత పాఠశాల పైన చర్యలు తీసుకోవాలని అని అన్నారు. ధర్నా చేస్తున్న సమయంలో పాఠశాలకు చేరుకున్న ఎంఈఓ ని పాఠశాల పైన చర్యలు తీసుకోవాలని చెప్పడం జరిగింది. అనంతరం కడ్తాల్ పోలీస్ స్టేషన్ లో దిన పత్రికలో వచ్చిన వార్తను ఆధారం గా చేసుకొని సూ మోటో కేసు చెయ్యాలని కడ్తాల్ పోలీస్ స్టేషన్ లో ఏబీవీపీ నాయకులు పిర్యాదు చేశారు. ఈ కారిక్రమంలో ఏబీవీపీ రాష్ట్ర నాయకులు లండం మల్లేష్,గోరటి భరత్,కట్టుమల్ల విజయ్,నాయకులు సుమన్,ప్రవీణ్,శ్రీకాంత్, మల్లేష్,అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం తన ఉదాసీనతను బయట పెట్టుకుంటుంది

### -ఉద్యమకారుల అరెస్టు అప్రజాస్వామికం
### -టిడబ్ల్యూజేఎఫ్ మహేశ్వరం నియోజకవర్గం అధ్యక్షులు తడక నర్సింహా కార్యదర్శి సురేందర్
### -ఉద్యమకారుల అరెస్టును తీవ్రంగా ఖండించిన టిడబ్ల్యూజేఎఫ్
### -సమస్యలు పరిష్కరించకపోతే ప్రత్యక్ష కార్యచరణ ప్రణాళికకు సిద్ధం



మహేశ్వరం, మార్చ్ 30,(ప్రజా కలం)

స్వరాష్ట్ర సాధన కోసం ఎన్నో నిర్బంధాలను ఎదుర్కొని రాష్ట్రాన్ని సాధించుకుని ఉద్యమకారుల ఆకాంక్షను నెరవేర్చుకున్న తరుణంలో ఉద్యమకారుల సంక్షేమం కోసం పోరాడుతున్న వేళ వారిని ముందస్తు అరెస్టుల పేరిట నిర్బంధించడం ప్రజా వ్యతిరేకమని టిడబ్ల్యూజేఎఫ్ మహేశ్వరం నియోజకవర్గం అధ్యక్షులు తడక నర్సింహా కార్యదర్శి సురేందర్ ఖండించారు. సోమవారం పలుచోట్ల తెలంగాణ ఉద్యమకారులను పోలీసులు ముందస్తు అరెస్టులు చేయడం అప్రజాస్వామికమని వారు పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమంలో అన్ని వర్గాలు పోరాడి రాష్ట్రాన్ని సాధించుకున్నాయని ఇందులో జర్నలిస్టుల పాత్ర ఎంతో కీలకమని వివరించారు. షాద్ నగర్ లో వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు, సీనియర్ జర్నలిస్టు తెలంగాణ ఉద్యమకారులు ఎండి ఖాజాపాషా (కేపి)నీ పోలీసులు ముందస్తు అరెస్టు చేయడం సమంజసం కాదని పేర్కొన్నారు. తెలంగాణ రెండవ విడత ఉద్యమంలో తమ వంతు పాత్ర పోషించిన మీడియా ప్రతినిధులు స్వరాష్ట్రం సాధించుకున్నాక ఇప్పుడు ఇండ్ల వద్దకు వచ్చి జర్నలిస్టులను సైతం అరెస్టు చేయడం సరికాదని పేర్కొన్నారు. ఉద్యమ వార్తలను వారు విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లడం ద్వారా ప్రజలను చైతన్యపరిచారన్నారు. ఆనాడు జర్నలిస్టులు ర్యాలీలు, నిరసన ప్రదర్శనలు నిర్వహించి, రాష్ట్ర సాధన కోసం గళమెత్తారన్నారు. పాత్రికేయ నిబద్ధతలో భాగంగా తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు మద్దతుగా వార్తలు, వ్యాసాలు, కథనాలు రాశారన్నారు. ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం పలువురు జర్నలిస్టులు తమ వృత్తిని సైతం లెక్కచేయకుండా కూడా త్యాగం చేశారనీ, ఇది ఉద్యమానికి పెద్ద ప్రేరణగా నిలిచిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే ఉద్యమకారుల సంక్షేమాన్ని పట్టించుకోవాలని ఉద్యమంలో పాల్గొన్న జర్నలిస్టులకు ప్రత్యేక హోదా కల్పించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చకపోతే ప్రత్యక్ష కార్యాచరణ ప్రణాళికను రూపొందించడం ఖాయమని హెచ్చరించారు.

## దేశ అభివృద్ధిలో కీలక పాత్ర మహిళలు కీలకం-సుధాకర్ గాందే

### కస్తూర్బా గాంధీ మహిళా కళాశాలలో ఘనంగా ఎంబీఏ గ్రాడ్యుయేషన్ వేడుకలు

సికింద్రాబాద్, మార్చి 30: పస్తుత తరుణంలో అన్ని రంగాల్లోనూ ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ ప్రాధాన్యం పెరుగుతోందని, అందుకు అనుగుణంగా విద్యార్థులు నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవాలని ప్రముఖ ఇన్వెస్ట్మెంట్ బ్యాంకర్ సుధాకర్ గాందే సూచించారు. సికింద్రాబాద్ మారెడుపల్లిలోని కస్తూర్బా గాంధీ మహిళా కళాశాలలో ఎంబీఏ 2025 బ్యాచ్ విద్యార్థుల గ్రాడ్యుయేషన్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. గ్రాడ్యుయేషన్ కొత్త అవకాశాల ఆరంభమని, మారుతున్న వ్యాపార ప్రపంచంలో ఆవిష్కరణ, నైతిక విలువలతో కూడిన నాయకత్వం అవసరమని అన్నారు. మహిళల ఆర్థిక భాగస్వామ్యాన్ని పెంచాల్సిన అవసరం ఉందని పేర్కొంటూ, మహిళా పట్టభద్రులు దేశ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాలేజీ సెక్రటరీ-కరస్పాండెంట్ మొహమ్మద్ ఫహీముద్దిన్,జాయింట్ సెక్రటరీ జి.ఎం. రమేష్, ట్రెజరర్ డి. సురేష్ కుమార్, ప్రిన్సిపల్ డా. రాజశ్రీ తదితరులు పాల్గొన్నారు.




## యుద్ధాలు మానవ మనుగడకే గొడ్డలి పెట్టు

### యుద్ధాన్ని నివారిద్దాం అనే నినాదాలతో హోరెత్తిన చార్మినార్
### బాలాపూర్ మండల సిపిఐ కార్యదర్శి ముకుందం గారు చంద్రశేఖర్ రెడ్డి

మహేశ్వరం, మార్చ్ 30,(ప్రజా కలం)

శాంతి ర్యాలీ చార్మినార్ నుంచి ఎగ్జిబిషన్ గ్రౌండ్ వరకు దేశంలో జరుగుతున్న యుద్ధాలు మానవ మనుగడకే గొడ్డలి పెట్టుఅని బాలాపూర్ మండల సిపిఐ కార్యదర్శి ముకుందం గారు చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. అలాంటి యుద్ధాలు దేశానికి మంచిది కాదని యుద్ధము వద్దు శాంతి ముద్దు కలిసి ఉంటే కలదు సుఖం విడిపోతే దేశానికి నష్టం అనే నినాదాన్ని తీసుకొని జాతీయ నాయకులు చార్మినార్ వద్ద ముక్తకంఠంతో దేశాన్ని కాపాడుకుందాం యుద్ధాన్ని నివారిద్దాం అనే నినాదాలతో హోరెత్తిన చార్మినార్ యుద్ధానికి స్వస్తి పలకండి దేశాభివృద్ధిలో పాలుపంచుకోండి అని సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో మహా ర్యాలీతో ఎగ్జిబిషన్ గ్రౌండ్ వరకు వెళ్లడం జరిగింది. ఈ ర్యాలీలో పాల్గొన్న కామ్రేడ్స్ నాయకులకు అన్ని పార్టీల కార్యకర్తలకు బాలాపూర్ మండల సమితి తరపున విప్లవ వందనాలు దేశమంటే మట్టికాదో దేశమంటే మనుషులు అలాంటి మంచి మనసుల మధ్యన విభేదాలు సృష్టిస్తున్న అరాక శక్తులను తరిమికొట్టాలని అన్నారు.

## ప్రజావాణి లో వచ్చిన ఫిర్యాదులు వెంటనే పరిష్కరించాలి

### రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి

మహేశ్వరం, మార్చ్ 30,(ప్రజా కలం)

సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి (33) ఫిర్యాదులు అందాయి. ప్రజల నుండి వివిధ అంశాలకు సంబంధించిన ఫిర్యాదుల వినతి పత్రాలు జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి, అదనపు



కలెక్టర్ (రెవెన్యూ) చంద్రా రెడ్డితో కలిసి స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా ప్రజల సమస్యలను పరిష్కరించడంలో అధికారులు మరింత శ్రద్ధ కనబరచాలని, వచ్చిన ఫిర్యాదులు వెంటనే పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమము కేవలం సమస్యలు విని దరఖాస్తులు స్వీకరించే విధంగా కాకుండా, పరిష్కారాల వేదికగా నిలిచేలా ప్రతి ఒక్కరు పని చేయాలని, ఫిర్యాదులు స్వీకరించిన వెంటనే పరిష్కారం చూపాలని అధికారులకు సూచించారు. ప్రజావాణి కార్యక్రమాన్ని సమస్యలు పరిష్కరించే వేదికగా మార్చాలని తెలిపారు. ఫిర్యాదులు సమర్పించడానికి వచ్చిన ప్రజలకు అవసరమైన సూచనలు, సహాయం అందించడంలో అధికారులు సిబ్బంది చొరవ చూపాలని అన్నారు. రెవెన్యూ శాఖ-- 08, ఇతర శాఖలు -- 25, మొత్తం 33 దరఖస్తులు అందాయి. ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) చంద్రా రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి సంగీత, వివిధ శాఖల జిల్లా అధికారులు, మున్సిపల్ అధికారులు, మండల తహశీల్దారులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మీయుల సమక్షంలో అంజిబాబు జన్మదిన వేడుకలు

కూకట్ పల్లి, మార్చి 30, ప్రజా కలం ప్రతినిధి:

సీనియర్ జర్నలిస్టు నాగుల అంజిబాబు జన్మదిన వేడుకలు సురవరం ప్రతాపరెడ్డి తెలుగు వర్సిటీలో ఘనంగా జరిగాయి. జర్నలిజంలో ఉన్నత విద్య అభ్యసిస్తున్న ఆయనకు మిత్రులు శుభాకాంక్షలు తెలిపారు. పుట్టినరోజు సందర్భంగా మిత్రులు, ఆత్మీయులు అంజిబాబుతో కేకు కట్ చేయించి వేడుక జరిపారు. ఎ సందర్భంగా వారు నిండునూరేళ్లు ఆరోగ్యంగా,ఆనందంగా జీవించాలని కోరుకుంటూ అభినందించారు. అనంతరం వర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య కోట్ల హనుమంతరావు, జానపద విభాగం డీన్ విజయ్ పాల్, జర్నలిజం అధ్యాపకులు డా షేక్ హసీనా, షేక్ షమీర్, గోపాల ల వద్ద ఆశీర్వాదం తీసుకున్నారు. శుభాకాంక్షలు తెలిపిన అందరికీ అంజిబాబు ధన్యవాదాలు తెలిపారు.



## విద్యుత్ శాఖలో పనిచేస్తున్న ఆర్టిసన్ లకు, కార్మికులకు ఏపీ ఎస్ ఈ బి రూల్స్ ను వర్తింపజేయాలి

# విద్యుత్ ఆర్టిసన్ల ఆందోళన ఉధృతం

మల్కాజిగిరి,మార్చి 30 ( ప్రజా కలం ప్రతినిధి)

విద్యుత్ శాఖలో పనిచేస్తున్న ఆర్టిసన్ లకు, కార్మికులకు ఏపీ ఎస్ ఈ బి రూల్స్ ను వర్తింపజేయాలని రాష్ట్రవ్యాప్త ఆందోళనలో భాగంగా సోమవారం సైనిక్ పురి డివిజన్ మౌలాలి కార్యాలయాల ఎదుట ధర్నాను నిర్వహించి సమస్యల పరిష్కారంపై ప్రభుత్వం,యాజమాన్యం అనుసరిస్తున్న మొండి వైఖరిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శాంతియుత నిరసనలకు ఫలితం లేకపోవడంతో, తదుపరి పోరాట పటిమను పెంచేందుకు ఆర్టిసన్ ఎంప్లాయిస్ జాక్ నాయకులు ఏప్రిల్ 2వ తేదీన సర్కిల్ కార్యాలయాల ఎదుట భారీ




ధర్నా మరియు 'వంటా-వార్పు' కార్యక్రమం,ఏప్రిల్ 8న ఇప్పటికే సమ్మె నోటీసు ఇచ్చిన నేపథ్యంలో,8 ఏప్రిల్ నుండి రాష్ట్రవ్యాప్తంగా ఆర్టిసన్ కార్మికులు అందరూ నిరవదిక సమ్మెకు దిగుతున్నట్లు స్పష్టం చేశారు.సంస్థ ఎదుగుదలకు నిరంతరం శ్రమిస్తున్న తమ సమస్యలను పట్టించుకోకుండా ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని, పీస్ రేట్ కార్మికులను జీవో నెంబర్ 11 ప్రకారం సమాన పనికి సమాన వేతన అందేలాగా చేయాలన్నారు.తమకు జరిగిన అన్యాయాన్ని సరిదిద్దే వరకు ఈ ఉద్యమం ఆగదు అని జాక్ నాయకులు పేర్కొన్నారు. యాజమాన్యం తక్షణమే స్పందించి చర్చలకు పిలవాలని,లేనిపక్షంలో జరిగే పరిణామాలకు అధికారులు,ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి ఉంటుందని వారు పునరుద్ఘాటించారు.ఈ నిరసన కార్యక్రమంలో హబ్సిగూడ సర్కిల జేఏసీ ఏసీ చైర్మన్ వెంకట్ రెడ్డి, కో-కన్వీనర్ క్రిస్టోఫర్,బాల్ రెడ్డి,రంగు జానయ్య గౌడ్, ఉపేందర్ రెడ్డి,సంతోష్ రెడ్డి,యాదగిరి,మల్లా రెడ్డి, రాము,జానీ,రమ, మమత,సుగుణ తదితరులు పాల్గొన్నారు.

# బాబు జగ్జీవన్ రామ్ విగ్రహావిష్కరణ ఆహ్వానం

## మందకృష్ణ మాదిగను కలిసిన దళిత సోదరులు

గజ్వేల్ నియోజకవర్గం:30 మార్చ్ 2026 ( ప్రజా కలం ప్రతినిధి )

గజ్వేల్ నియోజకవర్గం అహ్మదీపూర్ గ్రామానికి చెందిన ఎస్సీ దళిత సోదరులు, మరియు పెద్దలు ఎంఆర్పీఎస్ వ్యవస్థాపకుడు మరియు జాతీయ అధ్యక్షులు,పద్మశ్రీ పురస్కార గ్రహీత మంద కృష్ణ మాదిగ ని వారి స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పరస్పరం సామాజిక అంశాలు,మాదిగ సమాజ అభివృద్ధి, ప్రస్తుత పరిస్థితులు మరియు భవిష్యత్ కార్యక్రమాలపై సుదీర్ఘంగా చర్చించారు. అలాగే, ఈ నెలలో మన అహ్మదీపూర్‌లో నిర్వహించబడనున్న



మహనీయుల జయంతి వేడుకల సందర్భంగా మరియు బాబు జగ్జీవన్ రామ్ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేయాలని మంద కృష్ణ మాదిగ ని వినమ్రంగా ఆహ్వానించారు. దీనికి ఆయన సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి మహనీయులు నిరంతరం కృషి చేసిన విషయాన్ని గుర్తు చేసుకుంటూ,వారి అడుగుజాడల్లో నడుస్తూ సమాజానికి చెందిన అన్ని వర్గాల ప్రజలు స్నేహపూర్వకంగా, ఐక్యంగా ఉండాలని ఆకాంక్ష వ్యక్తం చేశారు. ఈ భేటీ స్నేహపూర్వక వాతావరణంలో జరిగి,సమాజ అభ్యున్నతికి పరస్పరం కలిసి పనిచేయాలని నిర్ణయించుకున్నారు.

## అప్పుడు అడ్డు గోడలు,గేట్లు...

# తాజాగా సమాధులు

## పేరుకే బోర్డు భూమి, జరిగేది అవినీతి?





హైదరాబాద్, మార్చి 30 (ప్రజా కలం ప్రతినిధి)

కంటోన్మెంట్ నియోజకవర్గం లో అవినీతి ఏరులై పారుతోందని ఆరోపణలు భారీ ఎత్తున వినిపిస్తున్నాయి. కంటోన్మెంట్ భూములను కాపాడాల్సిన అధికారులు నిద్ర మత్తులోతూలుతున్నట్లు కొన్ని సంఘటనలు చెబుతున్నాయి. బోర్డుకు చెందిన భూములు అయినప్పటికీ కొద్దిమంది అక్రమార్కులు వారి ఇష్టానుసారంగా బాగా వేస్తూ వారి ఖబంధ హస్తాల్లో బంధిస్తున్నారు. అధికారుల చొరవ చూపకపోవడం, అక్రమార్కుల ఆమ్యామ్యాలకు లొంగిపోవడంతో కోట్ల రూపాయల విలువైన భూములు ప్రైవేటు వ్యక్తుల్లోకి చేరుతున్నాయి. దీంతో బోర్డుకు ఆదాయం తగ్గుతుంది,ఆర్థికంగా నష్టం చేకూరుతుంది. ఎందుకు నిధులు లేవని గగ్గోలు పెడుతున్న అధికారులు బోర్డు పరిధిలో ఉన్న వారి భూముల విషయంలో మాత్రం పెడచెవిన పెడుతున్నారు అని చెప్పక తప్పదు. కంటోన్మెంట్ నియోజకవర్గం బోయిన్పల్లి పరిధిలోని బోర్డు కు సంబంధించిన భూమి అని అధికారులు ఒక బోర్డును ఏర్పాటు చేశారు. ఇలా బోర్డును ఏర్పాటు చేసి భూమిని రక్షించే ప్రయత్నం చేసిన ఆ బోర్డును ఏమాత్రం



చేయడం లేదు. బోర్డు ఉన్న ఆ భూములు సమాధులు ఏర్పాటు చేసి వారి పని వారు చక్కపెట్టేశారు. ఇంత జరిగినా ఈ భూమిపై బోర్డు అధికారులు మాత్రం ఇప్పటికి స్పందించలేదు. కనీసం ఆ సమాధాలు ఎవరు ఏర్పాటు చేశారు? అందుకు బోర్డు నుంచి అనుమతి ఉన్నాడా లేదా అన్న వివరాలు వెల్లడించలేదు. అధికారులు కల్లుండి చూడలేని స్థితి లో ఉన్నారా? లేక ప్రభుత్వ భూమి కబ్జా చేసిన పట్టించునే వారు లేరా అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

**కంటోన్మెంట్ బోర్డు ఉన్నా సమాధులు**

ఇది కంటోన్మెంట్ కు చెందిన భూమి. సర్వహక్కులు బోర్డుకు ఉన్నవి. ప్రవెట్ వ్యక్తులు ఇక్కడ ఎటువంటి నిర్మాణాలు చేపట్టెందుకు వీలు లేదు. ఒక వేల ఏదైనా నిర్మాణం చేస్తే బోర్డు అధికారులు చర్యలు తీసుకోవచ్చు. కానీ ఈ భూమి విషయం లో మాత్రం అధికారులు నిర్లక్ష్యం గా వ్యవహారిస్తున్నట్లు అర్థం అవుతోందని స్థానికులు తెలిపారు. బోర్డు అధికారులు ఈ భూమి వద్ద ఒక బోర్డ్ ఏర్పాటు చేసినా, సమాధులు ఎలా నిర్మించారు అని అధికారులను ప్రశ్నిస్తున్నారు. పేదలు ఇంటి నిర్మాణం చేస్తే చూస్తూ ఊరుకోని వారు పక్షపాతం చూపుతున్నారు అన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. పెద్ద లకు ఒక న్యాయం, పేదలకు మరో న్యాయమా.. ఇదెక్కడి న్యాయం అని అడుగుతున్నారు.

**ఆక్రమణ కోసమే సమాధులు**

ఖాళీ స్థలంలో నిర్మాణాలు చేపడితే కూల్చివేసేందుకు అవకాశం మెండుగా ఉంది. కానీ సమాధులు నిర్మాణం చేస్తే వాటిని తొలగించడానికి అంత సులువు కాదని అక్రమార్కుల ఆలోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. అందులో భాగంగానే బోర్డు స్థలంలో సమాధులు నిర్మాణం చేసి చేతులు దులుపుకున్నారు. కాలక్రమమైన ఆ సమాధులను తొలగించి వారికి అవసరమైన భవనాలు నిర్మించుకునే ఆలోచనలో ఉన్నట్లు అర్థమవుతుంది. ఇదిలా ఉంటే ఆ పక్కనే ఉన్న ఖాళీ స్థలంలో గతంలో చెత్తను కుప్పలుగా వేసేవారు. ఆ తరువాత ఆ చెత్తను తొలగించి నర్సరీ ఏర్పాటు మొక్కలు అమ్మేందుకు ప్రయత్నించారు. ఇలా 15 రోజులపాటు నర్సరీ కొనసాగించి రాత్రికి రాత్రి తొలగించారు. ఆ తర్వాత అస్థలం చుట్టూ గోడలు నిర్మించారు.. ఇలా ఒక్కొక్కటి చేస్తూ వచ్చారు. నిజానికి ప్రయివేట్ భూమిలో భూయజమాని తన పేరుతో ఏదైనా బోర్డు ఏర్పాటు చేస్తారు. కానీ ఇక్కడి భూమి వద్ద ఏ బోర్డు లేదు.అంటే ఈ భూమిని అక్రమంగా ఆక్రమించే ప్రయత్నం జరుగుతుందని ఈ మార్పులు చెప్పకనే చెప్పుతున్నాయి.పేదవారి పై బ్రాహ్మస్త్రం ప్రయోగించే అధికారులు ఇక్కడ జరుగుతున్న వ్యవహారం కనిపించడం లేదా? లేక సమాచారం లేదా? అన్నది మాత్రం తెలియదు.ప్రభుత్వ భూములు అంటే ప్రజల భూమిని కాపాడే అధికారులు నిద్ర మత్తులో ఉన్నారా? లేక కబ్జా దారులతో చేతులు కలిపారా? అన్నది ప్రజలకు సమాధానం చెప్పాల్సి ఉన్నది. అధికారులు స్పందిస్తారా? లేక చేతులు కట్టుకొని ఉంటారా అన్నది తెలియాల్సి ఉంది.




# భక్తుల భద్రతపై నిర్లక్ష్యం వద్దు

## ముందస్తు చర్యలు తీసుకోండి: కుమ్మరి రాజు




మల్కాజిగిరి,మార్చి 30 (ప్రజా కలం ప్రతినిధి)

తెలంగాణలో ప్రసిద్ధి చెందిన సలేశ్వరం లింగమయ్య స్వామి జాతర మరికొన్ని రోజుల్లో ప్రారంభం కానుండగా, భక్తుల భద్రతపై ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. నాగర్‌కర్నూల్ జిల్లా అమ్రాబాద్ టైగర్ రిజర్వ్‌లో ఏప్రిల్ 1 నుండి 6 వరకు జరిగే ఈ జాతరకు లక్షలాది మంది భక్తులు హాజరుకానున్నారు.ప్రతి సంవత్సరం లాగే ఈసారి కూడా భారీ రద్దీ ఉండే అవకాశం ఉన్నప్పటికీ, తగిన స్థాయిలో భద్రతా ఏర్పాట్లు లేకపోతే ప్రమాదాలు సంభవించే అవకాశాలు ఉన్నాయని సామాజిక కార్యకర్త కుమ్మరి రాజు హెచ్చరించారు. సోమవారం తెలంగాణ సచివాలయంలో దేవాదాయ శాఖ మంత్రి కార్యాలయాన్ని సందర్శించి,ఎం.ఎస్.ఎస్ కార్యదర్శి సోమరాజుకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అడవి ప్రాంతం కావడం, కఠినమైన ట్రెక్కింగ్ మార్గం ఉండటం,అలాగే సన్నని దారులు కారణంగా భక్తులు ఒకేసారి పెద్ద సంఖ్యలో చేరుతుండటంతో తోపులాటలు జరిగే పరిస్థితులు ఏర్పడుతున్నాయని తెలిపారు.ముఖ్యంగా మహిళలు,చిన్నారులు, వృద్ధులు ఇలాంటి పరిస్థితుల్లో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆయన పేర్కొన్నారు.గతంలో జరిగిన కొన్ని దుర్ఘటనలను గుర్తుచేస్తూ,ఈసారి అలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ముందస్తుగా పటిష్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అదేవిధంగా,జాతర సమయంలో కొంతమంది వ్యాపారులు భక్తులను అధిక ధరలకు వస్తువులు అమ్ముతూ దోపిడీ చేస్తున్నారని ముఖ్యంగా తాగునీటి బాటిళ్లను అధిక ధరలకు విక్రయించడం ఆపాలని కోరారు. ఈ నేపథ్యంలో దీనిపై స్పందించిన అధికారులు,సంబంధిత జిల్లా కలెక్టర్ మరియు పోలీస్ అధికారులతో చర్చించి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా జాతరను సజావుగా నిర్వహించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్టు వారు పేర్కొన్నారు.

## ఓల్డ్ సఫిల్గుడా ప్రాథమిక పాఠశాలలో నీటి కుళాయి ఏర్పాటు

మల్కాజిగిరి,మార్చి 30 ( ప్రజా కలం ప్రతినిధి)

ఓల్డ్ నేరేడ్మెట్ ప్రాథమిక పాఠశాలలో మల్కాజ్గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు ఆదేశాల మేరకు విద్యార్థుల కోసం నీటి కుళాయి ని ఏర్పాటు చేసినట్లు మల్కాజిగిరి సర్కిల్ ఎస్సీ సెల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మంద భాస్కర్ మాదిగ తెలిపారు. దీనిని ఏర్పాటుకు ఫెడరేషన్ అధ్యక్షులు సుంకు శ్రీనివాస్ సహకరించడం జరిగిందని వారు చెప్పారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీ దుర్గా,స్కూల్ టీచర్ లతో పాటు186 డివిజన్ ప్రెసిడెంట్ పోతుల వినోద్ యాదవ్,వెంకటేష్,సత్యనారాయణ,ఎల్లం, పాండు రంగాచారి,ఫారుక్, చంద్రకాంత్,నర్సింగ్ రావు,భీమ్ రాజు, యాకూబ్,కృష్ణ,కుమార్,మహమ్మద్,మహిళా నాయకురాలు జాన్ బి,పద్మ,సునీత తదితరులు పాల్గొన్నారు



Corporate .Office :1-7-511/4, Gemini Colony, Near Pochamma Temple, Zamistanpur, HYDERABAD, TELANGANA, 500020 Cell: 9010972526

Printed, Published and owned by KALAKONDA RAMAKRISHNA, Printed at TEJOMAI PUBLICATION, H.No. 2-24/98/BLN Colony, IDA Uppal Medchal-Malkajgiri, Hyderabad, Telangana-50013 Published from H.No.10-1-7, Bada Bazar, Beside Pothalingaiah Temple, Azam Raod, Nizamabad,TS -503001 TELANGANA - 503001.
Editor: KALAKONDA RAMAKRISHNA, PRGI.No. TELTEL/2010/33275, Cell: 90109 72526, Email:prajakalam2010@gmail.com